ఉపోద్ఘాతము.

ఘ

"విదుషి" యను నీ పద్యకావ్యము శ్రీ రామశాస్త్ర్యుల్లగు బ్రహ్మశ్రీ ముత్య సుబ్బారాయ కవివర్యుని మఱియొక రచన. భక్తితత్త్వసుధాలహరి, "హితైషిణి" అను నీయన కావ్యములు విద్వాంసులై కవివతంసములైన సహృదయుల యానందపూర్వక ప్రశంసాశీస్సులకు పాత్రమైన విషయము జగద్విదితము. అట్టియెడ నేనీగ్రంథమును బురస్కరించుకొని యాకవి ప్రతిభావ్యుత్పత్తులంగూర్చి యేమియో వ్రాయంబూనుట పునరుక్తియైనను, గ్రంథపఠనమున నాకుఁగలిగిన యానందమునుఁ గొంతయైన వెల్లడింపక విడువఁజాలనైతిని.

ఈకృతికి "విదుషి" యని నామకరణ మొనర్చుటలోనె దీని ప్రాశస్త్యము వ్యక్తమగుచున్నది. విదుషి యనఁ బండితురాలనిగదా యర్థము! ఇందలి కథలో ఒక విదుషి వలన ముందుగా నొక విక్షేపమేర్పడి, యింకొక విదుషివలన ముఖ్యపాత్రమగు ప్రభాకరునకు ప్రాణభయము తటస్థమై, బాలికయగు మఱొక విదుషివలన నాయాపదగడచి యన్నిపాత్రములు కన్నులు ప్రసన్నానందచంద్రికాపూరములచేఁ జల్లపఱచుటయే కాక పఠితలహృదయములను జంద్రకాంత శిలలవలె ద్రవింపజేయు టచే నీకృతి తానే విదుషియైనదని తోఁచుచున్నది. "ధనమును విద్యయు వంశంబును దుర్మదులకు మదంబు బొనరించును సజ్జనులైనవారి కడకువయును వినయము నివియె దెచ్చు—" నను విదురనీతికి సంపూర్ణలక్ష్యమైనదీ వన్నెకెక్కినది. నాతి విపులమగు గ్రంథమునందే సూచ్యార్థసూచన నిముడ్ప నేర్చిన గ్రంథకర్త ప్రతిభ కింతటికంటె దార్కాణమేమి కావలయును?

ఇందలి ప్రతి ప్రకరణమును దైవస్తుతితోనో, నీతితోనో యారంభింపబడి ముందు వెనుకలకు సంబంధములేనట్లు కానిపించును. కొంచెము చదువగా నయ్యది ప్రకృతకథలోని యొకభాగమునకు బీజమై వింతగొలుపుచుండును. దేశము, కాలము, పాత్రము ముందు విపులముగా స్పష్టపడి, యాపైని కథాగమనము కావ్యసామాన్యమున గానవచ్చుట బహుళము. బహుళమే కాదు అది యొక సంప్రదాయముకూడను. అట్లని యీ కావ్యము పురుషార్థప్రతిపాదమున రేఖామాత్రమేని సంప్రదాయము నతిక్రమింపదు. ప్రతి ప్రకరణారంభమునను పఠిత కొంత క్రొత్తగా నంపినను, సమ్మూఢుడై యింకొక కొంచెము చదువగనే యాపలికేడి పాత్రము కన్నులకు గనబడి వింతకలిగించుచుండును. ప్రకరణమునకును, ప్రకరణమునకును, సంబంధములేనట్లు గనపడినను క్రమముగా విచిత్రరచనా విశిష్టమగు ముత్యాలహారమువలె సహృదయులకు హృదయంగమమై యొడలు జల్లుమనిపించుచుండును. కథాసంవిధానమున నింత నైపుణిజూపిన యీరచయితకు గద్యముకంటె సులభమైనపద్యము సహజమగుటచేగాబోలును గవితాశైలియందు సౌందర్యము మేలిగొన్నది. అమృతఝరీ సదృశమగు కవితాధార గలుగుటచే నెన్నిశబ్దాలంకార చమత్కృతులు చూపినను, సహజములైనట్లును, నావశ్యకములైనట్లును గనుపట్టుచు రసజ్ఞులదృష్టి నాకర్షించుచున్నవి. అలతి యలతి పదములతో గంభీరమగు నాధ్యాత్మికతత్త్వము నవసరమగునప్పుడెల్ల రసము లుట్టిపడ వ్రాయువాని కావిందు లేదుగదా! అట్లని దుష్కరప్రాసములుగాని, చిత్రకవితాది వినోదములుగాని యిందు కొన్ని లేకపోలేదు. అట్టివి యున్నతావులందుగూడ కవిత మిక్కిలి ధారాళముగా నడచి

తీరినది. వశ్యవాక్కు గాని కవి కట్టిరీతి యాలవడదని విజ్ఞులెఱిగినదే. వ్యుత్పత్తి గడింపవచ్చును. ప్రతిభ తోడగుట యదృష్టవిశేషము. సంస్కృతాంధ్ర భాషాజ్ఞానమే కాక యద్భుతమగు జ్యోతిషవిజ్ఞానము, ఆంగ్లాద్యనేక భాషావైదుష్యము నీకవిని ప్రాచీన సంప్రదాయముల కవిరుద్ధమగు నవీనసంస్కారములం దగ్రేసరు నొనర్చినవి. భావము పరిశుద్ధము, భాష లలితాతిలలితము కూర్పు మొలచినట్లే. బోధములన్నియు ధర్మబద్ధములే. కథ కల్పితమైన నేమి? పౌరాణికగాథల దలపింపజేయు రచన. ప్రతిపాత్రమున సిద్ధహస్తమున దీర్చిదిద్దిన జాడలే. కావ్యమున కింతకంటె నేమి కావలయును? పఠితల కింతకంటె నానందజనక మేమియుండును? అదియేకద కవియగు వాని పరిశ్రమమునకు ఫలము!

కథాభాగము.

మొదటి ప్రకరణము:- కథకంతకు విక్షేపకారకులు శశికాంతుడును, ప్రమదయు. అందు స్వాధీనపతికయగు ప్రమద తన యాడుబడుచగు సుమతియను పరమసాధ్విని పెట్టు బాధలు స్వాభావికముగ వర్ణింపబడినవి. శశికాంతుడు కోయవాఁ యగు రంగమన్నారి మైత్రితో తమ్ముడగు ప్రభాకరుని వెడలగొట్టి దానిని గ్రమ్ముకొనుటకై యాసమయముననే కాపురము విడచి యేగిన రమణమ్మను లేవదీసుకొనిపోయినాడని ప్రవాదము పుట్టించిన పాతకి. సుమతియు మూగవానున్న యామె భర్తయు ఇల్లు వెడలిపోవుటచే ప్రమదా శశికాంతులు సంతసింతురు. వీరిదత్త స్వరూపమును, సుమతి సౌశీల్యమును, ఈప్రకరణమున చీకటియు వెన్నెలయునై తోచును.

రెండవ ప్రకరణము:- కాపురము విడిచిపోయిన రమణమ్మ శ్రీపతిశాస్త్రి కూతురు. ఆమె దేశాటనమొనర్చు స్త్రీ సంఘమునకు దాను గార్యదర్శినియై, పండితుడై వేదాంతోపన్యాసములచే దేశమున నలుగడ ప్రతిష్ఠనొందుచున్న ప్రభాకరుని జేరి, తన వాక్పాటవమున నాతని దన వశమొనర్చుకొన యత్నించును. ప్రభాకరుని ధనధారణా పటిష్ఠతచే నభిముఖునిగావించుకొని వాదము నుపక్రమించుట సమాజరీతిని కడు నేర్పుతో దీర్పబడినది. ఇందు ప్రభాకరుని పరిపూర్ణవిరక్తియు, రమణమ్మ దుర్వారరక్తియు స్పష్టములు. ఈరెండుప్రకరణములలో జిత్రింపబడిన మంచిచెడ్డల సంఘర్షణమే యీ కావ్యవస్తువునకు బీజమై శాఖోపశాఖలుగ విస్తరిల్లి పెద్ద వృక్షమైనది.

మూడవ ప్రకరణము:- సుమతి దిక్కుమాలినదై మూగయగు భర్తతో నడవిలోబడి పోవుచు, నాయాసపడి యొకచోట నిద్రితుడగు పతికి సేవలొనర్చుకొనుచుండును. ప్రద్యోతనుడను రాజు పులివాతబడబోవుచుండఁగాఁ జూచును. మహాసాహసమున నచటికిఁ బరుగెత్తుకొనివచ్చి వెలుఁగుచున్న కొఱకట్టెతోఁ బులిమొగమునఁ గొట్టి రాజును బ్రతికించును. రాజామెను తత్పతియొద్దకు వెంబడించెను. ఆమెభర్త హఠాత్తుగ మాటలాడనారంభించి తానొక మునివలన మంత్రోపదేశమునొంది యాదీక్షచే మౌనమున నుంటిననియు, నాటితో దీక్ష పూర్తియగుటచే మాటలాడుచుంటిననియు దెలిపి తన భార్యను రాజును నాశ్చర్యానందములముంచి యీఘట్టమున సర్వరసానందకారకములు గాదటవు? పాణిగ్రహణము నాటికే మూగగనుండిన భర్తను

దైవతమని త్రికరణశుద్ధిగా సేవించు సుమతి సౌశీల్యము భారతనారీమణుల పాతివ్రత్య మునకు రత్నదర్పణముగా నెత్తి చూపఁబడినది. కుంటివలె మూగవలె అప్రయోజకునివలె నున్న భర్తకు గడగడలాడుచుఁ బాదసేవచేయుచు నబలలో నబల యనిపించుకొన్న సుమతి మహాశూరుఁడగు రాజునకు నైన మంకకమీఁదఁ బడనున్న పులిపై మార్కొన సాహసించుట విరుద్ధమనిపించవచ్చును. కాని ధీరత్వము సాధుత్వము మూర్తీభవించిన మహావ్యక్తులు సమయమువచ్చినచో నంతటి సాహసముచూపుట వింతగాదు. ఇందులకు సీతామహాదేవి చరిత్రము తార్కాణముగా లేదా? పచ్చిబాలెంత నెత్తురుఁగందును బయ్యంటఁ గట్టుకొని గుఱ్ఱము నెక్కి డాలును గత్తినిదాల్చి తురుష్కసేనలనుజయించి చెండాడి జయమునొందిన రాజపుత్రస్త్రీలలామ మహామాయాదేవి యీ యుగము లోనిదే కదా! సాము నేర్చినఁ దల పాలాసఁగాని నిలువదని మహాజనసూక్తి.

నాల్గవ ప్రకరణమున:- శశికాంతుని తమ్ముఁడైన ప్రభాకరునకు ఇరుగుపొరుగు వాఁడగు రామయ్య తనపుత్రికను నిర్మలయను దానినిచ్చి పెండ్లిచేయనుండఁగా దుర్మార్గులై శశికాంతుఁడు తమ్ముని వెడలఁగొట్టి రమణమ్మను లేవదీసికొనిపోయెనని యపవాదము మోపుటయే కాదు. రామయ్య భార్యను మోహించి వశపరచుకొనఁజూచును. ప్రమద రామయ్యనుగామించి వశపఱచుకొనఁజూచును. వీరిరువురు తమకుఁదామే మోసపోయి రామయ్యగదిలోఁ జీకటియందు నొకరినొకరు కలసికొందురు. ప్రమద నేర్పున నొక చమత్కారమగు నుత్తరమును భర్తకుఁజూపి తనయెడ నడతను మానింపకుండఁ గ్రమ్ముకొన్నది. వెంటనే రామయ్యను శశికాంతుఁడు దొంగలచేఁ జెఱలోఁ బెట్టించును. రామయ్య దొంగలచెరనుండి యెట్లో తప్పించుకొనెను. కాని తన్నెట్లయిన వారు వెదకి పట్టుకొని యవమానింపక మానరని యురిపెట్టుకొని యడవిలోఁ జావనుండఁగా రాజు రక్షించి యాశ్రయమిచ్చును. రామయ్య రాజాశ్రయమున సుఖముగానుండును. అంతకుముందే సుమతియు నామె భర్తయు నారాజు నాశ్రయమున నేయుండిరి. ఈప్రకరణమున రామయ్యకుఁ గూతురు కలదనిమాత్రమే తెలుపఁబడినది. కాని యామె ఇట్టి స్థితియందున్నదని తెలుపకపోవుటచే నాబాల యేమైపోయెనోయని చదువరుల హృదయములు తహతహలాడక మానవు. అదియేకదా కల్పనాచాతుర్యము.

అయిదవ ప్రకరణమున:- పరిచయము క్రమముగా నెక్కువగుటచే రమణమ్మ ప్రభాకరుని తనయింటికి రప్పించుకొని మోహించి యతఁడెంత దృఢతమవిరక్తి చూపునో యంతకంతకుఁ దీవ్రతరమగు ననురక్తి మీఱఁబల్కుచు తుదకుఁ బైఁబడి యాతనిచే నిరాకృతయై పరాభవదుఃఖము కోపముగా మాఱ పెద్దపెట్టునఁ గేకలిడెను. అందఱునువచ్చి ప్రభాకరుఁడామెను బలాత్కరించియుండునని నిశ్చయించి యపరాధియని రచ్చకీడ్చుకొనిపోయి న్యాయాధికారి యాజ్ఞచే చెఱలో బంధింతురు. ఇందు రమణమ్మ ప్రభాకరులయుక్తిప్రయుక్తివాక్యములు వరూధినీప్రవరుల సంవాదము స్ఫురింపఁజేయును. కాని రమణమ్మ చిత్రాంగివలెఁ బ్రవర్తించినదనిమాత్రము గోచరింపక మానదు! క్రూరలగు కామినుల చిత్తవృత్తి మఱొకమాఱీ రచయిత చరితలకు విశదపరచెనన్నమాట.

ఆఱవ ప్రకరణమున:- కథ అవమర్శసంధికివచ్చును. అడవిలోఁ బాడునింటఁ దొంగలనాయకుఁడుండును, శశికాంతుని యాప్తతచేఁ బ్రాపొందిన భ్రంశమును దలఁచు

కాపు వగచుచుండెను. శశికాంతుఁడు రామయ్య భార్యను బలాత్కరింపనున్నాఁడను దుష్టశిక్షణార్థమై మారువేషములతోనున్న రాజు [illegible] రామయ్యను వాని భార్యను శశికాంతుఁడు చెఱబెట్టించెను. రాజునొద్ద సేనాపతిగానున్న ధీరశర్మ అప్పుడ గా సుమతి భర్త రాజని తెలిసికొనుటకై, తన చెఱలోనున్న యొక దొంగవానిని విడిపించి వాని వెంబడి మారువేషముతో దొంగల నాయకుఁడగు రంగమన్నీఁడున్న పాడుగోడలో పొంచియుండెను. ఆ దొంగసేవకుఁడు తాను తప్పించుకొనివచ్చిన సంగతి చెప్పగా రంగమన్నీడు తన చెఱలోనున్న రాజును శశికాంతునకు [illegible]! అని భయపడి రాజును వెంటనే విడచిపెట్టెదనని యనుకొనుచుండ యీ [illegible] శశికాం తునకు బంధువని యుత్తరమీయగా నదిచేకొని సేవకుఁడు [illegible]. తోడనే [illegible] నున్న ధీరశర్మ సత్వరమై రాజు గుణగణములను [illegible] రంగమన్నీని బంధించును. కాని యాతని నెంతయు గౌరవించి "నీవిప్పుడు [illegible] విచారించినట్లు తప్పించి వానిని వెంటాడి, చాటువనిర్చి [illegible] యుంటిని ఎప్పటికైన యింతదాక ధర్మమార్గమునందే [illegible] వగచుచుంటివో యాతఁడు మహారాజగు ప్రద్యోతనుఁడు. నీవిప్పుడు [illegible] శశికాంతుని వాని పరివారమును బంధించి తెమ్మని నా పరివారమును [illegible] అని చెప్పుచుండగనే కొందఱపరాధుల నొక రాజసేనాని [illegible]. ఆ [illegible] పెడరెక్కలుగట్టి శశికాంతునితో రెండువందలమందిని రాజు యెదుట [illegible]. రాజు కోయదొర నాదరించును. మఱియు నచ్చటివారి సంగతులను [illegible] సాహసుని ధీరశర్మ కాజ్ఞాపించి రాజాయనవిఁగల మిగిలిన గుణవంతులను [illegible] వెంప ఘోరయుద్ధము చేయుచుండ కోయలనాయకుఁడు "ఎనుబదిమంది"ని తనవారిని రక్షింపగా వారందఱు రాజునకు వశపడిరి. అంతట వారినందఱిని వెంటనిడుకొని రాజు పురమునకు వచ్చెను. శశికాంతుని నిర్బంధమునఁబడిన రామయ్యను అతని భార్యను గూతురగు నిర్మలను, సుమతి మున్నగువారనందఱను దన మేడలోనుంచి, వేఱువేఱుగా తెలిసికొని సుమతితో "అమ్మా" మీ చిన్నన్న ప్రభాకరుఁడేమయ్యెనో తెలియలేదా యన ధీరశర్మ దగ్గఱి "కిందటిరాత్రి యొక పండితుఁడొక స్త్రీమూలకముగా [illegible] బెట్టఁబడినట్లు విన్నాననియు, నతఁడు ప్రభాకరుఁడే యగునని యు, న్యాయాధిపతి [illegible] యిరపురలో నెవరిదగునో నిర్ణయింపలేకున్నాఁడనియు, ఎవ్వరైన న్యాయమునకు [illegible] చెప్పినచో బహుమతి యిత్తుననిచాటింపఁబడెననియుఁ జెప్పెను. నన్నుతీసికొనిపోయిన నందలి సత్యము న్యాయాధిపతికిఁ జెప్పెద"నని నిర్మల పలికెను. వెంటనే ధీరశర్మ సంతోషించి అట్లే నిర్మలను న్యాయాధిపతికిఁ జూపును. ఇంతకథ యిందుగలదు. ఇందలి పాత్రముల యోగ్యతాయోగ్యతలు కన్నులకు గట్టినట్లుగు పడుటయే కాక తుదిదాఁక రాజధర్మములు, సేవకధర్మములు నిండియున్నవి. తుట్టతుదకు రాజుగూడ నిర్మల చిన్నది యనియైన విచారింపక "బాలాదపి సుభాషితమ్" అను సూక్తిని దృఢపఱచుచు నామె యాలోచనను శ్లాఘించును. దానిని గ్రంథకర్త యెంత రమణీయముగా సమర్థించెనో యీ ప్రకరణమందలి తుదిపద్యములవలన స్పష్టము.

ఉ॥ చిక్కిలి పెద్దవారలయు మేటి జనంబులకైన నప్పుడే
చక్కఁజేయఁజెప్పఁ జిన్నలు సహాయులుగా మనుచుండు జే

రెక్కనమూల్యహా పసిడీయొలి రొయికించుక టంకమాంటకే
యెక్కగజేసిన్ స్వరూపముపహించెదు నాధగణాలియాటకున్

క॥ షైగుణ్యముల యుక్తగతిన్ బైదలి వెలయింతు నెపల
బ్రహ్మదులకేం దాదిద్విజాలు ....

ఇట్టి నీతిరత్నము లీకృతియందడుగడుగున మెఱయుటచేతనే యీగ్రంథము పెరిగినదన్నమాట. అట్లు పెంపుసేయుటవాడు కవి ప్రయత్న మాక్షవలతె మెట్లగును.

ఏడవపరికరణమున:- నిర్వాహణసంధియగుటచే నంతయు సర్వ్యతమే. పాత్రము లన్నియుం గలసికొనుటచే గ్రంథము మంగళాంతముగాం బూర్తియగును. ఇందు రమణమ్మనుగూడం బ్రభాకరుని బెట్టిన చెరలో నొకప్రక్క నిర్బంధించ నిర్మల యేర్పఱచి తానును న్యాయాధిపతి ధీరశర్మమున్నగువారు చాటుననుందురు. నిశ్చలంబగు ప్రభాకరుని కిటికినుండి చూచి రమణమ్మ ఇప్పటికైన నాశక్తి తెలిసినదా? నీవు రమణాఖ్యయగు నీయూహ్యత్తునకు “రమణా” యను సంబుద్ధితో వ్రాసిన జాబులను సంపాదించి న్యాయస్థానమున సాక్ష్యము యగుటచే నొప్పించి తప్పు నీదియేయనిపించి నిన్నెట్లు దిక్కులేనివాని నిర్బంధించితినో చూచితివా? ఇప్పటికైన నామనోరథ మీడేరునని నీవనినచో నిమిషములో నిన్నును, నన్నును జెఱనుండి వదలించు యుక్తి యున్నదను. అని పలుకుచుండగా సత్యము తెల్లమగుటచే న్యాయాధిపతి మున్నగువారందఱు నెదుటికి రాగా రమణమ్మ వెలవెలంబోవును. ప్రభాకరుని గలసికొన్నవారలకు సుమతి ధీరశర్మ మున్నగువా రమితానంద మొందిరి. తరువాత ప్రద్యోతనమహారాజా పేరోలగము అద్భుతముగ వర్ణింపబడెను. మహారాజు రంగమన్నిని మన్నించును. పిదప శశికాంతుని పశ్చాత్తాపము. తన భార్య ప్రమద నిర్బద్ధుడగు తనవార్తకు వగచి వ్యాధిగ్రస్తయై మరణించినదనియు తానెన్నియో పాపకృత్యముల నొనర్చెగాన తన్నుం బరివధ చేయించవలయునని యువరాజును శశికాంతుండు కోరెను. ఇంతలో నొక యుత్తరము. దానిలో “రమణమ్మ స్త్రీసంఘమునకే కాదు. లోకమునకెల్లం బాతివ్రత్యప్రభావము చాటి చెప్పి తన తప్పులన్నియు నొప్పుకొని ఉత్తమురాలై దప్పానర్చినను మంచిదే యగునన్నట్లు ప్రభాకరుని గాక మఱియెవనినట్లు కామించినను జెడిపోయియుందును గదా” యని పశ్చాత్తాపము తెలుపుకొనెను. తరువాత ప్రభాకరుని సభకు రప్పించి తన్నినొన్నిసార్లు గాపాడిన ధీరశర్మను రాజు నుతించును. ప్రభాకరుని ధీరశర్మను మంత్రులుగాను, రంగమన్నిని సేనాపతిగాను నిల్పికొని రమణాంబను క్షమించి చెఱ విడువ నాజ్ఞయిచ్చెను. రమణాంబయును వినీతయై భర్తనుజేరి సుఖముగానుండును. తన యాజ్ఞలోం గొంత కాలముండి లోకమున ధర్మమును భగవన్మహిమను వెల్లడించుచుండు మని మహారాజు శశికాంతు నాజ్ఞాపించెను. పిదపం గోయదొరం జేరి రాజు గొప్పతనమును పెక్కుగతుల నుతించి రాజు ధర్మాత్ముండైనచో రాజ్యమెట్లు సధర్మమగునో స్పష్టపరచుచు నిర్మలను ప్రభాకరునకిచ్చి పెండ్లిచేయుటం బాడియని సూచించెను. అందఱు నంగీకరించి హర్షించిరి. ఈ యానందసమయమున ధీరశర్మ [illegible] రప్పింపబడిరి. అప్పుడు కోయదొర “యొక ముఖ్యమైనసంగతి చెప్పవలయు” నని

యిట్లు చెప్పఁదొడగెను. గడచినరాత్రి కలలో తనకొక ముని కనఁబడి కొన్నియంశములను జెప్పెనని యీగ్రంథమందలి యావత్కథను నధ్యాత్మపరముగా సమన్వయించెను. ఇది కవికిగల లోకానుభవమునకు దర్పణమగుటయే కాక పునఃపరిపాకమునకును బరమార్థదృష్టికిని దృష్టాంతమయినది. ఈ వేదాంతార్థము మనమున నిడుకొని యింతవఱ పాత్రముల నన్నిటిని బరికించినచోఁ గృష్ణమిశ్రుని ప్రబోధచంద్రోదయము మనకుఁ దట్టక మానదు. కవి యఘటన ఘటనాపటువనుట కింతకంటె నేమినిదర్శనము కావలెను? వివేకుఁడు మహామోహుఁడు, క్రోధుఁడు, మదుడనుమున్నగు పాత్రల నామములచే నియ్యది వేదాంతవిషయమని ప్రబోధచంద్రోదయమున స్పష్టముగాఁ గానవచ్చుచున్నది. కాని యిందట్టి సూచనలేమియులేక యాధ్యాత్మికవిషయమింగు వ్యంగ్యగౌరవమున భావించుటచే నియ్యది యుత్తమకోటికెక్కిన కావ్యమనవచ్చును. కథయందలి పాత్రముల చిక్కులట్లే కథయందలి చిక్కులన్నియు నీ ప్రకరణమున తెల్లగా విడిపోయి మేఘాచ్ఛాదనము తొలఁగిన శారదరాకాసుధాకర బింబమువలె నీ కావ్యము సహృదయుల కానందసంధాయకమై తాపత్రయ [illegible] నొసఁగుననుట నిర్వివాదము. కవి హృదయమిది

శశికాంతుఁడు మనస్సు, ప్రభాకరుఁడు సదహంకారము, సుమతి బుద్ధి యను సోదరులై పెరిగిరి. ప్రమదచంచలస్వభావయగు చిత్తము, ఈ చిత్తముతోఁ గూడిన మనస్సు (శశికాంతుడు) కోయరాజు కోయలు అను నింద్రియములతోఁ గూడి మెలగుచుండెను. బుద్ధి (సుమతి) నిర్గుణుని (యోగియగు ధీరశర్మను) సేవచేయుచు సంసారమను కాననమున దిరుగుచు భ్రాంతికారణమను పులివాతఁబడనున్న [illegible] వివేకమును దప్పించి కాచెను. తాను సేవించు నిర్గుణతత్త్వము (ధీరశర్మ) శాస్త్రము వివేకమను (రాజును) దెచ్చెను. అంతదాసేవించినది పూర్ణబ్రహ్మముగా వ్యక్తమయ్యెను. సదహంకారముఁ ప్రభాకరుడతితీక్షయును ధర్మప్రబోధనాసక్తుఁడై జగమెల్ల దిరుగుచుండ క్రియాశక్తియను రమణమ్మ స్వశక్తివిజృంభించి యాతనిఁ దడఁబడఁజేయ యత్నించెను. కాని యాతఁడు చలింపలేదు. అంత వివేకరక్షితయగు నైష్కర్మ్యసిద్ధియగు నిర్మల సదహంకారమును (ప్రభాకరుని) బంధవిముక్తుని జేసెను. ఆ సదహంకారమును వివేకమను రాజునిజేరి రక్షించుచుండెను. ఇత్తఱి మనస్సు (శశికాంతుడు) చంచలత్వమును (ప్రమదను) బాసి దగ్ధపటక్రియ నిలచెను. ఇది ఈ యాఖ్యాయిక కంతరార్థము.

ఆహా! యీకథాసమ్మేళనమును పరిశీలింప నొడలు పులకింపక మానదు. సద్యఃపరనిర్వృతిసంధించు నిట్టివే కదా కావ్యశబ్దవాచ్యములు.

శబ్దముచే నర్థముచే మనోహరమై కవిభావనాపటిమ కద్దమై బాహ్యార్థమున లౌకిక వ్యవహార ధార్మికత్వమును అంతరార్థమున నాధ్యాత్మిక బోధమును జేయునది యాకృతిని నాతిసూక్ష్మము నాతిస్థూలమునైన యీకృతిని నూత్నపంక్తిని వెలువరించిన యీ కవివతంసుడెంతయు ప్రశంసార్హుఁడు. దైనందినజీవనమున అడుగడుగున కవతరించు నవరోధముల కడతక యాదర్శమున నలరుటందలి యందమును తదాదర్శమునుండి చలించుచుండుటందలి ప్రమాదమును చక్కగానిందు చిత్రింపబడినది. విద్యార్థులకు ముముక్షువులకేగాక సమస్త జనులకు పారాయోగ్యముగ నీకృతి యొప్పారుననుట యతి

శతకోక్తి కానేరదు. ఈ కావ్యము శ్రీరామున కంకితమీయబడినది. ఈ రచయిత కిట్టి దీర్ఘాయురారోగ్యైశ్వర్యములు శారదాంబా కటాక్షమున లభించి మఱియు నిట్టి కృతి పరిమాణమాలికల గ్రంథించి జగన్మాతయగు నాంధ్రభాష నలంకరించి తాము ధన్యులగుటయే కాక లోకమునుగూడ ధన్యమొనర్పగలరని యాశించుచున్నాను.

వందే సత్కవిబృందాని రసనాగరికాలసత్కిం
వర్ణాత్మికాం రసమయీం ప్రతిభాంతి ప్రతిభారూపిణీం॥

ఇట్లు,
కవితాభూషణ - విద్వత్కవిశేఖర
నేమపరాల సూర్యనారాయణశాస్త్రి,
కళాశాలా ప్రధానాంధ్రోపాధ్యాయులు.

అమలాపురము.

ఓం.

యోగ్యతాపత్రమ్.

శ్రీమత్పరమహంస పరివ్రాజకాచార్యవర్యయమనియమాద్యష్టాంగ యోగానుష్ఠాన నిష్ఠాగరిష్ఠ, తపస్సంపన్న, సకలనిగమాగమసార హృదయకాండత్రయ ప్రవర్తక, భక్తకార్యకల్పద్రుమ, సర్వతంత్రస్వతంత్ర పరమపావనీయ ద్రవిడదేశాంతర్గత చిత్రానదీతీర త్రికూటాచలక్షేత్రనివాస శ్రీ దత్తాత్రేయ మహానిధి శ్రీ సిద్ధేశ్వర పీఠప్రతిష్ఠాపనాచార్య శ్రీ మచ్ఛంకర భగవత్పాద పద్మారాధక, శ్రీ మౌనానంద స్వామి పర్యాయపద విరాజమాన శ్రీశ్రీశ్రీ శివచిదానంద సరస్వతీ స్వామి నామాజ్ఞానుసారేణ శ్రీ సిద్ధేశ్వర పీఠాధిష్ఠితానాం అనేక భాషాకోవిదానాం శ్రీమత్పరమహంసేత్యాది సకలబిరుదావళీ విరాజమానానాం శ్రీశ్రీశ్రీ జగద్గురు విమలానంద భారతీస్వామినాం కరకమల

సంజాత శ్రీ కుర్తాలపీఠాధీశ్వర శ్రీ శ్రీ శ్రీ జగద్గురు శ్రీ త్రివిక్రమ రామానంద భారతీస్వామిభిః. అనేకమండల దత్తగోష్ఠపన్యాస విరాజమానైః.

పశ్చిమగోదావరీ మండలాంతర్గత శ్రీరామపుర వాస్తవ్య శ్రీ ముత్యవంశతిలకస్య సుబ్బారాయశర్మణో జ్యోతిషకవిత్వ వేదాంత శాస్త్రేషు ప్రజ్ఞావిశేషం పండితసమక్షం ప్రత్యక్షీకృత్య ముదా నారాయణస్మరణపూర్వకం ఆశీర్వాదపురస్సరేంచ దత్తేఇమే బిరుదే.

(1) దైవజ్ఞమణి (2) విద్వత్కవిగణ్య ఇతి ఇతి నారాయణస్మరణ

శ్రీ త్రివిక్రమ రామానంద భారతీస్వామి
శ్రీ సిద్ధేశ్వర పీఠాధిపతిః కుర్తాళము.

అభిప్రాయములు.

మ॥ చదువంగా నవకావ్యపంక్తి శుభసంస్కారంబులం జూచుచో
విదుషిన్ గంటివి నీతికోవిదఁ గదా బిష్వాంగదన్ వాక్య సం
పదనింపై తగు ముత్యవంశభవ సుబ్బారాయ విద్వత్కృతిన్
బదధామన్ గుణసీమయై వెలయు భావశ్రీదఁ బ్రేమాస్పదన్.

నాదెళ్ళ మేధాదక్షిణామూర్తి శాస్త్రి.
బందరు.

శా॥ ధారాశుద్ధిగలట్టి కైతను సుగాధావాహినిం జేర్చి వి
స్ఫారోదార రసోర్మిజాలములఁ జంచల్లీలఁ గల్పించి భా
షారత్నాకరు సుబ్బఁ జేసిన సుధీచంద్రుండ వౌనిన్ను స
ద్వ్యారంబెన్ని నుతించు నీవిదుషియున్ వాసంబగున్ ఖ్యాతికిన్.

గీ॥ నిక్కముగ నెన్నఁదగినది నీదు ప్రతిభ
నైకరీతులదాని సాధించి తుదకు
సజ్జనులు మెచ్చు కవితారచనకుఁ దార్చి
సఫల మొనరించికొంటివి జన్మమీవు
సుకవితా విష్కృతికిఁ దార్చి సుబ్బరాయ!

అవధాని పంచానన కవిరత్న
కాకర్ల కొండలరావు.

కవితల్లజులైన శ్రీ ముత్య సుబ్బారాయుడుగారిచే రచింపఁబడిన "విముషి" యను పద్యకావ్యమును జదివితిని. ఇందలి యితివృత్తము మనోరంజకమై, విమర్శవిలసితమై నవ్యవాక్యముగల్గి యలరారుచున్నది. ఇందుఁబలుతావుల పరతత్త్వబోధయు, నైతికోపదేశముఁ గన్పట్టుచు "విశ్వశ్రేయఃకావ్య"మ్మను నిర్వచనమును సార్థకముచేయుచున్నవి. ఇందలి శైలి లలితపదభూయిష్ఠమై, దేశ్యములతోడను, జాతీయములతోడను నలరారుచున్నది. శబ్దచిత్రము, భావశబలత, అర్థగాంభీర్యము యథోచితముగఁ గన్పట్టుచున్నవి. భాషనిర్దుష్టమై, సరళమై, తత్ప్రదేశభాషోచితమై నెగడుచున్నది.

కొవ్వూరు
17-7-46

జటావల్లభుల పురుషోత్తము ఎం. ఏ.
ప్రిన్సిపాల్, సంస్కృతకళాశాల, కొవ్వూరు

విజ్ఞప్తి

సోదరులారా!

శ్రీ గిడుగు బాలకృష్ణయ్యగారు పాలకొల్లు ఇంపీరియల్ బ్యాంకులో పనిచేయుచుండిన 1935 సం॥ ప్రాంతమున వారి ప్రోత్సాహసాహాయ్యాదులవలన నాచే కొన్ని పద్యములువ్రాయబడినవి. అందు కొన్ని "భక్తితత్త్వసుధాలహరి"గా కూర్పబడి 1936 లో అచ్చొత్తింపబడినవి. మరికొన్ని "హితైషిణి" గ్రంథరూపమున 1942 లో ప్రచురింపబడినవి. ఈ ధార్మికవిషయమే ఒక కథారూపమున నుండవలెనని యాయన నన్ను మిక్కిలి ప్రోత్సహించి ఈ "విదుషి" కావ్యమును ప్రారంభింపజేసి ఒకరీతిగా పూర్తి చేయించిరి. "నిశ్శ్రేయసానంద" మను మరొకకథకూడ వ్రాయుట అప్పుడే తటస్థించినది. ఇందు మొదటి రెండుగ్రంథములు ప్రచురింపబడుటమాత్రమే వారు గాంచిరి. వానికి విశేష తాత్పర్యసహిత వ్యాఖ్యానము వ్రాయుటకు ప్రారంభించి కొంతవరకుమాత్రము వ్రాయగలిగి వారు దివంగతులైరి. విద్వత్ప్రియులును పరోపకార పారీణులును నిరంతరాద్వైత తత్త్వవిచారణాశీలురునగు నట్టి మిత్త్రునికంత యల్పాయువుగలుగుట కనుంగొన శోచనీయము. అనేకమగురీతులుగా బహువిధములగు కాగితములపై చిందరవందరగా వ్రాయబడి, యందు కొన్ని ఖిలమైయున్న ఈ 'విదుషి' కావ్యమందలి పద్యములను సరియగురీతిని చేర్చియు, కూర్చియు, అవసరమగుచోట్ల కొన్ని చేర్పించియు మిక్కిలి శ్రమపడి, సాయపడిన శ్రీ రాంపల్లి సీతారామశాస్త్రిగారు నావందనశతములు గైకొన నర్హులు. సరిగా వ్రాయబడని యిందలి మిక్కిలి చికాకుగానున్నచోట్ల మిక్కిలి శ్రద్ధగా గమనించియు మిక్కిలి కష్టపడి ఈపద్యములను పుస్తకమేర్పరచిన శ్రీ సీతారామా ప్రెస్ మేనేజరు శ్రీ పోతరాజు సుబ్బారావుగారికి మిక్కిలి

కృతజ్ఞుడను. ఇం దీయవపడిన శ్రమ యద్వితీయమనుట సుంతయు నతిశయోక్తి కానేరదు. ఈ పొత్తము వెలుగొందించి ప్రెసుతో సుప్రసిద్ధాగమము సభ్యప్రియములనొసంగిన విజ్ఞులకును, సాయపడిన గుణగణశాలులకును నా వందనములు. ఎంత జాగరూకతతో పని చేసినను అచ్చుతప్పులు పెక్కు-లిందు దొరలినవి. అవి చివర జేర్పబడినవి. చదువరులు గీసినవలన నేర్పడిన శ్రమకు మన్నింప ప్రార్థితులు. విబుధవరులు వాత్సల్యముతో నీ పొత్తమునందలి సుగుణమునే గ్రహింతురుగాక.

సీ॥ (శ్రీ) విచ్చుతలిని వచ్చి చెచ్చెర గడునిచ్చి
మెచ్చునచ్చమికి పెన్మెత్సవాడు,
మెఱమెచ్చులనువచ్చి మెలినూచ్చులను గుచ్చి,
ముచ్చులచిచ్చు పెన్మెత్సవాడు
పెనుబచ్చులును మెచ్చికొను నచ్చనగు లచ్చి,
జొచ్చినయచ్చు పెన్మెత్సవాడు
పలుకచ్చులును మెచ్చగల సచ్చరిత హెచ్చు
నచ్చంపుమచ్చు పెన్మెత్సవాడు
ఇట్టి వంశంబు వెలయుంపబుట్టినట్టి
దాత పెదవేంకటపతిరాజు తనయుడగుచు
భవ్యగుణ బంగారాంబ భర్తయయ్యె
నృపతి కులరాజు (శ్రీ) వేంకటపతిరాజు. 1

ఉ॥ మర్మములేని మాన్యతర మంజులవాగ్విభవాభిరాముడున్
నిర్మల నిశ్చలాత్ముడు ననేకజనస్తుతనిర్వికారసద్
ధార్మికవర్తనుండును, వదాన్యుడు ధన్యుడునైనయట్టి స
త్కర్మపరుండు క్షత్రియకులతంసుడు వేంకటపతీశు డెంతయున్. 2

సీ॥ కవిభూషణాళివిస్ఫురిత కవితరణవిఖ్యాతి
నెసలారు వారు వేమూరివారు
వేదశాస్త్ర పురాణవివరణచణసభా
పూజితపదులు వేమూరివారు
యోగతత్త్వవిజిత కుమార కుమారగ కు
మారులౌ వారు వేమూరివారు
నాస్తిక సిలరూప నాగేశ నాకేశ
భోగభూషితులు వేమూరివారు

అట్టి వంశాన లక్ష్మీనారాయణాఖ్య
యుత్పన్నుఁడయి దుర్గాప్రసాదరావు
లలితవర్త్మి సీతారామలక్ష్మి సతిగ
యశము పొసఁగఁగ నెసఁగుచు దిశలనుసలు. 3

ఉ॥ రక్తిని సక్తి తత్ప్రితకరంజలు భక్తి కులాగత స్వతం
త్రోక్తిని భాగ్యత్వసిద్ధము యుక్తిని తాతలశక్తినిన్ బుధ
ప్రోక్త గుణప్రసక్తి గన సూక్తమలీలల దన్ పఠించు త
ద్వ్యక్తులకున్ రసోన్నతికి బాసటగాఁగ ప్రసాదరావిలన్. 4

శా॥ శ్రీ వేమూరి కులాంబురాశి విలసచ్ఛీతాంశువై సట్టి చే
తోవైశాల్యఘనుండు విప్రమణి యా దుర్గాప్రసాదాఖ్యుఁడున్
భావప్రాభవుఁడైన వేంకటపతి భూపశ్రేష్ఠుఁడుం గాఁగ నెం
తే వర్ణింతురు క్రిష్ణపార్థులనుచున్ హృష్టాత్ములై తత్సఖుల్॥ 5

శా॥ మాయాదూరము మాకుమారనిభరమ్యంబున్ మహామూర్వ్యస
ద్గేయోల్లక్షణ మండితంబు ననసందీప్తారి గర్వాపహం
బై యెంతేనియు మంజులంబు మహనీయంబుగా మనోమోహనా
మేయంబై తగు కాయమొప్పు ఘనులై మెప్పొందరే ఇర్వురున్ 6

మ॥ కలినిఁ మ్రొక్కఁగ నొక్క వేంకటపతి క్ష్మాభర్త దోః పీఠ ఘం
చు లసద్రీతి నెసంగరంగ విడుటన్ దుర్గాప్రసాదంబుగా
తొలి నాలింపమె నేడు వేంకటపతిక్ష్మానాథ సుర్గాప్రసా
దులు జేరంగ కొంతసుంతయును నెందుం గాంచుమే పరికిన్. 7

ఉ॥ వేలకు వేలు రూప్యముల వెచ్చమునన్ భవనంబు లెన్నియో
మేలనుచున్ బ్రభుల్ ప్రజలు మెచ్చఁగ గట్టఁగఁజేసి కీర్తినిన్
చాల గడించుచుండిన యనన్యసమాన విశాలచిత్తు శ్రీ
శ్రీ లలితాగ్రగణ్యుల విశిష్టత గాంచి నచింపనేర్తుమే. 8

చం॥ ఇరువురు దారచిత్తులు నహీనదయారస పూర్ణచిత్తులున్
స్ఫురితతరప్రవర్తనులు సూనృతవాక్కులు సుందరాంగులున్
విరళమనస్కులై వెలయు వేంకటపతిశ ప్రసాదరావు శ్రీ
యురుతర మైత్రిగాంచి జనులొప్పిరె యాశయమైన మైత్రిగన్. 9

శా॥ ఆరామా నగరంబులో విజయవాడాంతస్థపు సీమలో
నా రమ్యంబగు హార్మ్యమధ్యమున స్నేహాయత్తచిత్తంబు పెం
పై రాజద్గతిగాంచి మద్విదుషీ కావ్యం బచ్చువేయింపగా
నా రాజన్యుడు పల్కె విప్రతిలకుండాలించి మోకొమ్మలనన్. 10

శా॥ ఆ విద్వత్ప్రియచిత్తులన్ మహిత విద్యాప్రాభవలన్ ధీమతా
నా విజ్ఞానుల వీరులన్ విమలవిఖ్యాతాత్ములన్ బ్రీతిమై
బోవన్నిల్తురుగాక సర్వవిబుధుల్ పూర్ణప్రియంబొప్ప నెం
తో వృద్ధింగన వారికెల్లధిక సుఖాయుర్కీర్తి సంపత్తతిన్. 11

మ॥ బలమైశ్వర్యము ధైర్యమున్ జలము వ్యాపారాభివృద్ధిన్ మహో
జ్జ్వలకీర్త్యాదులితోధికంబుగ మహోత్సాహంబునన్ గూర్చి ని
చ్చలుఁగా పాడుచునుండుగాత దివిషచ్చక్రంబు దుర్గాప్రసా
ద లసత్కీర్తి విశాలు వేంకటపతిరాడ్ దాతృత్వ సంశోభినిన్. 12

ఇట్లు విధేయుడు,

ముత్య సుబ్బారాయుడు.

శా॥ శ్రీమద్వేదశిరః ప్రబోధితవచశ్శ్రీభోగినాథుస్స్వయం ప్రై
మమత్ప్రోముఁడు సత్త్వకర్మవిదుఁడై దివ్యాత్మపక్ష్మాలి స
న్మార్గుర్వ్యస్తుతభూరిసద్గుణగణోద్యత్ప్రాభవశ్రీజితుం
డై యూనిశ్వేసుఁడో నటిష్టుఁడతులఖ్యాతి న్విలుంగొందెడున్. 1

సీ॥ అతి విమలమైన శాంతశమాదిసుగుణ
ములఁజగి కర్షిత సకలాముర్త్యమర్త్య
భోగజాలురై యశముసూఁబొందగనిరి
శివిశాలతమింబు మైత్రావరుణులు. 2

గీ॥ వేదవేదాంగి వేదాంతి వివిధమార్గ
విమల బోధనవర్తన సుముహిత చరి
తాఢ్యుఁడనన్ప్పి కడు మొప్పునంది మిగుల
నెగడి పొగడనుగాంచె కౌండిన్యమునియు. 3

శా॥ ఏగోత్రంబిల వీరలాదిఋషులై యొప్పార నొప్పారు నా
త్యాగౌదార్యరమాపునీతవిలసత్కౌండిన్యగోత్రంబునన్
జాగున్ ముత్యసమాఖ్యఁగ్రాలు నొక వంశంబందు జన్మించె నెం
తే గోముందుచుఁ బుల్లమాంబ్యాయుఁడు సర్వేశప్రపత్తిన్ గడున్

చ॥ అల హిమశైలజా మృదుహృదంబుజ నాయక పాదవారిజా
తలలిత బంభరుండయి సదానిగమాగమ దివ్యపాండితీ
విలసితుఁడైన యవ్విభుల విప్రసికన్ నగసాంబనుగ్ మహో
జ్జ్వలమతు లిర్వురాత్మజులు సంభవమందిరి దృగ్యుగంబునాన్. 5

చం॥ విమలవివేకి యవ్విదితవేద్యుఁడు వేంకటరామసోమయా
జి మొదటిపుత్త్రుఁడై యశముఁ జేకొని యజ్ఞము జేసి మించెఁ దా
నమలమతిన్ ద్వితీయుఁడు మహాత్మ్ర సూన్భృతవాగ్విలాసియై
విమల యశోన్నతిన్ గనెను వేంకటరామ సమాఖ్యఁ జెంతయున్. 6

క॥ ఆ వేంకటరామునకును
నా విమలుని పెండ్లి సుబ్బమాంబకు గౌతమీ
దేవీతీరత యుండగా
నావిర్భవ మొందిరి ముగ్గురాత్మజులెలమిన్.

గీ॥ ధాతకరువులలోన విఖ్యాత దాన
ధర్మములు జేసి మించిన దైవసముండు
మాన్యగుణుడు సుబ్బరాయ మహితకీర్తి
యలమి వేంకటరాముని జ్యేష్ఠసుతుడు

ఉ॥ శ్రౌతమునందు స్మార్తమునం జక్కనిపాండితి మించి సర్వసం
ప్రీతి మెలంగి క్షీరపురిం బెద్దగ గ్రాలిన సుబ్బరాయ వి
ఖ్యాతుని కల్లసోమమయు నా సరసాంబయు లక్ష్మిదేవియున్
బూతలు సోదరీమణులు భూరియశః పరిపూర్ణ నెంతయున్ 9

సీ॥ "భూసురాన్వయ శుక్తి ముక్తాఫలంబు నా
జనియించి యామ్నాయసమితి నెల్ల
సాంగార్థముగ దాము చదివి శిష్యాళికి
నధ్యాపనముచేసి రార్యసభల
కాలుకంబున నొక్కకణమైన యర్థుల
కిడనిచో దివ్యాన్నమిడిరి వీరు
వేంకటరామాఖ్య వెలసె నెవ్వరుధాత్రి
వితరణమ్మున కర్ణు వెరగుపరచి

గీ॥ ఆయనకు సుబ్బరామాఖ్య డవతరించి
జీర్ణదేవళముల బాగుచేయుటలును
పేదలకు వివాహములుగావించుటలును
పెరకు హాయపడుటలును వీరి వేడ్క" 10

శా॥ ఆవంకన్ సుకవీంద్రులెందరో తదీయంబౌ చరిత్రంబు సం
భావింపన్ గనియున్ విగర్వియగు సుబ్బారాయ ధీశాలి సీ

తా వామాంగిని సాధ్విఁ గాఁగొని సుపుత్రశ్రేష్ఠులన్ ముప్వురన్
దా వహ్నిత్రియమట్లు గాంచి ఘనమోదంబొప్పఁగా వర్ధిలెన్ 11

శా॥ శ్రౌతస్మార్తములందు నైపుణ్యమున చంచద్ధర్మశాస్త్రంబునన్
జ్యోతిశ్శాస్త్రమునందు బ్రజ్ఞఁ గడు విజ్ఞుల్ మెచ్చఁగాఁ బొంది వి
ఖ్యాతిన్ గాంచెను రామలింగ లసదాఖ్యన్ జ్యేష్ఠుఁడా ముప్వురన్
జేజోమోదముఁ గాఁగ జేకొనె తమిన్ శ్రీ సుబ్బమాంబాసతిన్. 12

ఉ॥ కోరిత నంతనే నడచి కూరిమిఁ జాపపుమున్ బరుండి వే
నూరికిఁ బోయి వచ్చు నొక యోధుని మాదిరి బంధుమిత్రులన్
జీరి యొకక్కరిన్ గని ప్రసిద్ధములౌ హితముల్ వచించి యే
వారును బల్కరించకుడు వంతను జెందకుడంచుఁ బల్కి సు
స్ఫారమనంబుతో నుపనిషత్ప్రవచనంబొనరించి ప్రాణముల్
నేరతపీడు నీఘను సుధీమహిమోన్నతి ప్రస్తుతిన్ గనెన్. 13

కం॥ ఆ ముప్వురిలో గనిష్ఠుం
డా మాన్యుఁడు వేంకటరామయాఖ్యుఁడు వెలయున్
గామేశ్వరీ సతీయుతుఁ
డా మోదకరాంతరంగుఁడతిధృతిఁ ఘనుఁడున్ 14

చం॥ నిజపురి కేబదామడను నిల్వఁగనై మృతిపైకొనంగ న
క్కజముగ సప్రయత్నముగ గానగనో తన దత్తపుత్రుతోఁ
డఁ జనువు మీఱఁ బల్కుచు హితాద్వ్యఘ, శాంతము పాఱఁ దారకో
గ్రజపముతో మృతింగను నఖండపవిత్రుఁడు తన్మహాత్ముఁడున్. 15

ఉ॥ స్థాయనమేయకీర్తియు ననార్యమనస్సుదార్ఢ్యశోభితుం
డాయత లోకకాగ్రిణి నిరంతర తారకనామ చింతనా
మేయ ఘృతిప్రభాసురుఁడును మేదురవర్తనుఁడైన సూర్య
నారాయణమూర్తి మజ్జనకుఁడందున మధ్యముఁడుత్తమాత్ముఁడున్

చం॥ తలగడ ఎత్తు జాలదిట దాపుగనుండు మటంచుఁ బిల్చి ని
శ్చలమతి నాయొడిన్ దలను జక్కఁగ జేరిచి జ్యేష్ఠసోదరుం
డెలమిని వేదశీర్షములు నిత్యకొక్రపక్కునుఁ దారకంబు నేఁ

బలుకుచునుండ సర్వహితబంధులుఁ జుట్టును జేరి పిల్వ నిం
డెలపయిఁ జేయి వైచికొని శివిగ శాంతమనంబుతోఁ బ్రశాం
జ్వలగతిఁ దానుఁ దారకముఁ బల్కి యకుంఠితమానసప్రవృత్తి
యలఘుపథిన్ శరీరమును హాయిగ స్వీయగృహంబునందు ని
స్తులగతి నీడు మజ్జనకుఁ డొంపుఁ బుణ్యముఁ బ్రస్తుతింపఁ జనెన్. 17

ఉ॥ న్యాయపథానువర్తిని యసంగతిమున్ సుర దేవుని స్తోత్ర
మ్నాయచయున్ దపోనిధ సనాతనవైదిక ధర్మశీలు భా
గేయు సమస్తసద్గుణగరిష్ఠు విశిష్టుఁ దుష్టు సూర్యనా
రాయణ దీక్షితాహ్వయు ధరాసురవంశవరిష్ఠుఁ బండితుల్గనన్. 18

ఉ॥ వేదనగంబుఁ గాఁగ బృధివీతలమందు సమస్తదిక్కులం
దాదరగౌరవాదుల మహత్తరుఁడై ఘనశతావధానియున్
మేదురకీర్తియుక్తుఁడు నమేయమహోత్తమ ధర్మకార్యదీ
క్షాదళితాఘజాలుఁడగు కామయయార్యుఁ బితృత్రయంబులయితగన్. 19

సీ॥ జ్యోతిష భైషజ్య సత్కవిత్వక శాస్త్రిఁ
గాలెడి వేంకటరమణమూర్తి
అతులిత సంస్కృతవ్యాకరణాది శా
స్త్రముల బోధించిన రామమూర్తి
అతులోపనిషదర్థతతిని హిందీఁ బ్రజ్ఞ
నలరారు సూర్యనారాయణుండు
ఆస్థానముల భూరియశమందుచున్న సం
గీతశాస్త్రజ్ఞుండు కృష్ణమూర్తి

గీ॥ భ్రాతలుఁ గాఁగఁ గ్రాలఁ గాల్నాధభట్ట వంశ
దీపమైన కామేశ్వరీదేవి తనదు
సాధ్విఁ గాఁగఁ జేకొనుచు మజ్జనకుఁ డెలమి
సర్వవిధ సౌఖ్యజాలము లుర్విఁ గనియె. 20

కం॥ వినయముభక్తియురక్తియుఁ। బెనగొనబిట్టభినుతింతువిమలతరయశో
ధనులును విజ్ఞానఘనులు। నవగాఘునవినుతిఁ గన్నయట్టి పితరులన్. 21

శా॥ శ్రీ కల్యాణగుణాభిరాము ననుజాలిస్తోమనామున్ మునీ-
జాకామున్ రఘువంశసోము మునిరాట్స్వాంతాంబుజస్థాయిఁ దక్
పాకారిప్రముఖామరప్రణుత దివ్యప్రాభవోద్దాము శి
ష్టాకాంక్షుం డతు శ్రేయోన్నతుల్ కలుగఁ జేయన్ నాకుఁ బ్రార్థించెదన్.

గీ॥ భంగమాతంగహర్యక్షభంగి నెగడు
పరిధృత విఘ్నేశ్వరాంఘ్రి నీరజయుగంబు
విజయసంపత్కరంబౌచుఁ బేర్చి నాదు
కృషుల ఫలవంతముగఁ జేసి యేలుఁగాత! ౨౩

ఉ॥ బాల్యమటంచు నెన్న ఘనమైన మనీష లేదనియైనఁ
గార్యసాఫల్యముఁ గూర్చు నిమ్ములను నమ్మసియైనఁ దలంప కింపుగా
మూల్యకథన్ రచించుటకుఁ బూనితి మిత్రులకోర్కెఁ దైన సా
కల్యముగా రచింపఁగల కయితలరీతుల నిమ్ము భారతీ! 24

శా॥ బ్రహ్మేంద్రాది సమస్తనిర్జరనుత ప్రజ్ఞాపదంబై మహా
బ్రహ్మాండ ప్రతిభాకరంబయినదౌ రామాయణంబున్ గడున్
బ్రహ్మణ్యుల్ వినుతించురీతిగ రచింపంగల్గునా సత్కవి
బ్రహ్మన్ బ్రౌఢుని వామలూరుభవునిన్ బ్రార్థింతు వాక్సిద్ధికై. 25

క॥ వ్యాసుఁ విజ్ఞానఘనో
ల్లాసున్ గవితాకళావిలాసున్ సునిభా
భాసుఁ దమోవిదారక
హాసున్ సువికాసుఁ గొల్తు నంచితభక్తిన్. 26

గీ॥ విమలమతులును విజ్ఞానవిశ్రుతులును
విశ్వనుత కవితా కళాభిరతులైన
సంస్కృతాంధ్రకవీంద్ర విజ్ఞతతికెల్ల
అతివినయభక్తి రక్తుల నతినొనర్చి. 27

షష్ఠ్యంతములు.

కం॥ శ్రీమద్రవికులవారిధి
సోమునకు మునీంద్రవినుత సుందర సుగుణో
ద్ధామునకు నీలజలద
శ్యామునకున్ రామునకు లసన్నామునకున్.

కం॥ శ్రీమంతునకుఁ బ్రపోషిత
ధీమంతున కసిత మేఘ దివ్యఘనవపు
శ్రీమంతునకున్ ధృతి హిమ
వంతునకున్ మేదినీభవాకాంతునకున్.

కం॥ ధరణీంద్రచంద్రునకు దు
ర్ధరబాణవిఖండితోగ్రదైత్యేంద్రునకున్
వరరామచంద్రునకు భా
స్వర రవికులచంద్రునకు గృపాసాంద్రునకున్.

కం॥ కరుణాలవాలునకు నిజ
చరణాంబుజ విజితవైరి జనపాలునకున్
సురనుతశీలునకు జగ
ద్భరభరణ విలోలునకుఁ బ్రభాజాలునకున్.

కం॥ ఆద్యునకు నాత్మవిద్యా
సద్యోవేద్యున కమేయ సంకుల తర్కా
భేద్యునక పరిచ్ఛేద్యున
కాద్యంతాబాధ్యునకును నవనవ్యునకున్

గీ॥ పాదసమర్పణముగ నిట
నాదృతిఁ బల్కంగనున్న యట్టి విదుషి నా
మేదిని ననబడు కావ్యము
ప్రాదుర్భావంబదెట్టి వరుసయునొగిన్.



శ్రీ

విదుషి

ప్రథమ ప్రకరణము.

కం॥ శ్రీమన్నిష్కారణ కరు
ణా మధురకటాక్షవీక్షణప్రముదిత స
ర్వామర్త్యామర్త్యభోగి
స్వామీ! కల్యాణరామ! సురుచిరనామా! 1

కం॥ "శ్రీసతికి సరస్వతికి ని
వాసంబొకచోటలేని వార్తనెఱిఁగి యె
ట్లో సమయముఁ బుచ్చక పే
రాసను మాయుసురుఁదీయ యత్నింతురహో. 2

మ॥ స్వమనోనాయకుఁ డొక్కఁగవ్వయును సంపాదింపఁగాలేని మూ
క మనుష్యుండయియున్న, రక్షణము, మత్కాంతుండె యాధారమై
న, మదంబున్ విడ దాఁడుబిడ్డయగుటన్ మద్వ్యాఖ్య యేమంత భా
వ్యముగా; దింతులకింత యంతులను నేప్రాంతంబులన్ గాంతుమే.

ఉ॥ చెప్పదు లోఁసిగుట్టు, వికసింపదు మోము! యస్వాదైన, నేఁ
జెప్పిన నౌను గాదనదు, చేయకమానదు తోఁచురీతిగా
విప్పదు నోరొకానొకట విప్పిన దెప్పదు వాక్యరాజి, నేఁ
జెప్పఁగ నొప్పదప్పొలతి చిత్రచరిత్రము, మీర చూడరే! 4

కం॥ పనిముట్టదు, మదిజాలియుఁ
గనుపట్టదు, నాది రోగకాయంబనియున్
గని పెట్టదు, గదిమెట్టదు
కనుగిట్టదు నన్నుఁగాంచఁగదు దిట్టసుమీ! 5

కం॥ ఎంతటి వేదాంతము! దే
వాంతక చింతలును దప్పవయ్యెడి కడు సా
మంతము, పంతము, మాప్రా
ణాంతకమయ్యెడిని వారి నాగతి మేమన్! 6

చం॥ స్వకృషులకెల్ల స్వస్తి, ఘనవక్తలకెల్లర కాస్తి, సౌఖ్యవ
ల్లికలకు హాస్తి, కాలమెడలింపను పాస్తి, విభగ్నకార్య వా
జికిఁగడుఁ దుష్టి, కష్టదము సృష్టికి నీనిగమాంతగోష్ఠి, బు
ద్ధికలితులైనవారి కిది ధ్యేయముగాదు తలంచిచూడఁగన్. 7

చం॥ ఒకనివనంగ భావ్యమె? మదుక్తగతిన్ సహవంగలేక, స్వా
త్మకమగు విత్తమున్ విలువతట్టక, చేతిధనంబు పోవ్వనం
తకు సతిపైఁ జిరాకుపడు నాథునిఁ దార్చినకర్మమున్నఁ, దే
రకుఁబడి మేయు పోయిరులఁ గజిలఁ జేయఁగలాను, తెల్పుఁడీ." 8

కం॥ అను ప్రమదకు శోకహతిని
గనుఁగవ నశ్రువులు దొరల గద్గదికయుగాఁ
గని యచ్చటి స్త్రీలాపెను
వెనుకొని యిచ్చకములుగ ప్రేమించి మీఱన్. 9

ఆ వె॥ ఉప్పు పప్పు చిప్పడూరుగాయయు నప్పు
కొఱకుఁ బ్రియుదఁ జేరు గుబ్బెతలును
నెపుడు నన్యనింద కెదురుఁ జూచు సహజ
సూచకస్వభావలౌ చతురలు. 10

క॥ సుమతి సుగుణము లెఱింగియుఁ
బ్రమదముఁ బ్రమదంబుఁ గూర్పఁ బ్రమదలు బహువా
ర్గముల సుమతి ధృతి శమ నియ
మముల కపార్థములఁ గూర్చి మగువఁ దెగడుచున్. 11

గీ॥ "ఇట్టి మెట్టవేదాంతంబు లెల్లఁ గాంచి
విసివి యేకాదె వివాహము వెంగ్లిఁ జేసె
మూఁగ బిచ్చగానిని జూచి పూర్వపుణ్య;
కనుమసించెనుగాని యీయింతి పొగరు! 12

ఆ॥వె॥ కరువుకాలమిట్లు గాలుచుండఁగ నూర
కొకసినొకఁడు మేపు టొప్పఁగలఁడె?
ఈపుగనుక నెటులో యీడ్చుచుంటివి కాని
కష్టమమ్మ యిట్టి కాఁపురంబు! 13

గీ॥ తనదు నిస్సహాయగతినిన్ దలఁచి యేసి
ధన విహీనకుటుంబమున్ దలఁచి యేసి
కాలికినిఁ జేతి కడ్డంబుగాక యిట్లు
లెదురు వేదాంతమునుఁ జెప్పుటేమి లెస్స? 14

కం॥ ఎవరెఱుఁగని వేదాంతము
లివి? యీబిడ చిన్నయన్న యిటులే వేదాం
తవిచారుఁబోలెఁ గనఁబడి
చివరకు రమణమ్మ నిట్టు చేకొనపోఁడే! 15

శా॥ ఆహేమాంగియు నాథు పిటకొక యేఁడైన చెప్పనో లేదొ యా
లో, హేలాగతి నెమిగంతులునుఁ గుల్లుల్ వల్లులుల్లుల్ మహా
త్సాహంబుల్ నిగమాంతబోధనలు, నింతల్ వింతలన్ గంటి మే?
యోహో! నీవను దాకఁ గాంచ మతఁడయ్యో బ్రాంతిఁ గొంపోవుటల్"

కం॥ అని యూపెను మొదలుగఁగొని
వనితలు తే క్రీస్తునగర నివాసులఁ దమ తోఁ
చినరీతి విమర్శించిరి
పనిఁగొని తమవంటవేళవఱకును గసఁకన్. 17

కం॥ సుమతియు సకలము విని తన
సుమతిని జలియింపనీక సుంతేనియు ని
ను, మతిని బూనక తనకు వ
సుమతిస నీడెందు లేని చొప్పునఁ దలఁచెన్. 18

కం॥ పో, రా, మితగతి మనలుట
పోరామియుఁ బోవరాని పోరామికి, వా
పోరామియుఁ గలనెతలకు
పోరామి తొఁకంగుమార్గములుగా వినమే! 19

కం॥ కలుగు సిలుగునకుఁ గలిమికిఁ
గలఁగుచు మెలఁగుటచె తెలివి కలిమికి ఫలమా?
కలుగును కలిగిన నలుగక
యలరకయును వెలయవలయు నలఘుబలమునన్ 20

మ॥ అని లోనెంచి, స్వకీయదుస్థితిని సత్యంతావమానంబు ని
మ్మనమందూనక, భూరి భావగరిమన్ మన్నించుచున్ దాను నై
జనిరాడంబరమందహాసమున నాచక్కన్ విలోకించి క్రి
క్కున గేహమ్మునుజొచ్చెఁ గాత్యరతి నైజ క్షోభింప కింతేనియున్

కం॥ అమందహాస చంద్రిక
కౌముదీ ళావదన సరసిజాళి ముకుళమహా
నామాత్రమువని సేయదె
యే మాత్రము మానవత్వ మెదలోనున్నన్! 22

క॥ అది నిర్లక్ష్యముగాఁ గొని
మదులన్ బిట్టుడికి, వారు మఱి మఱి వదరన్
బొదలిరి; తగుపని లేమిని
మదవతి మదపతియొకొక మానిసి యగునే! 23

సీ॥ ఎల్లవిద్యల మర్మంబు లెఱిఁగి, నడచి
శిశువులకు నైతికాదర్శ యశముఁగాంచి
భావిలోకాభ్యుదయ హేతువులై వెలయును
కామినులు భామినులు సుసంఘమున నెపుడు. 24

మ॥ తమి నానందపయోధి నాథులను నీఁదన్ జేయనై యున్న యీ
తమి చాతుర్యకళావిలాసమున చిరత్వప్రేమమున్ నాథులన్
దమకింపన్ కుమార్గవర్తనలనుండన్ జేయు మార్గంబులన్
దమకింపంగ నొనర్చు కాంత లిలవంగ్లాదె భర్తృశ్రీకిన్! 25

క॥ కంజాస్య నిత్యము పతికిఁ
రంజింపఁగ నీయఁబడిన రమ్యాశను బతిన్
భంజించుటన్నఁ దిను మం
దుం జతుకుల నిడుట కాదె దుఃఖదరీతిన్! 26

సీ॥ ప్రమదయును దనపతి నిట్లొ వలనుమెచ్చి
యతని సునివేశ మొసలింప నతఁడుఁ బనిచి
యుద్ధ ప్రాంశిలీగరిమ నట్టేటఁగలిప
సోదరప్రేమ వానికి సున్నఁ జేసె. 27

క॥ కరమును విశాలభావము
గతల కలవడినఁగాని కలుగునొకో, పర
స్పర సోదరత్వ మన్యో
దరులగు తన శ్వశ్రుగృహాగత ప్రజలయెడన్! 28

గీ॥ ప్రాణసమసోదరులరాకఁ గ్రిమతినతఁడు
కుపితదృష్టుల నీక్షింపఁ గొంకఁడేమొ
దూషణార్భటి నలయింప దొరఁగఁడేమొ
కుడుపునిడకుండ నలయించు టుడుగఁడేమొ. 29

మ॥ తమ తమ కార్యభారములఁ దద్విపితాతతిపోవ, స్వఁసుకి
ష్టమును నిజేశువర్ణనము సాగెతలంపున గా, మహాబిహా
రమునఁ బకుండి యేచ్చి రుచిరమ్మగు నాస్యసరోరుహాబ్జ ర
క్తిమఁగొని యశ్రులందడిసి కృత్రిమచిత్రము నాఁటియుండెఁగన్.

మ॥ తడవారీతిఁబరుండి యప్పడఁతి, భీతిసాంద్రయై, పెందును
గుడువంబిల్చెడి యాఁడుబిడ్డను గనుల్ గోపప్రకోపంబునన్
వెడమాటల్కడు నాడిపోసి, శిరఃము స్వేసూఁగఁ బంకింపుచున్
గడియందాభుజియించి లేచి గదిలోనను శయ్యన్ బ్రాణిలన్ 31

మ॥ మగఁడుద్యోగమునుండివచ్చి యెదుటన్ బద్మాక్షిసూనాంబగా
నగుచున్ రాదికి నేదొ యున్నదని లోనన్ జొచ్చి కంఠాస్యమున్
స్నగడిన్ జేరుచు మూర్తిఁగొన్న ఘన సంతాపప్రభారాశియో
మగువన్ గన్గొని సావకాశముగ లేమన్ జేర యోజింపుచున్. 32

చం॥ నిముసము సేపు చావడి ననేకము లూహాలుదోర్లఁ గూర్చుచుం
డి, మహిత సోదరీమణి సడింగని భుక్తికిఁబిల్వ, లేచి, భో
నము నొనరించి, సోదరిని నాటివిశేషముఁ బ్రశ్నసేచియున్
సుమతివిషాత్మమించుకయుఁ జొప్పడకుండుటఁ జెల్పనాతఁడున్.

మ॥ తన యర్ధాంగి సమర్థతన్ దరుచు వ్యర్థస్పర్థలన్ స్వార్థకాం
క్షను గావించుచు నుంటయున్ సుమతి కీపన్మాత్రమున్ వేరుర
క్షను దాఁబూవఁగ లేమియున్ దలచుచున్ జందాస్యదోర్గాడు చుం
డిన మంచంబును జేరి యొక్కక్షణమట్టే మౌనియై పిమ్మటన్. 34

సీ॥ "ఈవేళఁ గ్రొత్తగానేమివచ్చిన" దన్న
విలపించు నింకను వెక్కివెక్కి
"నావంకఁ దిలకించి నావార్త విను" మన్నఁ
గినిసి పర్యంకాన వెనుక దొరలు
"ఎంతకు నీవింతె వింతయున్నదె" యన్న
మూతిబిగించి నెమ్మొగముఁజూచు
"ఎఱిఁగింపకున్న నేనెఱుఁగుట యెటులన్నఁ
బటమున మోముద్దువఱలఁ జేయు

గీ॥ మగఁడు బతిమాలుకొలఁదిని మగువ మఱియు
బిఱ్ఱబిగిసి మౌనముఁదాల్చి బిట్టుపొగులు
మగఁడు విసుఁగుసూచించిన మగువమిన్న
ముదురుపాకమయ్యెడునంచు వదలు బిగువు. 35

గీ॥ ఎన్నివిధముల బతిమాలుచున్న, నామె
సుముఖతను గాంచకుండుటఁజూచి యతఁడు
కొంతవడి యోజనానిమగ్నుఁడయి యుండి
దీర్ఘనిశ్వాసమునుబుచ్చి తెలివిఁగాంచి. 36

కం॥ పగలెల్లఁ గష్టపడి రా
త్రి గృహముఁజేరంగ మిగులఁ బ్రేమంబున నే
వగపొగలు లేక యెదురగు
మగువలుగల పురుషతతికి మహిస్వర్గముకా! 37

కం॥ దేహానారోగ్యము, సం
దేహాస్పదమనము వ్యథయు, నిష్కారణ గే
హాహాపచిహ్నము, యది నే
నూహింపక యెట్టులిపె నూరార్పనగున్" 38

గీ॥ అనెడి శశికాంతుఁ దీవ్రతఁ గనుచు నామె
"నాదు కర్మమెట్లున్న నట్లౌదుఁగాని
ఏదియైనను మీకేమి యెగ్గుగల్గుఁ?
జనుఁడు భుజియించి వేగ, మీపనులు మీవి!" 39

కం॥ ఈరీతిఁ గరము నుడివెడు
నారీమణి పలుకులు విని నాథుఁడు తన్నె
నూరెడు కారముగాఁ దా
నారసి తత్తాపదగ్ధనయనాశ్రోన్నమ్రముఖుఁడై. 40

ఆ॥ "ఇన్ని నాళ్ళనుండి యీవనుచున్న యీ
హారమునకు నేఁడు, యీగ్గునిడితిఁ
జేరు దేవకడనఁ జింతింపఁ బనిలేదు
ముదితగావుగాని ముదితనీవు. 41

కం॥ అనుదినమును నెమ్మనమున
ఘనముగ నినుఁ దనియఁజేయఁగాఁ జూచెదు నా
మనము నెఱుంగవు గద, యే
మనవలయును నన్నుఁ గూర్చి యంతవిరసమె? 42

కం॥ అని యెన్నెన్నియొ రీతుల
నని యామెను నూరడింపయత్నించెఁ; సా
ధుని శశికాంతునిఁ గనుఁగొని
వనరుహలోచన కొంకింత పట్టువిడుచుచున్! 43

శా॥ డాకేలూని సగంబు లేచి, కొనగోటన్ మీటి కన్నీగ్గు, తా
నాకాంతున్ వదనేందుబింబరుచిసమ్యగ్గ్లానమై యుంచి యు
ద్రేకాంచెన్ దన నేత్రపద్మముల రెంటిన్ విచ్చి లోనున్న యా
శోకానందములొక్కటన్ ముఖమునన్ జూపట్టు చందంబునన్.

క॥ "నిజమా నీవనునది" యన
"నిజమే నేననునది" యని నెమ్మిఁ బల్కుచున్
"నిజముగ నీదినమున నిం
ట జరిగినది యేదో తెల్పు" నా, నారియనున్ 45

క॥ "ఘనముదుకక మానునె మి
మ్మను నన్నుఁద్రిణీకరించి పూర్తిగ నెటు న
చ్చిన నటు లెల్లరునుండఁగ
నను మీచెల్లెలి మహాగ్రహముఁ గాంచినచోఁ. 46

చ॥ ఎవరు నెఱుంగకుండఁ బొరిగింటి జనంబులకింటనున్న వ
స్తువులను నొక్కటొక్కటుగఁ దోసి ధనార్జనఁ జేయుచుండు, నే
సివిఁగనిఁ ట్టు తెంచినపుడెల్ల మహాకలహంబు నిట్టు నం
తవఱకుసిల్పు నివ్విధి సనారతము దిగదీయ నొంపదల్? 47

చ॥ గుణమణి కీమొకింతునకె గొప్పవివాదము సంభవించుటన్
బునఁ బడినామె యేలనము యీమొకటంచనుకొంటి, నద్ది కా
రణముగ తేనిపోనివి, కరము క్రూరఁ గల్పనఁ జేసి బిట్టు, దా
రుణముగఁ దిట్టె మిమ్ము నను రోసి; బయల్పడదే కనుంగొనన్? 48

ఉ॥ వాడుకయయ్యెఁగాదె నుటువంటి పరిస్థితులింట, మీరలే
నాఁడు గృహప్రసక్తి విననాడితిరో యలనాఁటినుండి, నే
నేడువనేమికాని, వచియింపుఁడు సత్యము! చంద్రహారమున్
వాఁడెటు లీగలాఁడొకడినంబున? నాడియు నెట్లెఱింగెడున్?" 49

వ॥ అనినన్ జెక్కిలినొక్కి నవ్వుచు విభుండబ్జాక్షినీక్షించి "నీ
వనినట్లెప్పుడుఁగూడ వెచ్చమున కాహారంబు మీతండ్రి యిం
టను జేర్పంగను నొక్కయంగడిని నీనాఁడానతింబుచ్చినాఁ
డను, హారంబను కొంటివే? యని యుఁ గష్టంబా ని జేయింతు" నాఁగ

మ॥ తనపుట్టింట ధనంబులేక పడు బాధన్ గాంచి యాహారమెం
దును నేఁ బెచ్చుమునీయఁ జేసి యటఁ దల్లోపంబు లోపంబుఁ జే
యను ప్రార్థించినకోర్కి తీరినను తత్ప్రాణేశు క్లేశంబుఁ దాఁ
గనలేమిన్ దనహారయత్నమటు భంగంబాటయున్ గాంచుచున్

కం॥ ఘనమగు నీసును రోసము
ననుతాపము లజ్జ భయము నాసయు వసుసన్
మనమున ముప్పిరిఁగొన నా
ఘని మ్రోలను నిలచి యేదొ తోఁచనభంగిన్. 52

ఉ॥ "ఎప్పుడు నేదొపల్కు ధననీయుడు మీఁదగనాలి, కింక నే
నొప్పను, వీఁచమిత్రకృతుల నొక్క క్షణంబుఁ గఁ గట్టిపెట్టుచున్
దప్పక నేడయిత్తునని దత్తము చేయరె వాక్కు" టంచు నా
యొప్పులకుప్ప యప్పతిసనొప్పఁగఁ గౌగిటఁ జుర్చి ముద్దిడెన్. 53

ఉ॥ అంచలనెంచి మించెడి సమంచితమౌ గమనంబుడంబు, న
య్యంచును బంచి మించెడి సమిద్ధపుఁ బల్కులు, సంచుమించుఁ గ్రొ
మ్మించును మించునైపసయు మెల్పుపు చెంద్దనుమీఱుగుబ్బలున్
బ్రాంచితరూపమై వెలయు నామెకులాంగన ధీరుఁడుండున! 54

కం॥ కువలయము నేలు పొలతుక
సువదన పూర్ణేందుకాంతి, సురుచిరమగు న
య్యువిద కుచములయుగిరు లి
భ్భువి భోగాస్పదములవుచుఁ బొలుపు వహించున్. 55

మ॥ ఉరువక్షోజ యుగంబు వక్షమును బిట్టొత్తంగ, నాబాహువ
ల్లరులన్ మేనబిగించి ముద్దిడుచు లీలన్ దన్ను నప్రార్థిత
స్మరసామ్రాజ్య మహాభిషిక్తు నొనరింపన్ జొక్కి యాతండు మై
మఱచెన్ విద్యుదమేయశక్తికి దురిటిన్ బొల్పడ్డ చందంబునన్.

చం॥ గరితయె సర్వలోకములు గాఁగఁ బడింబడి ముద్దుపెట్టుచున్
మఱి మఱి బిగ్గ కౌఁగిటఁ బెనంగుచు నాటిన మోహియాని మన్
మఱచె నతండు మేనును సమస్త జగంబును గొంతసేపు తా,
మఱువఁగ లేదుగాని తన మానినికోరిన మాట నీయఁగన్. 57

కం॥ అది, వ్యవహారము సోదర
హృదయాదిక చింతనముల కేమి పనంచున్!
సదియుడియున్నన తమపరి
మదవతిని ద్రింపఁబనప మఱిఁదలఁచు నితుల్. 58

ఆ॥ "లేమికంటె మిగిలి లేదిఁకఁ గష్టంబు
లేనివాడు ధనము లేనివాడు
లేమివాని కిహము లేదు పరము లేదు
కలిమివలనఁగాదె కలుగునెల్ల. 59

మ॥ శవముంగాంచి 'దరిద్రతాభృతి నిమేషంబోపి సీతాంతఁగో
నవకాశంబుగ నొందుచున్న మృతిసౌఖ్యంబున్ జనింజాలునే
లవమే' నంచు దరిద్రుఁడొక్కరుఁడు పల్కన్ శ్రుతిస్థ్యాంబాలు తా
చ్ఛవమింకన్ బిగిపూని యన్నుఁగద,కటా! దారిద్ర్యమెబ్బంగిదో"

శా॥ హేమాలంకృతలంక వాయుతనయుం, డగ్నాహుతిగావల్లి తా
ధామంబై తగు ఖాండవంబు నరుఁ, డుద్యత్ సౌఖ్య సంధాయకుం
డో నారున్ బురమైరియున్ హుతిము సేయన్ జాలిరే కాని, పిన్నా!
యేమాన్యుండుదహించె లోకనిలయం బేకూర్చు దారిద్ర్యమున్?

కం॥ మస్తకమునెత్తి నలువుర
శస్తమశస్తంబటంచు సమయమువిడక
దుస్తర దారిద్ర్యంబును
విస్తృతమతి కలగజేసి వెలయగవలమున్. 62

ఉ॥ పేలయినట్టి రీతులఁగ విత్తము నార్జనఁజేసి, కొన్ని భా
గ్యాలుగడించి, పిమ్మట నఖండముగాఁ బరమేశువేడనా
"వైళమ దుక్కటానమునుఁ బట్టియునైనఁ గుటుంబపోషణం
బోలి నొనర్పు"ఁ దెల్పెడు సద్గురులు లేరె మహీతలంబునన్! 63

శా॥ దుర్మార్గంబగు రీతులందయిన యుక్తుల్ సూపి నేఁగోరు నా
భర్మంబంతయుఁ గూర్చుచో భువికి సద్వాక్యంబులే పథ్యమౌ
ధర్మంబై మఱియున్ సదాచరణ మాదర్శంబునై యుండదే!
కర్మంబున్ నరుఁడిట్లు మీఱుటయు శక్యంబంచు నేఁజాటనే! 64

కం॥ ధనవంతుఁడొ బలవంతుఁడు
గానములపోప్రును, గురుండుఁ గోవిదుఁడు ఘనుం
డును ధన్యుఁడు సేర్పరి పతి
ధనమును దక్కించుకొనిన దక్కనిదున్నె. 65

శా॥ వ్యాసంబుల్ రచియించుటం దుపనిషద్వ్యాఖ్యానమం, దయ్యుప
న్యాసంబుల్ వచరించుపట్టునను నీయాధ్యాత్మమార్గాళి నెం
తే నేర్పట్టులుతోచుచున్నను నిజంబీక్షింప దైనం దిన
వ్యాసంగంబుల నట్లువర్తిలుట సాధ్యంబౌనె యెవ్వారికిన్! 66

మ॥ నిగమంబుల్ గిగమంబులందు నొకడే నిక్కంపుమార్గంబునన్
నెగడన్ గార్యజయంబు కల్గునొకో, తాసత్యంబు పేలయిన యే
దోగతిన్ వర్తిలమేలుఁగాఁన? నరుడొందున్ లాభమార్గంబు నె
త్తిగ వీక్షించు వ్యథాళి మ్రగ్గుటది యుక్త్వెన్ గార్యశూరత్వమే?

ఉ॥ దైవముఁ గాలమున్ విధివిధానమునంచునుఁ గూరుచుండి కా
ర్యావసర ప్రయత్నములనైన నొనర్పని మానవాళికిన్
నా విపులప్రయత్నమున నాడు దరిద్రముఁ ద్రోసి భోగ్యభా
గ్యావళిలీలమైఁగొనుచు బుద్ధినిఁ జెప్పఁగ నేనుఁబూనితిన్. 68

గీ॥ కోయదొరయయ్యుఁ బిలచినఁ "గో" యటంచు
రంగమన్నదు శ్రీ పాండురంగపట్ల
సఖులరీతుల సాహాయ్యమగుటఁ జేసి
ఊరనీపాటి దిట్టనై యుండనైతి. 69

కం॥ పావకునకు వాయువుఁ బోఁ
డౌ విధమున నాదు భీమసాహసశక్తికిఁ దో
డై వనచరవీర నికర సేవితమున్నసి
బలము చేరుకొనంగన్॥ 70

ఉ॥ ఎంతటి కష్టమోర్చుకొని యెంత ధనార్జనఁ జేయుచున్నఁ గా
సంతయుఁ జేత నిల్వదు గృహంబును నిత్యము వస్తుశూన్యమై
సంతతముఁన్ విచారము ప్రసంగఁగఁ జేయును నేనుగాన నీ
కెంతల కాపురాన నటోవేగుదు, నేగతి నీదువో వగల్! 71

చం॥ చెవినిలుఁ గట్టి పోరినను జెప్పెదు దాని గ్రహింపకూరకే
యవిరళరీతిఁ దత్త్వపు మహాత్త్వము లెంచుచుఁ బైసతేక నా
కు విసుగుఁ గూర్పఁగాదె కడుకూరిమితమ్ముని ఘోరదుర్గమా
టవులకుఁ బంపివైచితి హాతమ్మనఁ గోయలఁ బిల్చి చెచ్చరన్.

ఆ॥ సరిగనపుడె యింటిపొరుగున రమణమ్మ
మగనివీడిపోయి యగపడమిని
యతఁడె యాపురంధ్రి నెందుఁగొంపోయెనం
చొందునందువార్త లెన్నొ ప్రబలె. 73

కం॥ నాచెలియలు నాతమ్ముఁడు
నేచదువులు చదివిరవియె యెందును నేనన్
దూచాలు తప్పకుండఁగ
జూచితిఁగాకందు గల్గుచొప్పెఱుఁగనె? 74

కం॥ ఎచ్చటవేదాంతము మఱి
యెచ్చటలోకంబొ యెఱింగి యుదు తెఱంగులనే
హెచ్చేమి లేక చరించెడి
సచ్చరితుఁడె మేటియౌను జగములయందున్. 75

కం॥ ఇఁక నా చెల్లెలు సుమతియు
నకలంకమతిన్ మెలంగు నట్లగపడుచున్
సకలం బన్యానసియు నా
రక దెప్పచునుండునసియు బ్రమదపలికెడున్. 76

చం॥ గుణము నెఱుంగఁగోరి యిటుగుం బొనుగుంగదయుంచుఁగోఁ, నా
గుణమణియున్ బ్రభావతియుఁగూడఁ బడింబడిసల్లయాందు; నీ
తుణమున కేమెఱుంగనటు కన్నడునాఁమె, నిజమ్ము వఱ్ఱ చో
నణఁగి చరింపకామె యిటులాగడమ్ముల్ పచరింపఁ జెల్లునే. 77

కం॥ సదములయగు నా సోదరి
విదుషియొయగుఁగాని ప్రమదప్రేమము నెల్లోఁ
బాదలఁగ నొనరిచికొని యిం
పొదవఁగ మెలగంగ గలిగినోక్క గృహమునన్! 78

ఆ॥వె॥ ఈమె మూఁగముగఁదు నీమెయు నెక్కప
విరగడయగు పిలు వెదుకవలయు
అద్భుతగుణునట్టి యవరోధములఁద్రోలి
యనుదినాభివృద్ధి నందవలదె? 79

గీ॥ మహిత వైదికాచార నిమగ్నతార్థ
మగు మదీయ సద్బ్రాహ్మణ స్వాంతమిటులు
బహువిధ ధనార్జనోపాయ భరితయగుచు
బ్రిదిన మహాయుగంబు లీప్పంగవల్లనె.” 80

కం॥ అనుకొనుచు నిదురఁ గనుకఁగ
ననుకొనినవె కలల మెలఁగి యుడుఁగడుఁగునటన్
దన నిదుర బెదురు వలుపఁగఁ
గనుమూయఁగ నెట్టులో రాత్రికాలము గడచెన్. 81

చ॥ కడుముల పోట్లకోట్ల వగంగొనుచున్ మృగయుండు మింట బా
ఱెడు ఖగమందె దృష్టినిడురీతి వివేకిమహార్తినున్న నె
ప్పుడు విడఁదూర్ధ్వదృష్టిని, నభోగఖగం బెరకై ధరిత్రి దృ
క్కడు చనునట్టులున్నతివహించిరయు మూర్ఖుడు నైచ్యమే కనున్.

చ॥ తన నలివేడిచేతులను దద్దయు సోరణగండ్లఁ జొన్పి లె
మ్మనసి తరుణార్కబాలుఁ డపహాస్యముఁ జేయుచు లేవ నేగమే
ల్కని శశికాంతుఁడుల్క యజలన్ బ్రిబలంబుగఁ దట్టిలేపఁ గ్రి
న్ననఁ దెలివంది, లేచి లలనామణి ప్రక్కకుఁదొల్లి యచ్చటన్

ఉ॥ ఏదియొ మేనఁగ్రుచ్చుకొన నిట్టిక లంకుచు లేచిచూచి శా
తోదరి తాళపుంజెవిగ నుంటఁ గనుంగొని, "యద్ది యెట్లొకో
యీదరివచ్చె"నంచుఁ గడునబ్బురమంది. పతిప్రయుక్తనై
యీదెస పాఁకిటం గదులనంత గృహమ్మునఁ బాఱఁజూచుచున్

చ॥ సుమతియు నాథుడిర్వురును జోద్యముఁగాఁగ సదృశ్యతాలు, గు
మ్మములకు వీథివైపునఁ గ్రిసుంబుగఁ దాళము వైచి యుంటయున్
దమగది నాచెవిఁగను విధమ్మును, బైటను దాసియుఁ బురో
క్రమమున నాడ్చిపోవుటయుఁగాంచి మహాద్భుతమందిరిర్వురున్

ఉ॥ ఇమ్మగఁదొంటిజాముననె యెప్పుడు లేచి పరేశుఁ వేడి గే
హమ్మున సర్వకృత్యముల నర్మిలిఁజూచెడి లేమఁగానమిన్
గుమ్మము బీగమొందుటకు నూఱ వెఱగొందుచు వీథివారలా
త్రిమాత్రనఁడు జేరుకొని తత్సకలమ్మునుఁ గాంచి రంతటన్. 86

ఆ॥వె॥ ఎంతపనికి వారలింటికి రాకుంట,
జాడలైనఁ దెలియఁజాలకుంటఁ
దలచినట్టిదాని దైవమే తార్చుట
ప్రమదప్రమదమందె స్వాంతమందు. 87

ఉ॥ నిద్రితుడైన సోదరుని నిర్దయతన్ వనమందుఁ ద్రోసి యు
తద్రమణాంబవంక నదిదాచ శ్రమింపడనయ్యె కాకటుల్
భద్రముగా సతీపతులు వారికి పేరు సనంగ వారికన్
క్షుద్రములౌ నుపాయములఁ జూడఁగ నేటికి దాఁ గ్రమ్మఁగన్. 88

గీ॥ ఇఁకను శశికాంతునకును స్వార్థకృత ఘోర
తంత్రితతుల కష్టముగు సోదరుఁడు లేఁడు
ప్రమద స్వేచ్ఛావిహారంబు ప్రబలఁ జేయ
భయపడుట కింట నిఁక నాఁడుపడుచు లేదు. 89

కం॥ బలధన విద్యాపటిమలు
ఖలులకు గర్వంబుఁ గూర్చి గతిఁ జెడఁ జేయున్
దలకొని యవియే సుజనుని
కలఘు వివేకంబుఁ గూర్చి యాత్మను జేర్చున్. 90

శా॥ తానుం దమ్ముఁడు సోదరీతిలకమున్ దత్త్వాదిశాస్త్రంబు లెం
తేనిం జక్కఁగ నేర్చియుండినను దాసీరీతి నీచంపుమా
ర్గానం దచ్ఛశికాంతుఁడుండఁ దలఁపుల్ కల్గన్ గతంబెన్నఁ బూ
ర్వానంజేసిన కర్మమే యనియు మీఱన్ శక్యమే ధాతకున్! 91

చ॥ చదువులు నేర్చి, నేర్చినవి సారెకు సారెకు నన్యసిందలన్
స్వదురిత గోపనక్రియల వాడెడువాఁడెడపంచు పంచిసం
పదలకుఁ గాను కానిపని వర్తిలు మూర్ఖునికన్నఁ గన్నగాఁ
డెడ నిజవాంఛ మించి చరియించెడువాఁడు కుమార్గుఁడే ధరన్! 92

శా॥ ఆవర్యోత్పథమందె నిత్యముఁ బరేశాయత్తచిత్తాన ము
ర్వ్యాదన్ నిల్వఁగఁగోరువారెపుడు నశ్యంతంబుమున్ ఘోరక
ష్టానల్ బొందుచు వాలఁగోలుట, స్వసాక్ష్యప్రాప్తి నైశ్చిత్యము
గ్రాదుల్ ద్రోహజనుల్ మహోన్నతులఁ దూగాడిన్ భుజింగాంచనే!

పంచచామరము:-

అనంతదివ్యకీర్తనా! మహాత్మవంద్యవర్తనా!
ఘనప్రపంచపాలనా! ప్రగాఢభక్తపాలనా!
మునీంద్రదోషమోచనా! ప్రఫుల్లకంజలోచనా!
ఇనాన్వయక్షపాకరా! మహీంభవామనోహరా! 93

—: మత్తహంసిని :—

ఘనోహరాకార మహాజానుబాహ్వాదిదివ్యా!
దినేశవంశాంబుధి నిశాసుధాకరా!
మునీశ్వరావిత్య బుధదోషసంహరా!
ఘనాసురోద్భృతి కర ఘోరసంగరా! 94

కం॥ నిస్తుల సత్కీర్తిలతా
విస్తారిత సకలలోక! విశ్రుతమునిదై
త్యస్తోమ మస్తభంజక
దోస్తంభా! మారుతసుత చతురసారంభా! 95

ఇది శ్రీరామానుకంపా కటాక్ష లబ్ధకవితాప్రాశేయ కౌండిన్యగోత్ర పవిత్ర ముత్యవంశ పయఃపారావార రాకాసుధాకర నిలయ కామేశ్వరాంబా సూర్యనారాయణార్యతనయ విబుధ విధేయ శ్రీ సుబ్బరాయ ప్రణీత "విదుషి" కావ్యమందలి ప్రథమ ప్రకరణము సమాప్తము



శ్రీ

విదుషి

ద్వితీయ ప్రకరణము.

కం॥ శ్రీమహిత విపులవక్షా!
క్షేమంకర నిత్యదీక్ష! క్షిప్రసుహార్ద్రా
మామిత విపక్షశిక్షా!
ప్రేమాన్విత విబుధపక్ష! విమలాధ్యక్షా! 1

చం॥ "సలలితమున్ సమోహనము, సత్యసుబోధకముం సమంజసం
బలఘు వివేకసూచకమునైన త్వదీయమహావచోఘటిన్
జలనముఁబొంది యుస్సురని స్వస్థికిని బెగడొందువారు ని
స్తులమగు నీ ప్రభావమునఁజూచ్చి నుతించెదు [illegible] కా సభన్! 2

కం॥ నీఘన విద్యాగరిమ ము
మోఘంబగు నీదుధాటి, ముఖ్యముగా నీ
శ్లాఘార్హ రుచిర రూపము
నేఘాతుకు నేని వశ్యు నేచేయుఁజుమా! 3

ఉ॥ పండితకోటి నీదుప్రతిభం, గని, చెంగునఁబొంగుభంగి నీవు ప్రో
ద్దండ వచఃప్రశస్తి నిముఁదార్కొనువారి నొక్కొక్కమాటచే
ఖండనఁజేసి నిల్చుటనుఁ గాంచఁగఁదొల్లి రణోర్వ్యఁగ్రీలు నా
ఖండలసూతి విక్రమము జ్ఞప్తికివచ్చెనుఁజూ సభాస్థలిన్!

కం॥ భామికులము మేమనుటది
నేమమ్మునఁగాదుకాని నీ వాక్ప్రౌఢిన్
నీమహిత భావమునుంగని
మైమఱచి యుండఁగలఁడె మగవాఁడైనన్! 5

ఉ॥ చూచితి మెందఱేసునుల శుద్ధచరిత్రుల సుందరాంగులన్
చూచినదీటిఁబల్కి పెకనోరులఁగట్టెడు మాటకారులన్
దోచెనె మొదునన్నిటనినున్ బురిడింపఁగఁజాలు బుద్ధికా
ణాచి జగాన నిప్పటికి, నవ్యగుణాకర! యో ప్రభాకరా! 6

కం॥ ప్రభలకు నిలయుండవని యో
ప్రభలను వెలయించు పోటుబంటవె, యని యో
యుభయమునుఁ జెల్లుచుంటవొ
ప్రభవించెను నామమిటు ప్రభాకరుఁడనుచున్! 7

శా॥ మీరానాఁడు సభాస్థలంబున మహామేయ ప్రభావంబు పొ
ల్పారన్ మాలికనొందు నాశువుగ సభ్యస్తూయమానంబుగాఁ
బ్రారంభించి సమస్తపక్షహిత వాక్ప్రౌఢిమన్ బల్కుచో
ధారాళంబుగ వ్రాసివైచితిని నేఁ దన్మాలికారత్నమున్.

కం॥ వినిచెద వ్రాసిన దానినిఁ
గని, కరమునఁ గనికరమున, గలిగిన దోసగుల్
కనఁబఱుపుఁడు వెఱ పుడుపుఁడు
ఘనతర కరుణాంతరంగ! కమనీయాంగా!" 9

కం॥ అని చిరునగవులు మొగమున
ఘనలీల నలంకరింపఁగా నాతనినిం
గని యిటుల చదువఁదొడఁగెను
దన మృదులోక్తులను మనము తల్లడపడఁగన్ 10

ఉ॥ సన్నని వల్వగట్టి కడు సన్నని కౌనసియాడుచుండ నా
సన్నుతనాలనొంచు కనుసన్నలతోడ స్వతంత్రభావజాంతపుకం
బున్నగుచుం గుణాగ్రమునఁబోల్చు పయోధరాలలింజలింపఁగా
సన్నని కంఠమెత్తి పరుసన్ బడినెన్ గలగుల్లు పుల్వనిన్॥

—: చంపకమాలిక :—

"ప్రకట కవీంద్రులార! ప్రతిభాయుతులార! మతప్రచారదీ
క్షాకమతులార! దేశమున దుస్తర దుఃఖవిమోచనా ప్రయ
త్నకలితులార! దేశము ననారతముం దిగఁదీయుచున్న పే
దాకనుఁగొనుండు, కాంచిధృతితో వడిదానిఁ గలంగఁజేయుఁడీ!
యొకటను దుఃఖదైన్యములనొంపక కార్యభరాబులందు మ
స్తకములు వెల్లుబ్రిద్దలయి, సాధ్రువయుక్తిత కార్యభంగ రా
జకిఁ గృపణత్వమంది, కడుఁజిక్కులఁ జిక్కుచుఁ బాధ పెక్కరన్
సుకరము గాఁగ సౌఖ్యములఁ జొక్కఁగఁ జేయఁగఁ జాలి, రీలన్ను
సకలజనంబు భూరిరభసంబున శాంతిగ వారివారి స్వీ
యకృషులలోఁ బరస్పర దురాక్రమణాదులు కాని న్యాయశా
ధికతరబుద్ధులున్ మదము ధిక్కృతియున్ గరువమ్ము నీసుఁగా
ని కలుఁగకుండ నెల్లరును నిస్తులదైహికమానసాది శ
క్తికలితులై యమేయగతిఁ దేకువతోడ సమస్త మర్త్యుల
వ్యాకులుషలీల వర్తిలఁగలట్టి పథంబును వేవశీఘ్రము ల
ప్రకటమొనర్చుచుండ, రుచిరమ్మగు తద్గతిఁ గాంచనేర్చు నో
పికయు గ్రహింపుశక్తియును విద్యయు నిగ్రహమాదిసాధన
ప్రకరము లేమి నెంతయుఁ బరస్పర మత్సరపూర్ణులౌచు, నూ
రక జడులై యహంకృతి భరమ్మున వేదమహాగ్రమోని ఘూ
ర్ణిల్లకొనుచు, నాత్మగౌరవము చూపుచ స్వగ్రహవివాదప్రవృద్ధి గా

రకులున్నై భ్రమింతురవ్వరా! యిది వృద్ధులు పొగ్గుపోక చె
ప్పుకొనుచునుండు వ్యర్థమగు పుక్కిటిబోధలటంచుం గొందఱు దు
ష్కృతుల కెట్టియాటి ఘనవక్త్రల టక్కుటమారి సౌఖ్యావ
ళికల కటారి కాల మొదలింపంగ మేలగుదారి భగ్నయ
త్నకులకు స్వారి ఘోరముగదా నిగమాంతవిచారబుద్ధి, బు
ద్ధి కలితులైనవారలకు ధ్యేయము కాదని కొందఱును, సుఖా
ళి కలిగిపోవ కేసుఖము లేదని యుండెడి దీనహృత్కిం
చుక శమనమ్ముఁ గూర్చుటకొ సుంతయు నైరణ లేక యెందుఁదా
మొకలఁగఁ జేసికొంచుఁ గనుమేకొనుచుండు వితంతుకామిని
వికట విమగ్నవావిపుల విమలవాహిని పూర్ణ్వసేవఁ యుం
దొకలఁగఁ జేసి రీతలయుఁ దోకయు లేసి వితండవాద ము
చింక మజిగొందఱున్, దలఁతుః రింతియకాని, యనేకమాయుగా
శికఁగనుఁ బూర్వమీ ప్రకృతిలీలలనెల్ల యెఱింగి యెట్టి యం
త్రకములు లేక లీలమెయిఁ దధ్యముగాఁగ ఖగోళ వైద్యతాం
త్రిక ధనురాది శాస్త్రముల దెల్పఁగఁజాలు మహామునీంద్ర రా
జి కడు సుధీవిశేషమునఁ జేకొనఁజాలిన స్వానుభూతి వా
క్ప్రకటమటంచు నేని యెఱుఁగంగన, రున్నతులందనేక కో
ట్లకుఁబయిఁబడ్డ వత్సరములన్ గడుమిన్నగ వెన్నఁ గన్న య
త్యకలుష యోగరాజమని యైనఁదలంపరు, నైతికాది సాం
ఘిక ఘనసూత్రజాలములు కేవలమిందున వానివాని జీ
వికఁ గనియుంటయున్ గనరు; వేయియునేల! దహింప ఖండనా
దిక మొనరింపరాని సముదీర్ణవినిర్మల నిత్యసన్ముదా
త్మకుఁడుఁగఁ దన్నుఁదెల్పి, సతతమ్ము భయత్వ ధృతిప్రమోసము
త్సుకమతులిచ్చి, యెట్టి ఘనదుర్ఘటకార్యము నే నెదిర్చి హా

సకలితుఁడై జయమ్ముఁగను శక్తి నొసంగి, మహోన్నతస్థితిన్
బ్రకృతికి నాథుఁడై యిహపరంబులఁ దేలఁగఁజాలు మేలి కీ
లకము నొసంగి మర్త్యునిఁ జలమ్మున మానవలోక మిలంగఁ జే
సికొనఁగఁ జేయఁజాలెడి ప్రసిద్ధ విధమ్మొక యోగమూంత బో
ధకలనఁగల్గు; సత్యము, స్వతంత్రపథంబిదె; స్వాంతమిాద్ను మే
రకు భ్రమణంబుగాని, పరరాజ్యధనాదుల నొందియుందు నే
ర్పు కలిమికాని, భూరిమనపూరితులై యెదురేమి లేని స్వే
చ్ఛ కలనమన్కిగాని, నిజశక్తికె యత్నాలు లొంగియుండు పూ
నికఁ బ్రతిమర్త్యుఁడూనుటయు నే? యిటు మోసముఁ జెందు దేశనా
యకుఁడొక క్లేశదాయకుఁడు, నయ్యది చెల్పనిగ్రంథమంథ, మే
రికి నిది విస్మరించిన తెఱింగద సంస్కృతి వాంఛనీయమా?
వికలతనంది సంస్కృతియు వేగమునూత్నవిధిన్ వికసించు టి
ద్ది కలుఁగకుండియుండెనఁగదే? యిది యెవ్వని రాజ్యమందుఁ బూ
సిక యెయి వాఙ్మయక్రియల నిత్యమువర్తిలనేర్చు రద్ది యె
న్నికఁగను పూజ్యరాజ్య, మిది సర్వనివాస గృహమ్మువమ్మ్ర, దీ
నికి జతసంబుఁజేయఁగన నెంనివాఁడొకమూర్ఖు, లోకమో
దకర సమస్తసాధన వితానములిందె యెసంగి, దీననే
యకలుషశాప మూత్రమున నార్థిక సాంఘిక రాజకీయ నై
తికమత సంకటస్థితుల దిద్దఁగఁజాలు మహాత్ములున్, బ్రమో
దకలనఁదేల లోకము ముదమ్మునఁదేర్చు వివేకులున్, బ్రబో
ధకులును శాంతిసాధకులుఁదప్పక చొప్పడు టొప్పి, యెప్పుడున్
మకుటమెయాచు దేశము సమస్తదిగంతములందుఁ దొం
టికరణినున్నతింగడు గడించి దిదృక్షులు తన్నుగాంచి ది
ద్దికొనుచునుండు నిస్తులవిధిన్ విమలైహికపార లౌకికా
ర్థిక ఘనపారమార్థిక పరిస్థితులన్ గడుఁ గ్రాలుచుండుటన్.” 28

ఉ॥ దీనిని విన్నపిమ్మటగదే జతగూడి సనాతనప్రభా
ధానతపాలభాగులు నుదంచిత సంస్కరణాభిలాషులు [illegible]
బూనినినున్ గడున్ మురిసి పోటరిప్రశ్నల ముంచి! [illegible]
వానికి లొంగకీవు ప్రతిభన్ మరలించితిగాని [illegible]. ౨౯

కం॥ కలకొలఁది వినినదానన్
దెలసిన యర్థాన శంకఁ దెలిపెదనందున్
గల గుణదోషములెవ్వియొ
తెలుపుము వేదాంతశాస్త్ర ధీరుచి మోఁయున్. ౩౦

చం॥ పలువురుఁ జుట్టుఁజేరి బహుభంగులనిన్ గలఁగించుచున్న సి
స్తుల శమ మొప్ప లీలఁ బరితోషితులంగావించి [illegible]
ష్పుల సభవారి మెప్పులనుబొంది సభన్ గలలోననాల్కగా
యలరెడి మీదు సిస్తులగుణాళి మనుమాకు స్ఫురించు నిప్పుడున్

సీ॥ ప్రబల శాత్రవజన ప్రకరతంత్రిసుబేధ
నక్రియాధీదురంధరుఁడుగాన
భాస్వర వేదాంతవాక్యప్రకార ప్ర
వర్తన చాతుర్యమూర్తిగాన
కర్కశతర్కవాక్ప్రౌఢత్వజితమహా
ద్దండ పండిత మానసుండుగాన
రమణీయతరరూపరంజిత సకల ప్ర
పంచ మానవనేత్ర పంక్తిగాన
గీ॥ మొదటి యక్షరములను సంపుటిగఁగల్గి
ఈ ప్రభాకర నామమియ్యలను నీకు
సార్థకంబయ్యెనని యెల్లజనెడుమాట
వింటి నినుగూర్చి సకల దిగ్వీధులందు.

శా॥ ఐనన్, నీవనినట్టులెప్పుడును వేదాంతప్రకారంబు సుం
తేనాసల్ మదిఁబూన కొక్కగుహలోనే మ్రగ్గుటల్ యుక్తమా
చో, నేసర్వసతీధనాది విభవస్తోమంబు లేలా? వడిన్
గానల్ గ్రిమ్మములేలకాస్ర జనము కాననం బ్రవేశించుచోన్? 33

కం॥ వేదాంతపథులు సకల జ
నాదరణీయంబయయిన యదికాకేదో
మాదిరి జనులకుఁ బుట్టెన్?
యేదారి సమస్తపశుహితమో చెప్పుమా! 34

ఉ॥ కోమలగాత్రలన్ మహితకుంజరయానల మత్తబంధర
శ్యామలవేణులన్ త్రిజగదద్భుతమోహనమధ్యమస్వన
భ్రామిత సర్వమర్త్యజనసంస్తుల ముద్దుల సిద్ధసాధకం
బేమిటికిన్ సృజించెవిధి? యే నెఱుఁగన్వివరించి పల్కుమా! 35

కం॥ గరితయుఁ బురుషుండు జగమును
సరదమునకుఁ జక్రియుగ్మమనఁగ వినమె! య
య్యిరువురు సమముగ వృద్ధిన్
బొరయక భేదంబుఁగనినఁ బోడిమిసెడదే!" 36

కం॥ అని పరిపరివిధములఁ దన
ఘనవైదుష్యంబు బయలుగాఁ బలికెడి నా
క్కనెలంతుక యొకధీరుని
మనసిజసమరూపువిజ్ఞు మరిమరి గనుచున్. 37

మ॥ అసమానాంచితహాసశోభిత శశాంకాస్యంబు, బింబోష్ఠమున్
నొసటన్ వన్నెని కుంకుమంబు, మిగులన్ సాంపౌలసన్నాస, యు
ల్లసమున్ గూర్పు కజానిమేను, మగమీలంగేరు నేత్రాలుఁ, జా
పసమభ్రూతటి, బొంగరాలనఁ జనుల్ భాసిల్లు తత్కామినిన్. 38

చ॥ అతిసుకుమార మంచితము నై తగు నస్తులపస్తులన్ సుఖ
మ్మ్యతఁ గడుమీరు నాగరికమంగల రూపమునొప్పు [illegible]
చతురత నేక ధాటిని వచఃపరిపాకము లర్పఁ బల్కు నా
య్యతివనుఁగాంచి యామహితుఁ డన్యత [illegible]

క౦॥ "తమకీవిషయమునంగల
యమితపు గౌరవము తెల్పినాఁడిరి గాకే
సుమహితనుతిఁగన నాకడ
నమ రెన్నోకో యెట్టి ప్రౌఢిమయైననుఁ! దల్లి.! 40

చ॥ సకలకళావిశేషముల సర్వసువిద్యల నేర్చి సగ్వస
ప్రకృతిరహస్యముల్ తెలిసి భాసిలు [illegible] పు
నికఁ దమ జీవితాదుల ననేకవిధంబుల ధారపోయు [illegible]
ద్యకుఁ దమయీపొగడ్త కడు నర్హ మెన్ను విలసిల్లు, సోదరీ! 41

శా॥ వాదాతీతము సత్యబోధకమునై భాసిల్లు శ్రీవిద్య మ
ర్యాదం జెందనుగాన నన్యమగు విద్యాశ్రేణులౌ, దాని మ
ర్యాదం జేయుట పాడిగాని నుతిసన్మానంబు సేయంగ నా
కేదీయర్హత సుంతయైనను నిజంబీక్షించుచో? సోదరీ! 42

ఉ॥ తేరునఁ జక్రయుగ్మమటు స్త్రీపురుషుల్ జగమందుఁ దుల్యు[illegible]
తీరున వృద్ధికానియెడఁ దీరని కష్టమటంట సత్యమే
మీరనినట్టులైనను భ్రమించుచు వారలు స్వస్థలంబులన్
మానపునొందిరేని యతిమాత్రము చెట్టలు పుట్టు నెట్టనన్. 43

చ౦॥ ఉడుత నగంబు వోలె మహిజోత్కరమున్ వహియింప నేర, ప
య్యుడుతను బోలి గింజ నగ మెయిందు కట్టుర్చునన్న శక్తి లేదు నాఁ
బొడఁగని న్యూనతోన్నతుల బుద్ధులమానుచు స్వస్థలంబులన్,
బుడుతలు మానినీమణులుఁ బూరుషులున్ మెలఁగన్వలెం జుమీ 44

చం॥ మనుగడయందుఁ బూరుషులమోదిరి యన్నిటిలో మెలంగు మా
నిని యలమానినీత్వము ననేకవిధమ్ములఁ గోలుపోయి తాఁ
గనదల పూరుషత్వమును, గాన్పున మానిని లేమగానె వృ
ద్ధినిఁగనఁ దాను సంఘమును దేశము నున్నతినొందెనుగదా! 45

చం॥ తమతమ స్థానముల్ విడక తద్విహితంబగురీతిఁ జాతురీ
దమవిధి కార్యరాజి మమతన్వడిసల్పి సుఖంపుమంచు వే
దములు వచించుఁగాని, జడతన్ వనిఁజొచ్చుఁ జగంబునెల్ల దుః
ఖమయముఁ జేయుమంచెటులఖండముగా నిగమాళి తెల్పెడున్?

చం॥ అమలిన దేహమానసము లందముఁగూర్ప, మనోవినిగ్రహం
బమరఁగ, మైగణింపని మహాత్త్వరథీరతఁ, గార్యశూరతన్
దమవిధి కార్యరాజి మమతన్ విడి యేరికి వారు సల్పచో
భ్రిమలిక నేల! లోకము కరమ్ము ముదంబుధ నోలలాడదే! 47

ఆ॥ సకలమాత్మగాఁగఁ జక్కఁజూచెడి ప్రజ్ఞ
ద్వంద్వముల సహించు బలము వెలయఁ
గాననంబుఁ జేరు నీనయమార్గంబు
పరమ లక్ష్యమగునె, పథముగాని!" 48

క॥ ఇట్టుల తన ప్రశ్నములకు
నెట్టన బదులిడెడి యతని నిపుణతఁ గని య
ప్పట్టునఁ బల్కఁగఁ జనె జగ
జెట్టినిఁ గని చంద్రవదన శృంగారముఁగన్. 49

ఉ॥ "ఏదియు నంటకుండ నరుసెప్పుడు యోగవియోగభోగ రా
గాదులు కాలకర్మవశమంచు నకర్మిగ నిల్వమన్న శా
స్త్రాదులు యత్నహీనునిగ నాతని సోమరిగా ప్రపంచ భా
గ్యోదయ భంగకారిగ ననుత్తము మందుసిగా నొనర్పవే. 50

ఉ॥ మానవసేవయే సతము మాధవసేవగఁ, [illegible]
మానవునందుఁ దత్త్వలము మాధవునందును సేసఁగ, [illegible]
మాని, సతంబుఁ గర్మములొనర్పుటకాదె యనంగ [illegible]
మానితలీలఁ బూనుము మానినులగు [illegible]

కం॥ నిగ్రహము లేక జీవుఁ
డనుగ్రహమును గాంచరన, ననూనవ[illegible]
తెగ్రాలు దంపతులు విడి
యుగ్రవ్యథఁ గూలరొక్కొ యుర్వీజనంబుల్? [illegible]

ఉ॥ ఇచ్చకొలంది భూతతతి నేగనుఁ బెంపగనుంప[illegible]
బొచ్చెము లేని శక్తిగల బుద్ధిని శేషమొసంగు మానవుం
డచ్చపు గీలుబొమ్మగను నప్పరమేశు ఘటుంపగాఁగ [illegible]
కుర్చుట, వానిహీనునిఁగఁ గేవలమొర్చి యణంచు [illegible]

కం॥ అని యిటులు పెక్కుతెరగులఁ
దనుఁ బ్రశ్నలనుంచుచున్న తామరసాక్షిన్
ఘనమగు నామహిళామణి
యనుమానంబులును బాపి యాస్థనుఁ గనుచున్. 54

గీ॥ అతుల శాస్త్రవిశారదుఁడైన యాప్రి
శాంతచిత్తుఁడామగని కౌశలము మెఱయ
మందహాసయుక్తముఖారవిందుఁ డగుచు
పలికె నీరీతి నడుగు తత్త్వమ్ముఁగూరిది. 55

మ॥ "నరుఁ జేస్వల్పము పూనఁగాని జనుఁడే నాఁ [illegible]
ట్లరివర్గముగా వచించుటను, మాన్యంబౌ దయాశీలము
ట్లరయన్ బాశములంచుఁ బల్కుటను, సత్యం బెంచగా శక్యమే
పరవేదాంత రహస్యతత్త్వముల త్రోవన్ లేని యేమర్త్యుఁడున్?

మ॥ మనమే కర్మముఁ జేయకుంటయె యకర్మంబంచు, కర్మంబులన్
ఘనయత్నమ్మును సల్పి తత్ఫలము కాంక్షల్ లేమి నిష్కామక
ర్మనిరూఢత్వము లంచు, నీమటయె వైరాగ్యంబటంచున్, శమం
బన సర్వేంద్రియముల్ బిగించుటని బిట్టజ్ఞానియే యెంచెడిన్.

కం॥ చేష్టలు మాటలు నూహలు
నిష్టముఁ గష్టంబు లేని యేదో గతిని సం
దృష్టుండగుటది మాత్రమె
శిష్టసమాధిగఁ దలంచి చెప్పుదు రజ్ఞుల్. 58

మ॥ ఖిలమౌ సంగమనాలు కాని యమిత క్షేమాఖ్యఁ జేతానుగాఁ
దెలివిఁ దెల్పి, సమస్తవిజ్ఞతతి తద్వృద్ధింగనుంగొన్న తా
వలయున్ జేర్చెడి శాస్త్రమానరుస దివ్యజ్ఞానశక్త్యాఖ్యగా,
లలిఁ గావించునొ మందునిన్ శఠుని బేలన్ జేయునో, యెంచుమా!

కం॥ ఇటు శాస్త్రమ్ముల నెన్నియొ
స్ఫుటమగు నర్థాళిఁ గొనని చోటులు కల వా
దట వ్యాఖ్యపల్పఁదగు నవి
పటు శాంతియొసంగునట్టి భాసుర వేళన్.” 60

మ॥ అని యీరీతిని లీలఁ దానడుగు ప్రశ్నానీకమున్ దూలనే
సిన చాతుర్యముఁ గాంచి తానిఁక ను బ్రశ్నింపన్ మదిన్ గోర కా
ఘనవేణీజిత బంభరప్రకర ప్రోక్తంబైన యుక్తుల్ మనం
బున యోచించుచునున్నదో యనఁగ సంపూర్ణంబుగా మౌనయై.

ఉ॥ ఏమియమేయ నిర్మలసమిద్ధమహాసంప్లుతంపు వాక్కు లా
కోమలదృష్టి, విప్పగుచు గోటిగు వక్షము దీర్ఘబాహువుల్
సోమునినోము మోమును వసుంధరనేలు దృగంచలంబు లా
కామునిఁ గాంచి యేయువిద కాంచదు చంచలభావ మాత్మలోన్!

వ॥ అసమానంబగు నోర్పుం దీర్పు, వికసితంబగు మోముఁ బెన్నెమ్మి, తే
జస్సు, సౌభాగ్య సులక్షణంబులును, జనానందప్రదపవిత్రకీర్తనం
బు, సహసంబగు నక్రియదమ్మయును, నింపుల్గులుకు పలుకులఁ గనఁగ
బసమై మెప్పులకింపఁ నాని తిలకింపంజొచ్చె ముగ్ధాత్మయై 63

క॥ కొన్నిఁ దినములటు కన్నులఁ
గన్నులకోర్కెల్లఁ దీరఁగా నాఘనునిఁ గా
నన్నగఁ బని సిమాసములఁ
య్యన్నులమిన్న యవుఁ గడింది యనిమిషదృష్టిన్. 64

సీ॥ ఈ మోహనాకార కోమలరూపంబు
చెప్పఁగాఁ జూడంగఁ జాలు సద్గరిమ
ఈ వాక్చతుర వాక్యభాషామృతముఁ గ్రోలి
భూరి సుఖంబందు పుణ్యమహిమ
ఈ జితకుసుమాస్త్ర పూజితబాహువు వ
ల్లరులలో నిరుకు వాల్లభ్యలీల
ఈ కృపాకరనేత్ర వక్షోపరిద్దెపైఁ
గ్రీడింపఁజాలు నదృష్టరేఖ

గీ॥ ఈ సుశీలమందహాసు హాసేందురుచుల
నోలలాసి మెఱయుచు మురిసెడు పరమపదముఁ
బొందిన జన్మసాఫల్యంబునంద నెట్టి
పంకజాతాక్షి పుణ్యంబు పండెనో కా! 65

చం॥ అని యిటు లోఁదలంచి తన స్వాంతమునం దలి మోహ మించుకై
నను వెలిసేయక కామహిత నవ్యవిలాస వివాదచాతురీ
ఘన మహిమా ప్రమోహితగఁ గన్పడి యొప్పుగ సౌమ్యవృత్తిఁ దీ
యని పలుకుల్ ఘటిల్లఁ బనరాగమ సాధన మాట కిట్లనున్. 66

ఉ॥ "ఈనిగమాంతమార్గమున నింతమహత్తర వాగతిశయం
చే నరుఁడున్ నరత్వము మహిన్ నిలుపన్ మఱి దీనిఁ బూనఁగాఁ
గాని తరంబుకాదనియుఁగాంచితి నేను మదీయభర్తృగే
హానికిఁబోక దీక్షఁ దనువంతయు దీని వశంబు చేసితిన్. 67

కం॥ ఒజ్జగఁదలంచుచు విప
శ్రీజనములు పొగడనెగడు శ్రీపతిశాస్త్రిన్
మజ్జనకుఁగ నెఱుఁగుమతని
వజ్జనె యద్వైతశాస్త్రపద్ధతిఁ గంటిన్. 68

కం॥ ననుఁగూడ మీరలిచ్చట
వనితాలోకంబులోనఁ బ్రాభవముగనే
వినియుందురు, రమణామ యని
యనుచుందురు నన్ను లోకులనఘచరిత్రా! 69

చం॥ అనయము వచ్చుచుండెద మహత్తరశాస్త్రలసద్రహస్యశో
భనతర బోధనైక పరభాస్వరమైన త్వదీయవాక్సుధన్
దనివినిఁబొంది సంశయవినాశనముం బొనరించుమేటి శ్రో
త్రిని, కరుణార్ద్రదృష్టి నెటఁగించుచునుండుఁడు, పోయివచ్చెదన్"

చం॥ అని తనలోని యాతమకమంతయుఁదీరఁగ నొక్కసారి యా
తని కరచాలనంబుమునసిన్గొని యప్పటికెంతొ ధన్యనై
తినని మోసొంగి, పొంగుతమితీఱఁగ నాతనిఁజూచి మాత్మ నా
తని పటమింత దిద్దుకొని, తద్దయుసుద్దులఁబల్కి యేగినన్.

ఉ॥ తాను సమస్తవిద్యలనుఁ దద్దయునేర్చి ప్రియాళినెల్ల మెం
తేని నిలంగఁజేయుచు సమిద్ధగతిన్ బతిపుత్త్రులం గడుఁ
మానితలీలలన్ మెలఁగుమాదిరినుంచి జగత్ప్రమోద సం
ధానముఁగూర్చునా విదుషి తద్గతిఁ బల్లటఁగూర్చి యొంచుచున్

కం॥ నిచ్చలుఁ విడి యచ్చుపడగ
నచ్చెలుపవచించు ముచ్చనచ్చెదవుగ నా
సచ్చరితుఁడుకని ముచ్చట
హెచ్చు పరస్పరవిరుద్ధమెసఁగుట గనుచున్. 73

కం॥ మఱియొక తెఱఁగెఱిఁగ తనున్
దఱిసినఁట దోఱలు నెఱసుఁదరఁశకి నెఱుగం
బఱచుచు సరియగు తెరువునఁ
దెరవనువరలంగఁ జేయ ధీనిధి తలఁచెన్. 74

మ॥ చదువుల్ నేర్చుట లోకయాత్ర బయిఁదత్సత్యార్థమార్గాన నిం
పొదవన్ వర్తిలుటొకయాత్ర, నధికారోద్యద్ధనానీకముల్
పొదలంగల్గుటొకయాత్ర నని సంపూర్ణ మార్గంబునన్
మెదలం జేయుట లోకయాత్ర విబుధుల్ మేల్మలనన్ మేదినిన్


—: అ చ ల జి హ్వ :—

ఉ॥ భావభవోపమాంగ! భవభంగ! మహాహావభీను! భోగ్యభా
గ్యావహభవ్యవైభవ! మహాభయభంగ! విహంగవాహ! భా
హావిభవోపమాహిప! మహామహిపూవ్యయవైభవాభ? గో
భూవిభవా! మహీంభవావిభు భూపభయాపహ భూభవావిభూ!76

—: భు జం గ ప్ర యా త ము :—

సురాధీశ సంస్తుత్య శుద్ధోరుకీర్తి!
ఖరాంశు ప్రభాతుల్యకాంతి ప్రపూర్తి!
స్ఫురద్వేదశీర్ష ప్రబోధానువర్తి!
మరుత్పుత్రహృత్పద్మ మార్తాండమూర్తి! 77

ఇది శ్రీరామానుకంపాకటాక్ష లబ్ధకవితాధారేయ కౌండిన్యగోత్ర
పవిత్ర ముత్యవంశ పయఃపారావారరాకా సుధానిలయ కామే
శ్వరాంబా సూర్యనారాయణార్యతనయ విబుధ
విధేయ శ్రీ సుబ్బరాయప్రణీత. "విదుషి"
కావ్యమందలి ద్వితీయప్రకరణము
సమాప్తము.



శ్రీ

విదుషి

తృతీయ ప్రకరణము.

కం॥ శ్రీమద్విబుధుల భూషణ!
భూమీజా విమలహృదయపుట తోషణ! స
ద్ధీమన్నుత మృదుభాషణ!
శ్యామలరుచిధామ! రామ! సామస్తోమా! 1

మ॥ "కడుఁ గుక్షింభరులై పశుత్వమున మోహంబైన యీశాదులన్
బడి దుర్వర్తనమందొకళ్ళొకరి నల్పంబైననున్ దీసిపో
కిడుమల్ చెందుటె మానవత్వముగ నెంతేఁ జాక చక్రంబుగా
నుడువన్ సిగ్గిలరేల లోకులకడున్ బుంఖానుపుంఖంబుగన్! 2

శా॥ వేదాంతింగనుఁగొన్న నెత్తిగ, మహావిద్వత్సునాఖ్యాతి నమా
ఖ్యాదేశాదులుగాఁగ, దాంతిసనవశ్యంబంచునున్, భైనభ
క్త్యాదుల్ మోటుతనంబుగాఁ, గపటమత్యంతప్రభావం, బస
త్యాదుల్ సేవ్యగుణాళిగాఁదలఁతురేలా సర్వకర్మంబులన్? 3

కం॥ సుగుణంబులుఁ గుగుణంబులు
నగణితకాలంబునుండి యన్యోన్య జిగీ
షఁ గభస్తిమదబ్దములటు
నెగడెడు నొండొంటినుంచి నిరతము జగతిన్. 4

మ॥ అయినన్ సూక్ష్మమతిన్ దలంచు నెడ నీయన్యాయమార్గాళి యెం
తయినన్ బ్రాహ్మణఘాత్యమట్లు తొలి దృశ్యంబౌటయే కాని సుం
తయినన్ సేవ్యము దెప్పుకాదని చరిత్రాంశకముల్ తెల్పు, నే
మయినన్ మానరు కాని మానసములు సద్యఃప్రాప్తిలుబ్ధాత్ములై! 5

శా॥ ఏసీ వేపశిరఃప్రబోధిత పథంబెంతేని స్వాంతంబునం,
దూనన్ గోరుటఁగాదె మానవకుఁ డత్యుగ్రప్రథాపూర్ణుఁడై
తా నాకీగతి మూకమస్కరసి నుత్సాహంబుఁ గావింప నే
దీనత్వంబునఁ బుట్టిసింటఁబడి యార్తిన్ దాస్యముం జేయుటల్! 6

శా॥ ఏకార్యంబును నన్యమై వెలయు నెన్నే హేతువుల్ కూడినన్
గాకాలల్ మృషయన్నవార్త మఱువంగాఁగాదె తాఁ జేయు నా
యాకార్యాళికిఁ దాను కర్తగ మహాహంకారముల్ పూనుటల్
పైకొన్నట్టి సుఖాసుఖాళికితరున్ భావించుటల్ కర్తకే! 7

మ॥ ఇది లోఁగన్న నరుండు తానిఁక నుఁ గర్తృత్వంబు నూనండు, నె
మ్మది నన్యంబనుఁ గర్తఁగాఁ దలఁచి దౌర్మార్గ్యంబు సేయండు, కాం
చు దయాశౌచ సమత్వదృష్టి నతి విజ్ఞుండై సమస్తంబుఁ బ్రే
మదనేన్, బొందు జగంబునుండి యది యెమ్మర్యాదఁ దాఁగ్రమ్మరన్

కం॥ ఈ కాననవాసమునకు
నీ కతిన పరిస్థితులకు నీ మూకతతి
ప్రాకట సేవకు నొకసని
ఏకరణిని గారణముగ నెన్నంగనగున్? 9

ఉ॥ ఈమహానీయుఁ డేకతిన నిస్థితినుండెనొకాని, రమ్యతన్
గాముఁ, గళాళిసోము, సుగుణంబులరాము, బలానభీముఁ, దే
జోమహిమన్న భోమణిని సూక్ష్మముఁగా గెలువంగనౌ కళా
రాముఁడు, ఘూఁగయించనఁదరంబగునొక్కొ యెవండుఁగాంచినన్!

క॥ తొలి బధిరం[illegible]డై యుండగ
వలె మూకగ నొటకన్నఁ బరిపాటిగ నీ
యలఘుని దృష్టిని మాత్రము
చలియింపఁగ నెరచెట్టి కబ్బంబైనన్. 11

చ॥ మహిత సుఖాప్తి సాధన సమస్త [illegible], మహా[illegible] శోభనా
వహమగు రమ్య పట్టణ నివాసము వోయి. యమేయ [illegible]
స్నహమృగసంకులంబగు సాంద్ర మహాగహనంబుఁ జేరు[illegible]
దహనము కావకో త్రివిధ తాపములన్ దమయం[illegible]లగన్!" 12

చ॥ అని యిటులోఁ దలంచుచోఁ క యాంబుజపత్త్రవిశాలనేత్రి [illegible]
ట్టు నలగి యంకమందునఁ గడున్ విదురన్ గొనియున్న భర్తనం
కి నిజదృగుత్పలంబుల నఖండముగాఁ బరగించుచున్ మహా
వనిఁ దిలకించుచున్ బరశివుఁ బరికించుచు నిర్వికారతన్॥ 13

క॥ ఒక్కెడ ఝిల్లీరవములు
నొక్కెడ వ్యాఘ్రాది మృగమహోగ్రరవము లిం
కొక్కెడ భీతి హరిణరవ
మొక్కెడ గింగురులు పెట్ట నేగెనయనయున్॥ 14

[illegible]॥ కరిఁ జూచున్ గిరిఁ జూచుఁ గాననమునన్ గన్[illegible] భక్తిని బరా
త్పరుఁ జూచున్ వరిఁ జూచు గన్ [illegible]
గ్రరవంబున్ గను[illegible]
స్వరలీలన్ స్వరలీలఁ గాంచు [illegible] 15

ఉ॥ తీరిచి దిద్దినట్లు భువిఁ దిన్నగ నేర్పడుచున్న [illegible]
దీరునుఁ గాంచ నీ ప్రకృతి తెలుగు రూపము జూచుకోఁగదా
నేరుపుమీర నీధరను నిండు శరచ్ఛశి దర్పణంబుగాఁ
దారచియించెనే ముదమున [illegible] చంద్రికా[illegible]. 16

సీ॥ లేఁతనీడఁగని తుమ్మెద ఘనభీతిఁగొని పాఱు
సతులీలానాయక హరిణాంగనలు
చంద్రికారుచి మేనిచాయలు మెఱయంగ
హరిణాళి నేఁకపింపు మొఱటుపులుల
పులులను వలత్రొక్కి బలమొగ్గియు లయింపఁ
దిలకించు నాగములు కలకలమ్ము
వేటరి పోటరి భాటసూటిగ దాఁటు
గాటంపుఁ జిఱుతకూర్కుల దళంబుఁ
గనుచుఁ దశరథ నీశ్వరు కరుణవడలి
కలఁ కొలఁదిని దన మనంబునందు సుఖసు
షుప్తి కేమియు భంగంబు సోఁకనీక
పైట చెఱఁగున విసరుచుఁ బద్మగంధ. 17

కం॥ ప్రకృతిని గాంచిఁ గొలఁదినిఁ
బ్రకృతివిశేషముల మొఱఁగి ప్రభ సెస జనుఁ, దా
బ్రకృతినిఁ గాంచిన కొలఁదిని
బ్రకృతీశ్వరుమహిమ మఱఁగి పరిభఁగొనడన్! 18

ఆ॥ గుండెలనియునట్టి క్రూరసత్త్వగణంబు
అనువులెగయు భయనమ్మెదవృత్తి
మెలఁగఁగాంచి ధృతియుఁ బొసఁగ సెడగా మె
యిత్తె పూర్వపుణ్యమెట్టిదొక్కొ! 19

చ॥ పడగలవిప్పి వెన్నెలల బోఁగు నాఁటెడు చిల్వ లవ్వియే
పడగ లసత్కలాపములనాడెడు కేకిగణంబు, వింతచా
ప్పుడఁగలనిస్వనంబులను బాడెడు సద్ద్విజపాళి వాని సా
పడఁగల వాంఛలన్ మెఱఁగుఁ పావ ఖగంబులనామెగాంచుచున్

కం॥ ఈరీతిగ నారీమణి
ఘోరాటవిహారిమృగవితంతతి ఘనసం
చారంబుల తీరులఁగను
చారసనోక వింతగ్రశ్య మతిమారమునన్. 21

చం॥ అతి బలశాలియౌనొక్కఁడు జయంత సమానసుసాహసశౌర్య రా
జితుఁడొక బబ్బురంపుఁ బులి చిత్రముగాఁ బయిఁబడ్డ దానితోఁ
జతురత ఖడ్గపాణియయి చక్కటిపోరొనరించుచోఁ దద
ద్భుత సమయోచితక్రియల మోహనశక్తి నిగాంచి వింతగన్. 22

కం॥ వెనుదివియని పౌరుషమున
ఘనుఁడలఁడును బులియునొక్కసి కడు భయదముగాఁ
బెనఁగుచు నొకరొకరికిఁ ద
గ్గని చలమునఁ దాఁకికొనుచుఁ గడు జయకాంక్షన్. 23

కం॥ పొంచుచు నెదురొగ్గుచు లం
ఘించుచు ధృతివిడువకొనుచుఁ గేరుచుఁ గడు ద
ట్టించుచు గర్జించుచు నొ
ప్పించుచు నిటులొకరినొకరు పెనగుచు ఘనతన్. 24

శా॥ హాహారావహారిగఁబోరు నాతఁడసి నత్యుగ్ర సింహాస్యమా నాతఁడా
ఘోరవ్యాఘ్రముఁ హస్తఖడ్గహతిచేఁ ఘూర్ణిల్ల జేయంగ రెం
డై రాజిల్లెర వాలమూర్ధ్వంబడ నుద్యత్క్రోధ తామ్రాక్షుఁడై
గారింపంజనె ముష్టిఘాతములఁ జొక్కంబైన ధైర్యంబునన్. 25

ఆ॥వె॥ మిగుల నొగిలియుఁబగ నెగఁబ్రాకెడు మృగంబు
నలసి చలము విడని యలఘుబలునిఁ
గాంచి యబల సబలగామోదనోనాఁగ
నవశయగుచుఁ గదలె నచటినుండి. 26

ఉ॥ దీపముతో సమానముగ తేటనమందెడు పాలకల్లిసోం
డాపె కరంబునంగొని మహారయమూని బలమున్ దలిర్పఁగా
నాపులిపోయి వర్తిలెడు ప్రాంతముఁజేరి కరస్థదీప ము
ట్టై పులిమోముపై విసరి వేపుఁదొరంగి మొకంబుసాఱఁగన్. 27

ఉ॥ దేవునిఁబోలి యవ్వఁపుఁబ్రదేశముఁ గాలము గుర్తెఱింగి తన్
గావఁగనోపి నిల్చిన యనన్య సమస్త్వక భాస్వరూప రే
ఖావిలసద్విలాసినిఁగాంచె నతండు మహాద్భుతాత్ముఁడై
రేవెలుగున్ హసించి వని రేఖ వెలుంగఁగఁజేయు మానినిన్. 28

సీ॥ కమలమ్ములహసించి కమలవైరినిమించు
కమనీయ వికచవక్త్రంబుతోడ
లలితలతను మీఱి సులతాంతమును గేరు
రమ్య కోమల శరీరంబుతోడ
రిక్కలఁగడునెంచి దిక్కరాయునినొంచు
నతులితరుచిర నఖాళితోడ
వనలక్ష్మిగికురించి వరలక్ష్మి నుపమించు
భవ్య దివ్యస్వరూపంబుతోడ

గీ॥ నయభయానందకర దర్శనంబుతోడ
మూర్తిఁగొన్న సర్వోద్గుణపుంజమనఁగఁ
గనుల నాత్మతేజము బిట్టుఁగడలుకొనఁగ
మ్రోలఁగనుఁగొనె మోహనమూర్తి నతఁడు. 29

ఉ॥ కాంచి నమస్కరించి యిటు కాననమధ్యమునందు నొంటిమై
సంచరియింప హేతువుదు సారసనేత్రి చరిత్రమున్ సతీ
ప్రాంచితనామమందు వెలయంబడు వర్ణవతంసముల్ విచా
రించిన సూక్ష్మరీతిని జరిత్రము నామె వచింప నాతఁడున్. 30

ఆ॥ అనతిదూరమందు నశ్వత్థవృక్షాన నిద్ర
నుండి లేచి కూరుచుండి దిశలఁ
గలయఁజూచుచున్న యలఘుస్వరూపుఁ
ముని సమానరూపుఁగని యతండు. 31

ఉ॥ చేరలఁగొల్వనోకనులుఁ, జెన్నసలారు స్వరూప, సద్భ్రమున్
గేరు మొగంబుఁ, జిక్కఁబసజిగిగల గడ్డము, పీనవక్షమున్
దీరగు కన్బొమల్, విమలదృష్టియు జానులఁ జేరు హస్తముల్
ధీరుని లక్షణావళుల దీప్తి వహించెను వానిఁ గాంచినన్. 32

ఆ॥ అతుల రూపసద్గుణాఢ్యుఁడౌ నలఘుని
మూకుగానొవద్ద మొరటువిధిని
చాలఁదలఁచి, భక్తిజటికి సాష్టాంగ ప్ర
ణామ మాచరించి సేనుమలర. 33

గీ॥ స్ఫారవీక్షణముల సటువటుఁజూపి "సర్వ
మంగళాని భవంతు" నా మహితకీర్తి
నాతఁడాశీర్వచనమీయ, నయ్యెరువురు
మూకు మాటాడుటనుగాంచి మిగులగుచు. 34

కం॥ ఆ యద్భుతసంఘటనము
నాయిరువురి కమితకీర్తి నచ్చెరువిడ దు
ర్జ్ఞేయంబైన రహస్యము
నాయనఘు వచింపఁగోర నాఘనుఁడంతన్.

చ॥ ఇరువురఁగూరుచుండుఁడని యెంతయు నాదరబుద్ధిఁ బల్కి సు
స్థిరమతియై పఠించబడిగ దేనినొకాని స్మరించుకొంచు భా
సుర మృదుధీర భాషణము చొప్పడ మౌని వచింపఁజొచ్చె న
చ్చరితము నొందు కౌతుకమెసంగఁగ వారువినంగ నిర్భరన్. 36

చ॥ "కలఁడొక భూసురాత్మజుఁ డెఱింగియుఁ గానఁడు గుణవ్రతో
జ్జ్వలుసుమతి శ్రీధానుఁడు, పవిత్రచరిత్రుఁ డనన్యసిద్ధితో
ఖల ఘనకీర్తిపాత్ర, పురికిఁ జనుదెంచు సుకంఠనాదుఁ డై
బలజనవిత్త భూపహితుఁ డన దేమునఁ జేసి ప్రస్తుతిన్.   37

శా॥ గారాబంబునఁ బెంపఁగాఁబడుచుఁ గర్వాంధుఁడై సర్వంబు వీ
స్ఫారప్రాభవ విస్తరంబు బలవిద్యావ్యాప్తిగర్వంబు నా
నా రాజద్విజబాలుఁ డాలమున నన్యాయాల వాఁ డుండు
దారిం బోవను బిల్చి మ్మ్యాన మున్ను సంస్తుతి మాన్పక   38

సీ॥ రూపవంతులఁ బిల్చి రూపంబునుం జూచి
రూపహీనులఁ జేసి రోసికొనుము
బలవంతులను బిల్చి బలమునుఁ గనుపించి
బిట్టవమానించి వెడలనడఁచుఁ
బండితులను బిల్చి వాదించి రోదించి
దుష్టనామములిచ్చి త్రోసిపుచ్చు
ధనవంతులను బిల్చి నగపరితులనొంచి
తలవంపుగలిగించి తరలఁబంపు
నాఢ్యులైనట్టి వారి నీ ట్లయుంతచేయు
చుండ సాధారణజనాళి సూరకున్న
యజ్ఞుఁ డెందఱు కపకారియగుట్రిగాని
చదువు చదువుట మొదలె కష్టాలఁగూర్చు!   39

చ॥ తెరువరులన్ బథంబునఁ దిన్నగవర్తిలనీక పిల్చి కొం
దఱు శిఖతీసి కొందఱుఁ బదంపడి మీసముఁదీసి కొందఱున్
బిరుదులనూడఁదీసియు ననేకవిధంబులఁ జిన్నపుచ్చి చె
చ్చెర వెతనవ్వు నవ్వ ఖలచేష్టలమించుచునుండు వారలున్.   40

కం॥ కలవారియింటి గారా
ములబిడ్డఁడుగాన వాని పోడుములకు సం
తలుమాటుసేయకా
చెయ్యులనాతని జనకునొద్దఁ బూర్తిఁ దెలుపుచున్. 41

శా॥ శ్రీమంతుండు బలాఢ్యుఁడున్ ఘనవచఃశ్రీమంతుఁడున్ సర్వవే
దామూలాగ్రగతాద్భుతప్రియకథావ్యాఖ్యానచాతుర్య స
ద్ధీమంతుండు సమస్తపౌరనుతసచ్ఛీలుండునై వాతనిన్
సామాన్యుంబలె పోకులిందునఁ దిరస్కారంబుఁ గావింపఁడే! 42

కం॥ ధీరత్వంబెసఁగుట ధీ
ప్రేరణమునుఁ గలిగియుంటఁ బిలువఁగఁ జని రా
యూరను సార్థకమగునటు
పేరిమిఁదగ ధీరశర్మ పేరునఁ బుత్రున్. 43

చం॥ సుతుఁడె జనింపకున్న యెడఁ జొప్పడు దుఃఖము వార్యమౌచుఁ, ద
త్సుతుఁడు వివేకికానియెడ శోకమనంతమెయౌచుమించు, సిం
కతఁ డతికండితుండయి మదాతిశయమ్మునఁ గ్రోలుసీసి త
త్పితకుఁ బ్రియంబమంతటికి వేగఁగుకంటకుఁడే యగుంగదా! 44

చ॥ తపములు దానముల్ క్రియలుఁ దద్దయు మందులు దీర్ఘయాత్రలున్
జపములు నెన్నొ చేసి తుది సంగవిహీనుడు జ్ఞానియైన యో
గపురుషు దీవనంబడసి కాంచిన సత్సుతుఁడట్లు మారుటన్
దపనవమానమున్ గొని యతండు వెలిన్ మెలఁగన్ దలంకెడిన్

మ॥ గిరియంత్రై తగు మద్యరాశి నొక యగ్నిజ్వాలమాయించు న
ట్లరిషడ్వర్గమటంచుఁ బేర్వడిన కామాద్యుగ్రదోషాళి నె
వ్వరికొండుండినఁజాలు నన్యసుగుణవ్రాతంబుఁ బోఁద్రోలుచున్
వళులన్ మేటిగఁదానె వాని నిరయావాసుండుగాఁ జేయుచున్ 46

మ॥ ఇటులం బెక్కుకుమారు లెస్సలకు నంతే లోకసంచారంబిడి న
త్పటు మాహాత్మ్యంబును మహాన్మశక్తి యెనంగౌనంబుగా వన్నెకు నా
ఘటనాశ్రాంతులయందు మాత్రిమౌ గొనసంగంబాలు నంతాది యా
వటువుల్ దక్షసుతుండు సేరి ప్రియభావంబొప్పఁగ బల్కెనన్. 47

క॥ నీకసి నాకారవిజిత
మారుసి ఘనవేదశాస్త్ర మహితవిచార
స్ఫారుసి మదగంభీరుసి
శూరవిహారుం గుమారుఁ గూరిమిఁ గనుచున్ 48

మ॥ 'తొలిఁదానే మహనీయ సత్త్వవశుఁ బ్రాకృత్యాభిమానిన్ గ్రహిం
గలిగెన్ దత్పురుషుండు త్రికాలపదునాకారస్యా సంప్రాప్త సి
స్థుల నీశోభితు నాశ్యస్య నాదివిత వేద్యున్ సురాంకృత్యమ్మానదా
త్రిలకున్ గన్నసనత్త్వ ముక్కఁపరిఁ బ్రిభిన్ రమ్మటం' చాడినన్. 49

చ॥ 'యతిని సినున్ జగంబును మహాత్మగశక్తి సృజించినట్టి యు
న్నతుఁడొ నను న్సృజించె నని నమ్మక నేనొక యోగిచేతఁ గ
ల్గితి నని నీవె పల్కుటన గించుచునుణా! మాత్రుఁడెట్టి మిన్నయు
దితరుల కన్నమిన్న? వచియింపుము! వచ్చి యిటుండు వానిసన్' 50

చ॥ అని సముదంబునన్ బలుక నప్పలుకుల్ విని బిట్టుఁ గూడి యే
మనుటకునైన నూరకొననైనను లేక యతీంద్రుఁ ప్రాద
గ్నతమునఁగాసి నెమ్మనము శాంతిగొనన్ జనదంము నెంది యా
యన కడ కేగి భక్తిమెయి నంజలిచేసి వచింపనంతయున్' 51

ఆవె॥ భూతభావి విషయములు సర్వమునుఁ దాను
యోగదృష్టిఁగాంచి యోగివరుఁడు
పుడమి వేల్పుఁ గాంచి పూర్ణకృపాపూర
మృదుగభీర భాష బిడ్డలనియె. 52

క॥ 'చదివినచదువుల మొదలొ
చదువులలో సారమిచటఁ జదువఁగఁబడెఁ దా
నదువరియగునెడ రాఁదగుఁ
జదివిన చదువులకు మేము సంతోషింపన్!' 53

కం॥ ఉద్విగ్నత లేకుండఁగఁ
దద్వాక్యంబులనె యచటఁ దనయుని తోఁడన్
దద్విప్రవరుఁడు దెలుపఁగ
విశ్వజ్ఞయమాత్మఁగోర వెడలె నతండున్. 54

చం॥ వెడలి నమస్కరింపకొక పీఠమునందునఁ గూరుచుండి, మొ
క్కుడు నయరీతి బాదములకున్ దలసోఁకగ మ్రొక్కి తండ్రియున్
గడఁగి పరేశ్వరార్పణము గావుత మంచను యోగిఁగాంచి, య
వ్వడువుఁబల్కు, యోగివరుపల్కులకున్ వెడనవ్వు నవ్వుచున్

కం॥ 'దీవింప మీరనర్హులొ!
యీ విశ్వశుభంబుఁగోర నీహాపాదమదొ!
దేవుఁడు నతులను దనకై
ప్రోవిడుమని జేవులాడఁ బూనితిరో యిటుల్!' 56

ఉ॥ ఇట్టులనేక రీతులఁగ హేళనసేయుచుఁ బల్కుచున్న యా
దిట్టను వాని మోహనసుదృష్టులచేఁ గమనీయవాక్కుచేఁ
జెట్టలనెట్టి యెట్టి జగజెట్టిపనైన మహాత్ముఁజేయనై
నట్టి స్వకీయమైన మృదుహార్దవాక్తతిచేత నోంచుచున్. 57

గీ॥ విద్యలను మేటియౌ నాత్మవిద్యయందు
నూహకందఁగరాని యుత్కృత్తమంపు
విషయమర్మంబులనుఁ దాను విపులపఱచి
మూకగాఁజేసె నావిప్రపుత్త్రివగుని. 58

శా॥ శ్రేష్ఠప్రక్రియ నిష్టగోష్టిఁదగు పేర్మిన్ శాస్త్రవాదంబులన్
శిష్టాచారవిచారముల్ సలిపి వాసింగన్న వేదాంతపున్
గ్లిష్టప్రశ్నలఁ గొంతసేపు సమయక్షేపంబుఁగావింప వి
స్పష్టంబయ్యె ధరామరాత్మజుని భావప్రాభవంబంతయున్. 58

చ॥ 'నిజఘనవిక్రమక్రమవినిర్జిత సర్వజగత్ప్రకాండుఁడై
యజముఖదేవరాజి వినుతాద్భుత సంపదమేయుఁడై సమ
స్తజగదధీశుఁడైన జనసత్వసమేతుఁడు హేమకాశ్యప
ద్విజమణి కేని కోరినవిధి న్నొసఁగెనె! నీవు తెల్పవే? 59

శా॥ కావింపంబడు సర్వకృత్యములలోఁ గర్తృత్వభోక్తృత్వముల్
భావింపంబడకుండ నన్నిటిని సర్వస్రష్టయందుంచి త
త్సేవన్ నిస్తులసౌఖ్యమందుట విపశ్చిన్మార్గమై యుండుటన్
గావింపంబడె నీశ్వరార్పణముగాఁగన్ దత్ప్రణామంబిటుల్' 60

కం॥ తద్రీతి నెన్నొ వాదము
లుద్రిక్తుఁడుకాక సలిపి యురుగర్వితు నే
తద్రాజిత విద్వద్వరు
భద్రతలోఁగొనియె మాని పండితుఁడగుటన్. 61

శా॥ పూర్ణప్రజ్ఞను నెందుఁ బొందకిశరంపున్ విద్యలందెంత సం
పూర్ణుండైన నపూర్ణుఁడౌనొ, నరుఁడీ భూమండలస్థంబెయై
వర్ణింపంబడు విద్యకంతమునసే వైదుష్యమాతంథమాఁ
బూర్ణంబైన తదాత్మ విద్యఁగను భవ్యుల్ పూర్ణులైయుండరే! 62

మ॥ అసమగ్రంబు నసౌఖ్యదంబును ననిత్యంబున్ జిగీషామలీ
మసమాయుర్వ్యయకారణంబును నసంభావ్యంబునౌ విద్యలం
దసమానప్రతిభన్ వహించు నరుఁ డత్యంతంబు గర్వించు, సం
తసముంగూర్చు నదాత్మవిద్యగల మర్త్యశ్రేణి గర్వించునే? 63

మ॥ ఘనుఁడా విప్రకుమారుఁడా మునుని వాత్సల్య[illegible] స
ద్వినయంబొప్ప నమస్కరించి, కను సంప్రీతిన్ సమీపించి, యెం
దును సందేహము లేని నిత్యసుఖమున్ దుర్గంబుగాఁ బొందఁ జా
లు నుపాయంబును దెల్పవే నతఁడాలోచించి శాంతాత్ముఁడై!

కం॥ మునివరుఁడును దనమనమున
ఘనమగు మోదంబుఁ జెంది గౌరవమున నా
తనిఁ జేరఁ జీరి శిరమును
దన కరముల నిమురుచు దయ[illegible] బల్కెన్. 65

కం॥ 'ఎంకయిదు వేళ్ళఁ గలుపుచు
నింపుగ [illegible] మునుచు నెమ్మి నిలిపి ని
దండంబనఁగ దశేంద్రియ
మండలిత మనమును మహిత[illegible] తలఁచుచుఁ గన్! 66

ఉ॥ నీదుమనంబు పైనిఁక ను నీ ధ్వకారము సుంత యుంచ జే
నాదర మొప్పఁ జెప్పినటులంతయుఁ జేయుచుండిన[illegible] మ
ర్యాద నధిక తింపక తిరంబుగ నిత్యదవేళ భూరి సౌ
ఖ్యోదయమౌను వంశమునకు న్యక్కసీకు నా, బుగ్గిత్మసూ!' 67

వ॥ అని దుర్జ్ఞేయములైన యోగనిమగ్నానిత మార్గంబుల నా
తని కెన్న విశదీకరించి ఘనమంత్రంబొండు బోధించి యా
సిని మానంబు తితిక్షుగ్రహము సందీపించ సాఫల్య[illegible]
టిని దీక్షన్బొందేశ వాసిగ నిష్ఠింపఁగ వాక్రుచ్చెన్. 68

కం॥ ఆక్షణముననె యాతఁడు
శిక్షితుఁడై మౌనిరాజ శేఖరునొద్దన్
దీక్షను గొని దక్షుండై
యక్షీణశమంబుతోఁ బ్రయాణము సల్పెన్. 69

ఉ॥ పెద్దల దల్లిదండ్రులను విప్రులకున్ దలవాల్చి మిత్రులన్
ముద్దుల మందహాసములఁ బోవ ననుజ్ఞలఁ బొంది భూసులన్
దద్ద నవాల్యవస్త్రములఁ ద్యాగమొనర్చి విరాగుఁడై యిఁకే
సుద్దులఁ బల్కమాని చనఁజొచ్చె నతండు విదేశయాత్రకున్. 71

కం॥ ఎన్నోవ్రతములు ఫలముగఁ
గన్న తదీయైకసుతుఁడు కడు దూరగుఁడై
యెన్నఁడు మగుడునొ తెలియమి
విన్నదనముతోఁ వ వాని పితరులు నిలవన్. 72

శా॥ నానాదేశములందుఁ గ్రిమ్మరుచు నంతన్ భక్తినొఁ దద్యతీం
ద్రాన్వితంబగు మంత్రముక్తిగతిఁ జేయన్ భంగమెభ్భంగినిన్
రానీకుండఁ దదేకదీక్ష నతిఘోరంబౌ తపమ్మానిగ్రహా
ధ్యానాదుల్వెలలంగ నేటుల యాత్రల్ జేయు కాలంబునన్.73

ఉ॥ "ఒక్కొకచోట యోగివరుఁడుత్తముఁడంచు భజించి, రొక్కచో
నక్కజమంద దేవునటు లద్భుతపూజలొనర్చి, రొక్కచో
మిక్కుటమైన దోషినని మేకొని శిక్షణఁ జేసి, రింతయే
నొక్కటబీరువోసి ధృతినూని గురూత్తము నానవిల్చితిన్. 74

శా॥ చారుండంచు నొకంట, నింకొకతఱిన్ జారుండటం, చొక్కటన్
జోరుండంచును మూగయంచు శఠుఁడంచున్ మత్తుఁడున్మత్తుఁడా
చారభ్రష్టుఁడటంచు నిట్టులు బహుస్థానంబులన్నారు అ
ట్టారోపించుచుఁ దిట్టి కొట్టి రపహాస్యంబాడి రెంతేనియున్. 75

శా॥ ఆనాఁడష్టగపాకఖేట దశనాకారంభమైయుండెనో!
తానా కష్టపరంపరన్నడిగ మద్గర్వమ్ము సర్వమ్ము న
వ్వాస్తనంచుఁ యతిరాజు నాకిడెనొ! కర్మానీతమైయుండెనో!
సేనావర్గములందుఁ బొండిన వెతన్ దెల్పంగ శక్యంబొకో! 76

క॥ కష్టములు నిష్ఠురంబులు
నిష్టసుఖంబులును నిచ్చ నేచుచుఁ జను నా
దుష్టతమోదివసంబుల
శ్రేష్ఠాచార్యాజ్ఞ దీపశిఖగా నుంటిన్! 77

చ॥ అవిరళ కష్టనిష్ఠురతలన్ మహోన్నతసౌఖ్యజాలముల్
చివరకు నీసుగాత్రినిటు చేకొను భాగ్యము నాకుఁ గల్గెఁ గా
ని విమలమానసంగమతిఁ జలనంబొకదాన లేక సు
నివరుఁడు తెల్పినట్టి పని నేటికిఁ బూర్ణముఁ జేయఁజాలితిన్. 78

ఉ॥ మూగగ మోటుమానిసిగ మూర్ఖునిగా మతిహీనుగా జగ
గ్గాఁగను నప్రయోజకునిగా నను నెల్లరు నెంచుచున్న దు
ర్యోగమునందు నీయబల యుత్తమలక్షణయౌచు నెందు నే
నే గతియంచు సేవనను నెంతయుఁ దేర్చెఁ బతివ్రతాత్మయై. 79

ఉ॥ దీపిత మౌనిశేఖరు విధిన్ మఱిఁగొంచు మదీయమౌన దీ
క్షాపరిపూర్తి నాపురినిఁ గ్రాలఁగఁ జేయఁగ నిచ్చలేక నే
మాఁపటివేళ నొంటి జనుమార్గముఁ దాఁగని పట్టి యీమె న
న్నోపిక వెంబడించె స్వసుఖోన్నతిఁ వీడి వనమ్ములోనికిన్" 80

గీ॥ ఇటులు దన చరిత్రమునెల్ల దెలుపఁ జేసి యద్భుతంబుగఁ
దమ్ము మోదాబ్ధిఁ దేల్చి
నిజ మనఃకాంతు కలుకులనెమ్మి వినుచు
నెంచె నిర్భంగిఁ దన్వంగి యెడఁదఁ బొంగి. 81

మ॥ "అలఘుధ్యాన సమన్వితుండనని యేకాగ్రత్వ మెబ్భంగిదో
చలనంబున్ గలిగింపఁజాలదిల నీమన్నాత్రిమే నెట్టి యు
జ్జ్వలశబ్దంబయినన్ సుఖంబయినఁ గష్టంబైననున్, బాపురే!
తెలియంజాలక నేఁదలంచితిని బాధిర్యంబుగా దానిఁ న్" 82

క౦॥ వసులో కటి తలఁప నైవము
మాటియొక్కటి తలచునన్న మాట నిజముగా
ధరఁదనదు చరిత సాక్షిగ
వఱలుట కీటికించె గరిత పరిపరిగతులన్ 83

మ॥ అతినూష్ణాంశుగ మూగగాఁదలఁచి చేయంబడ్డ తత్కాంతుఁ డ
ష్టతులోద్వంశ జఁడాఢ్యుఁడున్ బుధుఁడు దివ్యాధ్యాత్మవిద్యావిభూ
షితుఁడున్ సౌమ్యుఁడునోటనెంతో పరమేష్టిన్ భక్తిమైగొల్చె నా
మె,తదాదర్శకయుగ్మము౯గనుట సంప్రీతిన్ గనెన్ మాన్యుఁడున్

గీ॥ స్త్రీ సహజమౌచుఁ జెలువొందు సిగ్గుతగ్గి
కరమాధర్మంబు మదిమాని వరుఁడయుఖన
తినకుఁ బ్రాణదానముఁ జేసి తద్దఁబ్రోచు
నవ్విదుషి విశాలమునంబు నాత్మనెంచి. 85

గీ॥ "స్వపర పరమధర్మముల స్వభావములను,
నెఱిగి వర్తిలు ఘనులైన కృష్ణ భీష్మ
రాము నిదుగుసదుఁంచె నీ రామ ధర్మ
మెంచి ధృతిమీంది నన్ను రక్షించుకట్ల. 86

మ॥ పతిసేవైక పరాయణత్వమున సంభావ్యంబునుంబొంది దు
ర్మతికిన్ దావునోసంగ కెల్లడ స్వధర్మంబందె వర్తించి యా
ద్యతిమై బూర్వపతివ్రతామణులరీతిన్ బాసిలంగల్గి ధీ
రతి ము౯బోలె సతీవతంసము జగత్ప్రఖ్యాతిసి౯ గాంచెడిన్ 87

మ॥ అతుల ప్రాభవమందు విద్యలనుఁ బ్రావిద్యత్సద్గుణాసికమం
డణి సౌమ్యస్తుతవర్తనంబునను, విఖ్యాతి పవిత్రాచార సం
తతి, గంభీరుఁడు ధీరశర్మవిలసన్నామాఢ్యుఁడౌ నీసుధీ
రత ము౯ బోలె సతీవతంసము జగత్ప్రఖ్యాతిని౦ గాంచెడిన్. 88

మ॥ చతురంబౌ మృదుహాస చంద్రికలఁ, జంచద్దైవ దృష్ట్యాళి, ద్రి
ష్టృతతిప్రావృతదుస్తమఃపటలకాజిధ్వంస కోద్యత్ప్రకా
శిత వక్త్రింబునఁ బూర్ణచంద్రుని విలాసంబొప్పఁగామ్రింగి ఘో
రతమున్బోలె సతీవతంసము జగత్ప్రఖ్యాతినిన్ గాంచెడిన్. 89

మ॥ కతలింపుల్, మదధార్తరాష్ట్రగతులున్, గాంగేయకుంభోద్భవ
ప్రిథన్గేరెడి గబ్బిగుబ్బలును, శుంభత్కీర్తి, యాకర్ణ రం
జిత నేత్రాబ్జము, లర్జునద్యుతులవాసిన్ హాసమేపారి భా
రతమున్బోలె సతీవతంసము జగత్ప్రఖ్యాతినిన్ గాంచెడిన్. 90

మ॥ మతధర్మంబులమార్పు సేర్పులమొయింబాలించు నన్యాధికా
రతతిన్ గల్గుచు సంఘరక్షు నృపసంరక్షున్ గడున్బాయు స్త్రీ
తతిఁ బ్రోల్మాలి పతివ్రతాశయముఁ దగ్గించుకొమ్మంట కూ్ర
రత! మున్బోలె పతీవతంసము జగత్ప్రఖ్యాతినిన్ గాంచెడిన్.91

చం॥ పురుషుల నీమహామహులు బోటులలోపల నీ సుశీలయున్
వరగుణులొంచు నన్యులకు భాసురలీలల మార్గదర్శులై
వరలుచురందు నీసుమతి భవ్యగుణాఢ్యజనాళికెల్ల భా
స్వర నిగమాంతమార్గమును వర్తిలి చూపెడుఁ జూవెలీలగన్!92

క॥ ముఖ్యముగా నీయిరువురి
యాఖ్యలు వర్తనములు సరియగుచున్ మిగులన్
విఖ్యాతి కరములగుటను
సఖ్యము నకు వీరుకారె చక్కనివారల్''! 93

క॥ అని వారల సుగుణములకుఁ
దన కటు నిస్తులితమైత్రి దక్కుటకును భ
క్తిని నీశు స్వాంతమందున
వినుతించుచుఁ దన్నుఁగూర్చి వినుపించె నిటుల్. 94

శా॥ ఆపాదించెను [illegible] నాయనమ్మ [illegible] [illegible]
యపప్రస్తన్ గల [illegible] లని తెలిసి [illegible] నామము [illegible] నాశమా [illegible]
ష్టిప్రపత్త్రిని పల్లెఁగోల [illegible] చేరంగన్నైయున్న [illegible]
డా ప్రద్యోతనుగాఁగ దన్నుఁ [illegible] హార్దించి [illegible]

కం॥ ఉద్యద్గుణవారధుల ధ్వా
స్తవ్యశ్రీ ప్రాప్తమగనఁగన్న చతురస్ర [illegible]
ప్రద్యోతను [illegible] సభాచలగు
చోద్యమునకు [illegible] సుమతి మానవేంద్రుఁడ॥ 96

శా॥ ఏమాత్రిగుణ [illegible] [illegible] [illegible]
ధీమంతోల్ [illegible], కనంగి త్రిజగ [illegible] ప్రత్రా [illegible]
[illegible] కాల [illegible], [illegible] నని ? [illegible]
గోమాంగొంటమా చెల్వశేమినద్భుతిగా గొంటన్నహిస్తంబిను!

చ॥ [illegible] దుష్టవధాళిఁ ద్రొక్కుచున్
మతికము [illegible] ద్రోహులు ముంకుఁడన్ గతినొందుఁగాని [illegible]
రతతి [illegible] గనవ్యుఁబ్రికాశమునొందు, దాన ను
[illegible], [illegible] పరిండికై వశిన్॥

చం॥ వరకరుణాలవాల! ఘనవంశితలోల! సురానుకూల! భా
స్కరకులచంద్ర! [illegible] సుకీర్తిసాంద్ర! భా
స్కరతనుజాతమిత్ర! జనసన్నుతిపాత్ర! వినీలగాత్ర! దు
ష్కరరణభీమ! దివ్యగుణసాంద్రదంబుజధామ! రాఘవా! 99

విశ్వదేవి:- భూమిజా హృత్పద్మ ప్రబోధార్కమూర్తి!
శ్రీమత్సానందప్రస్తాయి శీలాగ్రవర్తి!
ధీమత్స్తోమ స్తోమ ప్రతిజ్ఞాప్రపూర్తి!
సామోద్దామాటోప ప్రభిన్నారికీర్తి! 100

—: కందగీతి గర్భ చంపకమాల :—

* వరకరుణాకరా! ప్రథితభావ! రమేశ! శుభస్వరూప! భా
సురచరణాంబుజాశ్రిత విశుభ్రరసోత్తర జీవవార! భా
స్వర వరదాయకా! మహితచాతురితుష్ట సమస్తలోక! దు
స్తరభవహారకా! వరవిదారక! భాస్కరవంశదీపకా! 101

కం॥ వనజాతతుల్యవదనా!
వనగమితోగ్రాఘ వీరవార! శ్రీశజనా
వన కేళీధృత కింకణా!
వననిధి గంభీర ధీరవరనుతచారా! 102

ఇది శ్రీరామాను కంపాకటాక్ష లబ్ధకవితాధారేయ కౌండిన్యగోత్ర పవిత్ర ముత్యవంశ పయఃపారావార రాకా సుధానిలయ కామేశ్వరాంబా సూర్యనారాయణార్య తనయ విబుధవిధేయ శ్రీ సుబ్బరాయ ప్రణీతంబైన విదుసి కావ్యమందలి తృతీయ ప్రకరణము సమాప్తము.

—* గర్భస్థ పద్యములు *—

*1. కం॥ కరుణాకరా! ప్రథితభా । వరమేశ! శుభస్వరూప! భాసుర చరణా!
వరదాయకా! మహిత చా । తురితుష్ట సమస్తలోక! దుస్తరభవహా!

2. కం॥ కరుణాకరా! ప్రథితభా । వరమేశ! శుభస్వరూప! భాసుర చరణా!
చరణాంబుజాశ్రిత విశు । భ్రరసోత్తర జీవవార! భాస్వర వరదా!

3. కం॥ చరణాంబుజాశ్రిత విశు । భ్రరసోత్తరజీవవార భాస్వరవరదా
వరదాయకా మహిత చా । తురితుష్ట సమస్తలోక! దుస్తరభవహా!

4. గీ॥ ప్రథితభావ! రమేశ శుభస్వరూప!
శ్రితవిశుభ్రరసోత్తర జీవవార!
మహిత చాతురితుష్ట సమస్తలోక!
వరవిదారక! భాస్కర వంశదీప!



శ్రీ

విదుషి

చతుర్థ ప్రకరణము.

కం॥ శ్రీమద్రవికులసోమా!
సోమాంకాద్యఖిలదివిజసుస్తుతనామా
నామస్మర్తృజనావన
రామా! రామాభిరామ! ప్రాజ్ఞస్తోమా! 1

క॥ "శ్రీమంతుఁడు పరిపాలిత
గీర్వాణుఁడు నీలమేఘదివ్యఘనవపు
శ్రీమంతుఁడు ధృతిజితహిమ
వంతుఁడునై పరఁగు రాము భక్తి నుతింతున్. 2

ఉ॥ కోరినఁగోరకున్న భటకోటుల వాంఛలనెల్ల లీలఁ జే
కూరుచు సత్కృపాకలిత కోవిద చంద్రుఁడవంచు భక్తిమైన్
జేరి బహుప్రకారములఁజీరి ననున్ దయఁజూడఁగోర వేఁ
జేరవదేల? భూపకులశేఖర! భూమిసుతామనోహరా! 3

సీ॥ కష్టాళిసైచితి ఘనసుఖాసక్తిఁగాదు
సంసారమందలి చపలకొఱకు
సుఖవిరాగతమంటి సూరివద్యనుఁగాదు
సంసారమందలి చపలకొఱకు

ద్వంద్వాళినై పితిఁ జన్మయోనుఁగాదు
సంసారమందలి చవులకొఱకు
ధ్యాన తీవ్రతమంటేఁ నాత్మహతిసేఁగాదు
సంసారమందలి చవులకొఱకు
అనువలక్ష్యమటంచి నాశయాంశిసేఁగాదు
సంసారమందలి చవులకొఱకు

ఐహికాముష్మికాధ్యాత్మ కామితసుఖ
కీలకజ్ఞగుణములె కల్గినసూసు
వారివలెఁగాక నాకెరావలయును కపట
సార సంసారమందలి చవులకొఱకు. 4

మ॥ ఎటులుల్ దప్పక నాకెరానయినవ [illegible]
పటుయత్నంబున సర్వశక్తునను [illegible]
బెట్టుటకంటెన్, భవదీయపాదనూల [illegible]
డుటయేకాక యమేయసౌఖ్యమును సంధింపఁగా దు, [illegible]! 5

ఉ॥ ఆశను నాశమున్ సలుపు యత్నముఁ జేసి [illegible]
నాశముఁజేయఁగాఁబడితి, నల్వగఁగాలముఁ [illegible]
నాశయమూని ద్రోయబడనైతిని కాలముచేత [illegible],
యీశ! త్వదీయ భూరికృప నేఁగతి, నాకిక నెన్నటికులన. 6

చ॥ తలఁపుల చేతఁ గూర్మములుఁ, దృష్టిచేఁ జూపుల [illegible],
కృపలఁబయిఁగ్రిప్పుమాత్రన ఖగపక్షి [illegible]
డ్డలఁ బెనుపంగడంగెను నెడన్ ఘటనాఘటన ప్రశస్తము
సలరు జగత్పితా! వలయునా యనువుల్ ననుఁబ్రోవ నెకిఁనన్? 7

మ॥ ఇపుడే జాలింపుము నాదు గష్టదశలం జింతించి ప్రార్థించితిన్
గను జాలిన్మద్దీనతన్ నాదుగడు నిగ్రహస్థానోక్తి కల్పింతు! నేఁ
బడఁజాలన్, నిజఁజాల నీవనము, నీ సాయుజ్యమే స్వాంతమున్
దిశి జాలమ్మనుసూని మేననిమతున్ హేలాగతిన్, రాఘవా! 8

చ॥ కుమారుగఁ దానెనంచు హరిఁగూర్చి భజించినఁ దావదోసముల్
కుదురు, గదాధరున్ దలచి కొంచపు పంక్తులింకఁ బల్కు. జం
కుదురుగదా! జనావళి యనంతవిమర్శనలందు బిట్టుఁ జి
కుదురుగదా, త్వదీయభటుఁగొంకక నన్నిటులీవణంచుటన్! 9

ఉ॥ నీవునరింపు దాసుని గణింపను యుక్తమయుక్తమంచు, నీ
చేయుఁ దలంచు చాయఁగనె చేయుము దాసికిఁ కేమికాన, ని
న్నె యెపుడున్ భజించెద సమిద్ధఫలంబులు జన్మజన్మలన్
ఎయ్యపుడు కల్గఁజేయుము కృపామతినూని, జగత్ప్రపోషకా॥ 10

శా॥ చిత్తశ్శాంతియు సుంత లేక ఘనతుష్టిన్నిన్ను లోఁదాల్చుచున్
నాకర్తవ్యము యుక్తరీతి సలుపంగా ధీరతోత్సాహముల్
నాకున్ సల్గఁజేసి సేసిఁకను జన్మంబందఁబోనట్లు న
న్నాశ్రీంగోరి దయాసంగుడున్ నతులనిచ్చెల్, భక్తరత్నామణీ!" 11

చ॥ ఇటు తనయిష్టదైవము ననేకవిధంబుల నెంచుచున్ మదిన్
దిటమ్మునొనర్చి చెట్టునకు నేర్పునఁ దాళ్ళను నొకంతుగట్టి పి
మ్మట సురిఁగట్టి శీఘ్రముఁ గ్రిందుగ నంకునఁ బెట్టి యూపునన్
జటులగతూన ప్రేలఁ బెలుచన్ బిగిసెన్ మెడ దుర్భరంబుగన్ .12

చ॥ ఒకనిమిసంబులోన నుసురూడియెయుండునుగాని యంతలో
నొకమహాసీయుఁడాతని మహోగ్రభవంబున నాపి, త్రాటిఁ గ
త్తికి నరఁజేసి ధాగుణికిఁ దిగ్గఁగఁదింపె నతండు నద్దునే
యనుమని యెంతగాననిన నాగక దోర్బల శక్తిమంతుఁడై॥ 13

క॥ దుర్మరణము నారీతిగ
నర్మిలి నిర్బంధలీల నాపుచు నేత
త్కార్మమునకుఁ బాలుపడిన
మర్మంబునుఁ దెలుపుమనుచు మఱిమఱియనినన్॥ 14

క॥ కటకటఁబడి తొ్రక్కుడుఁ బడి
దిటవుగ మాటాడలేక ధృతిహీనముగా
నట నిల్వలేకయునుఁ గడు
నటమటఁబడి పొఱఁదొడఁగె నాతఁడు నెవఁగై॥ 15

చ॥ బెదరెదు చూడ్కులన్ వనిని వేమఱునాల్గుకెలంకులందు బి
ట్టొదుగుచుఁ జూచుచున్ మిగుల నుద్ధతిఁబాఱుచు నిట్లు పల్కె 'నీ
యదనును నివ్వనస్థలభయంబు నెఱుంగమినిట్లు పల్కుచుం
డెదరదికాని చో నిటులు నిల్తురె శాంతిగ నీస్థలంబునన్' 16

కం॥ తదీ్రతిఁ బలుకుచుండెడు
భద్రవచనముల నతండు బాగుగవిని గ్నే
తద్రాజ్యంబునఁ గలుగు ను
పద్రవమును నెఱుఁగుదునని పలుకుచు మఱియున్. 17

గీ॥ "ఏను నీచెంతనుండితి నేని వినుము
పాలనేతుర్ఁడైనను నిన్నుఁబట్టలేఁడు
భయమువీడి వర్వనుమాని పదిలముగను
బదులుపలుకుము నేనిడు ప్రశ్నములకు. 18

శా॥ ఆ సామర్థ్యము నాకు లేకిటు వనంబందిట్టులే నొంటినై
నే సంచారము సేయఁజాలుదునె? నీకేర్పడ్డ యిబ్బంది చే
గాసింజెందెదు, దానికేమి! యిఁక నీకంపంబునున్ మాని నీ
వేసారన్ గతమేమి? వాసమెటనో వేదెల్పు" మంచాడినన్. 19

కం॥ కదు బెగడునఁ గళవళపడి
గడగడ నోడలెల్ల వడఁకఁగా గఁడుఁ బెదవుల్
తడఁపుచుఁ జిడిముడిపాటునఁ
దడఁబడు నుడువుల నతఁడు తిద్దయు నుడివెన్. 20

శా॥ "ఉన్నారిద్దఱు మాందుఁ బ్రాంతములలో నూళ్ళందు ద్రోహంబునన్
గన్నా లంకును గౌరవంబునను నన్యాయంబునన్ మత్తతన్
మిన్నుల్, వారలు మాత్రమె నృపుఁడున్ వేధింపఁగాఁ జాలరే!
యన్నన్నా! ప్రభులౌచు వారికద రాజ్యంబేలువారిచ్చటన్! 21

చం॥ ప్రతిమఁటి లేని పుణ్యజనపాలనమందలి చిత్రనైతిక
న్నతికి భ్రమించి, మించెడు గుణాలు భరించి భరించి, యెట్టులో
చతురత వారి బారిసటొ జాతి రయంబునఁ బాఱి కోరిచే
రితిఁగడు శాంతిమైఁ దనువు ప్రేగుఁ దలంగుట పేరి పేరిమిన్.

ఉ॥ ఎన్నఁడుగాని యెందులకు నెవ్వరిజోలికిఁబోక శాంతిమై
నున్నను గూడ, నట్టి లిలనుండుటయే యమితాపరాధమై
నన్నిటువంటి దుస్థితిఁగనన్ నియమించె, యమంబుఁదక్క సౌ
ఖ్యోన్నతికై సదాశయమునుత్తముఁడెవ్వఁడు వీడనేర్చెడిన్? 23

కం॥ మాటలకుఁ దావులేదు ప
రాటోపమునొఁ దదీయు లరుదెంచిన నీ
వాటము చెడుఁగానఁ, గడుఁ
బాటవమేర్పడఁగ నడువఁ ద్వరపడవలయున్॥ 24

కం॥ చొచ్చిరి విచ్చలవిడిగా
వచ్చెదరివ్వనము నాల్గువైపులఁ దిరుగన్
జెచ్చెర జన ముచ్చపడఁగ
నిచ్చోటున విడకున్న నిఁక బ్రదుకున్నే! 25

చం॥ కలితగభీర విక్రమ నిష్కంపిత శత్రుపరంపరుండు నిన్నుం గ
న్నులఁగను నట్టివాఁడయినను న్ గనుఁగొన్నదుగాని, వారిదో
ర్బల జనసంఖ్యలన్ దెలియుచాఁడనుగాన వచింతు, నేగము
న్వలికిఁ దోలంగకున్న యెడఁ బ్రాణము దక్కుట కల్ల సుమ్ము నన్!

చం॥ కలజవమెల్లఁజూపి వడిగా నెలిఁబోవని సింగాడి న
క్కలగమిపాలు చేసినటు కంటికి రెప్పయి లింకసేప్పు న
న్నలయక యిట్టిపోరిది యిప్పుడు ఖలపాళికి నొప్పుఁజెప్పన
ట్టులెయుగుఁ జేతులారఁగ, భటులన్ వధియించెద జూడు నాఁ చనిక్"

కం॥ అని పరిపరివిధములఁ దన
మనమునఁగల నెఱపువెరవు మనవి నొనర్పన్
మానసిఁ జేకొని మనుజతిలకుఁడు
మనుపన్ నెలకొన్న తలఁపు మాటిమాటికి పెరుఁగన్. 28

కం॥ కని యాతని మనమునఁగల
యనుత పమెఱింగి యాతఁడనునది సరి లే
బునువిని పర్యాలోచన
మొనరించి వచించెను మృదువాక్కుల నిట్టుల్. 29

చం॥ "కలిగినయంతవట్టున గోళ్ళ సుభంబు నికోరి దొంగలన్
శిల నుపకారబుద్ధిని మెలంగెడు సజ్జనపాళి కెట్టులే
నలమటఁగూర్తురల్పులది యంతగ వింతయె కాదుగాని, నం
గలుగలుగు నట్టివారికయి కందుఁబొందుట వింతయౌ మన్యుడున్!

కం॥ చోరుల సంఖ్యాబలము
న్వారిగ నుండుటనుగూర్చి భయపడకుము! నే
నీరీతి నొంటినున్నను
వారించెద బలముగలదు భగవత్కరుణన్. 31

గీ॥ భువి మహేభాది భీకరజంతువులెట్టి సతము
గుణములుగాఁ గూడి చరియింపఁ గోరుఁగాని
మేల హారికి ఘోరమునకు సిన్నివాళ్లు
జటిపువేశ యరుల బెట్టదముఁగాని! 32

కం॥ ప్రస్తుతము స్వస్థతవిడి ను
నస్థానము నొందు నిన్ను నవ్యతరంబౌ
శస్త్రజనరక్షగల యొక
నిస్తుల సాధంబుఁ జేర్ప నియమింతువశీ" 33

కం॥ అని కొంత పటాటోపం
బున నే యూతనిభయంబుఁ బోఁద్రోలుచు ముం
దునకుఁ జనునంతలోన న
వనచరనాయకుఁ డాకంపు పటుతరశక్తిన్. 34

ఉ॥ అతిదుర్దాంత పరాక్రమమ్మున నతండవ్వాఁ గొంపోవు సం
గతి నాచోరుఁ డెఱింగి సేవకులు వెన్కన్ రాఁగ నానీయ ను
ద్ధతి వెన్నాడుచు నాతఁడింగనుచుఁ గ్రోధస్ఫూర్జిత స్వాంతుఁడై
ప్రతిభీమమ్ముల దూఱికొంచతసిరి దీవ్రంబుగాఁ దాకఁగన్ 35

కం॥ చురచురఁ జూచుచు మనముల
మఱిమఱి వెలిఁబారలి కెరలు మండ్రాటము ని
వ్వెఱవెఱపు కోపమాశ్చ
ర్యరసము నొక్కపరి ముఖములందును దోఁపన్ 36

కం॥ కడసారి జతనముగ దం
డిడి మెయిఁ దగు కపటబలము తగనేర్పడ సం
దడి సేయఁదలఁచికొని కడుఁ
దడసిరి వెస జడిసి వానిఁ జూపొక్కని నిల్వన్. 37

చం॥ ఇరువురు సేవకుల్ కలసి యింతుక లెక్కకు నెక్కువయ్యె నా
నరవరు ధీరలక్షణమునన్ మనమందు నొకింత జంకి వే
గిర పడకున్న వేగఁబురికిన్ జనుసంతి వనాంతమందు హా
రిరుపురునుంట సర్వబలమేర్పడ వారల నాపఁజూచుచున్. 38

చం॥ మిగుల జవంబుమై నతని మీఁద నొకండు మ్రుసి ముప్పిరున్ హఠా
త్తుగఁబడ నాతఁడుల్కి తన దోర్ధృత ఖడ్గముచేత వారి లీ
లగఁదునుమాడి నాతని చలమ్ము బలమ్ము ఖలమ్ముఁగాంచి నె
వ్వగవిడి సివ్వెఱంగొనుచు భాషఁడు వెంటనురాఁగఁ జాగిసన్॥ 39

గీ॥ ఎచటనుండియొ యింతలో నచటికిఁగ్రి
యమభటులఁబోలి రొక పదునైదుమంది
పలుతెఱంగుల యాయుధంబులనుఁ బూని
పరువుపరువున వచ్చి పైఁబడఁగ నతఁడు. 40

ఉ॥ ధైర్యము వీడి వారిఁ ద్వరితంబుగ నాపుచు లీల స్వీయగాం
భీర్యము వీర్యము న్నెఱపి బిట్టదలించుచునున్నచో మహా
హార్యసమాన ధైర్యుఁడగు నార్యజనుండసిహార్య శౌర్యపుం
జర్యల వాని కార్యము న సాయము కానట శత్రులిల్లగన్. 41

మ॥ అనఘుండాతఁడు తద్ధరామరుని ధైర్యంబేర్పడన్ గాంచు భృ
త్యుని కాయాతర రక్షితంబయిన హార్మ్యంబున్ వడింజేర నెం
దు నిరీక్షించెద రాత్మమిత్రులు ససంతోషంబునన్ దన్నుఁగాం
చనుఁ బ్రేమంబున నిష్టగోష్ఠి నచటన్ సల్పంగ మోదంబునన్. 42

చం॥ స్ఫురదురు సౌధ రాజమున శూలికి శక్యమె యానటుల్ చమూ
పరివృతుఁడై వసింపఁగల భాగ్యము కల్గిన కారణంబునన్
వెఱపొకయింతమాని నుడివెన్ ద్విజుఁడాత్మచరిత్రమున్ భయం
కరమయినట్టి చోటుల నొకానొక శ్వాసకుమాత్రి మాగుచున్.

క॥ అన్నల వేఱ్పు వసమునఁ
దన్నరిఁ గాపాడినట్టి తద్వాక్యముఁ ద
న్నుస్నరవరుఁ బ్రోచిన ధీ
రున్న వ్యసఖుఁనిఁ గని వనరుట మానుచుఁ దాన్. 44

గీ॥ ఋష్యమూకాద్రినున్న సుగ్రీవుకరణి
నాత్మవల్మీకగతి మహోగ్రాహివోలె
కనకశిలఁ గూరుచున్న సింగంబు భంగి
నతులధృతి వారితో నిట్టులనియె నతఁడు. 45

శా॥ "మా గ్రామంబుననున్నవాఁ డొక ధరామర్త్యుండు దుష్టాగ్రహో
దగ్రుండుగ్రగణుండు నుత్కట ధనార్థ స్వీకృతా ధర్మతా
వ్యగ్రస్వాంతుఁడు దుర్మతుండనుచిత వ్యాపారపారీణుఁడై
యగ్రాహ్యవగుణుండతండు బహువిద్యాప్రౌఢుఁడై యుంటచేన్.

క॥ దోర్దండ బలము విద్యయు
దుర్దమలీలల నెసంగి దుర్లభమగు వా
జ్మార్దవమునుంట నాతని
గార్ధభచేష్టలను మొదటఁ గాంచఁడెవండున్॥ 47

గీ॥ ఎదురు బదులుగ మార్గము లెసఁగుచుంట
బాల్యమైత్రియు నుంత చొప్పడియునుంట
నాతఁడొనరించుచున్న హేయంపుఁబనులు
తోఁచినపుడెల్ల నవ్వానితోడ నేను. 48

క॥ 'నీయంతటీ విబుధుం డి
ట్లే యల్పులరీతిఁ జేయు నెడలం గ్రమతేఁ
నీయశము వంశయశమును
మాయునె? ఋజుపథగమన! సమర్థుఁడవుకదా! 49

మ॥ ఏది యుక్తంబో యెఱుంగలేనితఱిం దప్పుచేసియున్న న న్నదుల్
పిదపన్ వేగమె దిద్దుకోవలయు నాలోచించి పంగ నా
పదయేనిన్ బరితాపమొందవలె, నెన్నండిట్లు కాకుండ న
ట్టి దురాశన్ మను నాతఁడే పసువుకంటెన్ హీనుఁడై యుండెడున్.

క॥ తెలియక సలిపిన నేరము
కిలనిష్కృతి కాని, తెలిసి యే సలిపినచోఁ
గలుగునె! యెఱిఁగి యెఱింగియు
సలుపుదురే నిరయమొసగు సాహసకృత్యములన్! 51

ఉ॥ ఇట్టుల నేకరీతులుగ నేనతనిం గనినప్పుడెల్లఁ జీ
కొట్టుచునున్న నంతయును గోపము లేకటు కానుపించియున్
చెట్టులు మాత్ర మాన, డిఁకఁ జెప్పెడిదేమి! మదీయ భాగ్యమేఁ
బట్టఁగఁ జూచి సాగమిని బంధురకష్టములెన్నొ నాకిడెన్॥ 52

మ॥ భయభక్తుల్ తొలినుండి లేమి నతఁడిభ్భంగిన్ బ్రవర్తిల్లు నిం
తియు, నాకాతని కొక్క సద్గుణుఁడె బోధించెన్ సఖీ జ్యోత్స్న, రా
మయ యంచున్ నను బిల్తురెల్లరును, స్నేహాంబింతయుంచున్ సదా
నయరీతుల్ వచియింపఁగాఁ గడగితిన్ ధైర్యంబుతో నాసికన్॥

మ॥ ధనహైన్యానఁ గుటుంబభారమున నాతండిట్లుగాఁ జేయుచు
న్నను, సుద్యోగము చిన్నదౌటఁ దమకల, ధన్యంబై సంపాదనం
బును స్వల్పంబుగఁ గద్దు, నేనును సతంబున్ విత్తసాహాయ్యమా
తనికిన్ జేయుచునుందు, నేటికి దురంత క్రూరసంపాదనల్! 54

మ॥ కలదా భూసురభార్య, యన్నిటను దత్కాంతుండు గనున్ బాలసు
జ్వలచారిత్రి, లసత్స్వరూప ఘనలావణ్యంబుచే భవ్యమం
జుల వాక్చాతురిచే ముఖేందురుచిచే సువ్యక్తహాసంపుజ్యో
త్స్నలచే వీక్షణపంక్తిచేఁ గువలయానందంబుఁ గల్గించుచున్. 55

మ॥ అనీలాలకనాథుఁబోలె సతతంబన్నింటిలో దుష్టమా
ర్గావర్తిలఁ బోఁడుగాని మఱి దౌర్మార్గ్యంబుఁ గావింప సుం
తైనన్ జంకఁడు వాంఛితాప్తి కొఱకఁ దేదైనన్ గనంగోరుచో
నా నారీమణి నాపువారలును లేరా గ్రామమం దెవ్వరున్. 56

మ॥ అధరంబుం గొనపంటనొక్కుహాతి, నొయ్యారంబుగాఁ బైట ది
ద్దుకృతిని, గన్నరసేయు చూడ్కులతతిన్ దోరంపుహాసద్యుతిన్
ప్రథితంబౌ సువిలాస భాసురగతిన్ బల్మారునేఁగాంచి య
వ్విధమిల్లన్ మహిళాస్వభావమగుటన్ భేదంబునేఁ బొందమిన్

చ॥ మిగుల నొయారమొప్ప లలిమించెడు నవ్వులఁ గోరచూపులన్
వగలను మాటనేర్పులఁ బ్రభావము మీఱఁగ వర్ణనీయమా
నగణితమైన చిత్రవిషయంబులఁ జర్చల సల్పుచుండు నే
నగపడినప్పుడెల్లఁ దనహర్మ్యమునందు సఖీజనాళితోన్. 58

గీ॥ ప్రాతివేశులమై మేము పరగుచుంట
పరిచయముఁగూడ నొకయింత వఱలుచుంట
వారలిరువురు మాయింటివైపు తఱచు
వచ్చిపోవుచుంటఁ గలదు మచ్చికెనుఁగు. 59

చ॥ ఒకట వికాసదృష్టిని విషణ్ణొకటన్ గర్వితదృష్టి నొక్కటన్
ప్రకట కటాక్షదృష్టి నిఁక వాంఛితసూచకమైన దృష్టి నిం
కొకపరి దీనదృష్టిని మఱొక్కతరిన్ బెదరింపుదృష్టి నా
రశ కురిపించుచున్ గ్రమతఁ బ్రాభవమంతయుఁ జూపె నావయిన్.

మ॥ ఖలుఁడాతండు మదీయ భార్యకొఱ లేఖన్ వ్రాసి మూర్ఖంపు టా
జ్ఞలఁగావించుటచేఁ దదీయులను మత్సౌధాంగణ ప్రాంతభూ
ములకేనిన్ జొరనీయరాదనుచు సంపూర్ణంబుగా నాదు భృ
త్యులకున్ దెల్పితి, నద్దిహేతువగు ముందుం దెల్పు చిత్రాలకున్

కం॥ అని పలికి యతఁడు మది యో
జనసేయుచు ముఖమువయి విచారముఁ గోపం
బునఁ బెనఁగొన మౌనంబునఁ
గను నాతనిం గాంచి వారు కౌతుకమెసఁగన్.

సీ॥ "నవకోటి సంఖ్యాక నవశంభు లింగాల
నేప్రొద్దుఁ బూజించు నిర్దయుఁడు
బ్రహ్మయంతటివాని పౌత్రుని పుత్రుఁడౌ
పటుతర షట్శాస్త్ర పండితుండు
ప్రాఁబలుకులకులీలఁ బదవిభాగముఁ జేసి
సులభపాఠముఁ జేయు నలఘుమూర్తి
పెరవారలవుఁ గాని వీరహోమముఁ జేసి
తను నిరసనఁ జూపు తత్త్వవిదుఁడు

గీ॥ సకల నిర్జరసేవిత చరణుఁ డమిత
భుజబలవిశాలుఁడగు పంక్తిముఖుఁడు నాఁడు
పుత్రమిత్రాదులనుగూడి బూడియగుట
పరసతీవాంఛ మాత్రంబువలనఁ గాదె!

గీ॥ హీనుఁడగు నాతఁడా లేఖ నేమి వ్రాసె?
నిట్టి మీ జాగరూకత నేమి మాసె?
తెలుపుఁడుద్రేకమును మాని దీని నెల్ల
చూత మీ చిత్రకథమూరు భాతి! ననఘ!" 63

కం॥ అని యాతనిఁ బ్రశ్నింపఁగఁ
గనియాతఁడు ధైర్యమించుకకొనుచు నట ని
ల్లని లేఖఁగలుఁగు సంశయ
ములనుఁ గూరిచి యచటివారు గ్లానిని వినఁగన్. 64

65

మ॥ "మది నిన్నే కడుఁగోరి వేడినను మా మర్యాద పాటింప కీ
వినయార్థంబని భావమందయిన నుంతేఁ జేల్ప కెంతేనియున్
మద మొప్పన్ విదలింపఁజూచె, ద్రోఁకఁడే మాసంబులోఁ జూచు కా
మ్ము, దరింజేర్చెద నాచలంబును బలంబున్ జూపి! పద్మేక్షణా!" 66

మ॥ ఇటు లేమేమియొ దర్పసూచకముగా నెన్నెన్ని వాక్యాళి వ్రా
యుటచే నిందులకై సమంచిదని పూర్వోక్తంపు పేర్పాట్లఁ జే
యుటయున్ దీని నెఱుంగ కామె తనపైనున్నట్టి ద్వేషంబుచే
నటు కావించితినంచు నెంచి మది కోపాటోప మేపారఁగన్॥ 67

కం॥ సార్థకముగు చూడ్కి మన
స్పర్థను సూచించు చూడ్కి సమ్మోహన సం
వర్ధకమగు చూడ్కియుఁ గడు
వ్యర్థముగాఁ బఱపి పటునైపుణితోన్. 68

మ॥ సరిగా నాతని లేఖనేను కనుమాసంబొక్కఁడే నాఁటితో
సరియైనన్న దినంబునన్ వనిత, విశ్వాసంబునం దన్యు లం
దరికిన్ మిన్నయనంగ నొప్పు నొకమందప్రజ్ఞునిన్ బంపె ద
గ్గరి బోధించి సరీతిఁ నాయెదుటఁ బల్కన్ జేపఁజూపన్ గడున్.

కం॥ పరదేశ వాసులకు భూ
సురులకు గృహముఁ జొరఁగ సులభంబౌటన్
ధరణీసుర వేషంబునఁ
జొరఁగల్గి గృహంబు నన్నుఁ జూచె నతండున్. 70

చ॥ నుదుట విభూతి రేఖలును నిగ్గులన్ వెలయంగఁ దెల్లనై
సదమల కాంతులీను నునుజందెపుఁబోగులు వ్రేల బొజ్జయున్
వదులయి వ్రేలు కావివలువల్ పయి జానుల జారు వస్త్రమున్
బొదలఁగ మూర్తిఁ గొన్న శ్రుతిపుంజము నా ద్విజవేషివచ్చుచున్.

కం॥ ననుఁగనుచుఁ జనవ్రతపరఁగఁ
దన నిజముం దెల్పి యతఁడు తను జేరిన కా
మిని తెలుపు పలుకులను విని
లనఁదొడఁగెను వినయనయభయమ్ములు గదురన్. 72

ఆ॥ భావమతని కామె పరిపరివిధములఁ
జెప్పియుంటచేతఁ జేరి యతఁడ
మాయకుండుగాన మాట్లాడె నీరీతి
భవ్యమైన స్వామిభక్తి మెఱయ. 73

ఉ॥ 'ఏవునవేని రూపమునవేని కులంబునవేని విద్యలన్
బ్రాపునవేని నల్లడఁబ్రభం గనియున్నయమేమ నీవనే
యీపగిదిన్ దానర్చునెడ జేరఁక నీమది కెక్కువారి? లీ
వే వడివేడినన్ దొరకునే యిటువంటి సుగాత్రి? మిత్రమా! 74

మ॥ తనయంతన్ సమకూరుచుండుటను నేతద్గౌరవంబింతకై
నను గాంచంజనవింతె కాని, ఘనయత్నంబున్న నాలేమమా
మానుసైనం గననేర్చునే యొరుఁడు? నీపూర్వార్జితామేయ పు
ణ్యనిరూఢిన్ దనయంతనామె వడుభాగ్యంబబ్బెఁగా కీగతిన్! 75

మ॥ సిరి రానడ్డెదు వెట్టివోలెతమి నిర్జేవట్ట యత్నించు నీ
సరసీజాక్షి నుపేక్షఁజేసితివి నిష్కారుణ్యమారీతి; నీ
సరసన్ నిల్చి లతాంగి ముఖ్యమగు భాషంజేయ నేడించెడున్
సరసంబున్ విరసంబుఁజేయుచుఁ దిరస్కారంబుఁ గావింతువే? 76

ఉ॥ కోరిన రాని యీకుసుమకోమలి కోరికఁ జేరఁ గోరికల్
దీరెను స్వర్గసౌఖ్యములఁ దేలఁగఁ జూచెదొ! యామె యాసలన్
వారక త్రోసిపుచ్చి యటు భంగముఁజేయుటకున్ ఫలంబుగా
ఘోరవిపత్సముద్రమునఁగూలఁగఁ జూచెదొ! యెంచి కాన్పుఁ గన్.

గీ॥ ఎంతవింతగ బళికరంబేరుపడినఁ
జిత్రముగఁజెల్వ నీ గృహసీమలోని
పశ్చిమపుగని రాత్రి కన్పడఁగఁగలదు
చేవఁగనిచేరి మీరు భాషింపవగును' 78

మ॥ అని ప్రేమమిమియొ పాదవాక్యములచాయన్ గొన్ని వాక్యాళి వ
ల్కి నటింపఁజేసితుర్తిటిన్ గృహమ్ము వెలికేగన్; నేను భ్రాంతుండనై
చనుచున్నట్టి కథావిధానమును నాశ్చర్యంబుతోఁగాంచి శా
సనముం జేసితి వేశ్మరక్షకులకున్ జాగ్రద్గతిన్ గావఁగన్. 79

కం॥ ఆ పడమటిగది కింటికి
నేపగిది విశేషబంధమేర్పడకుంటన్
మాపుల పగళ్లయందా
వైపున కెవ్వరునుఁ జనమి వారలెఱుఁగుటన్. 80

కం॥ అయిగావున దంపతులును
మాయులఁబన్నుటను, నన్నమాట నిజముగాఁ
జేయుటయందును, ధృతిని న
మేయమతులగుటను నేనమిత కుశలతతోన్. 81

కం॥ నిముసమొక యుగముగా నే
నమితమయిన భక్తి నీశు నాత్మఁదలఁచుచున్
గ్రమిత నహరంతమున బ
శ్చిమపు గదిం జేరి మెఱగి సిద్ధముగాఁగన్. 82

కం॥ మా పురరక్షక జనముల
కా పాట్లను దెలిపియుంట నట వారైనన్
బ్రాపై కా చెదరంచును
నోపిక వహియించియుంటి నొక్కింత మదిన్. 83

కం॥ జరుఁగఁగఁ బోయెడు నాపతి
గుఱుతును హృదయంబెఱింగికొను కొఱఁదటనె నాఁ
గరము ధృతినాపినను నా
నెఱపాగక హృదయమెల్ల నేధించెఁగడున్. 84

కం॥ పశ్చిమపు గదిని నటు నే
నిశ్చయమునఁ గూరుచుండ నిశియగు నాలో
నాశ్చర్యమొప్ప నొక తె శ
నైశ్చరచరణములవచ్చు నడకం గంటిన్! 85

కం॥ కనుమొఱఁగి ద్వారపాలకు
లను నెట్టులో యామె లోపలకువచ్చె నటం
చనుకొనఁగ, నేమిచెప్పుదు!
వినుడట హృదయంబుభీతివ్రీలినటయ్యెన్. 86

కం॥ ఇటునటు సూచుచు నెలతుక
చటులరయంబుమెయి వెనుకజరిగెడు నాలో
నటమటఁజెందుచు నేనట
నెటు చేయఁగఁదోప కాత్మ నెంతో కలఁగితిన్. 87

కం॥ ఆలోన మనుజుఁడొక్కఁడుఁ
డాలోనికి నేగుదెంచు టగుపడునంతన్
నాలో నాలోచిలగ.
నేలోకో జనియించెఁ జిత్రవృత్తము మిగులన్. 88

కం॥ పొడవును లావును నడఁగనఁ
బడు వడువునఁగనఁగ మడిని వాఁడా శశికాం
తుఁడుగానె పోల్చుకొంటిని
తడఁబడెఁ గడునడఁద నాకు తత్సమయమునన్॥ 89

గీ॥ బిట్టు నస్వతంత్రుని సంతుష్టునంబు
సేవకుఁ గష్టపెట్టిన సంతసము సుస్తి
సమయమునుగాని సమయ మిరాసయుండు
మనసు నెఱిఁగినవాఁడెవఁడు మనుజుఁ డున్నె? 90

క॥ ఆతఁడు ఘనతన్ని ... ము
నాతనివ్యయము ... యమితపుఁ దమిఁతో
నేతాదృశసంగుణునను
చేతో చిత్రముగఁ బరిరచించితిఁ గలన్. 91

ఉ॥ స్త్రీజనముచేత నే కడు నవస్యసమాన దురాగతక్రియా
భోజనుఁడైన వక్రగుణుఁ డనఁ గను ప్రేషకరీతి నాదనా
డాజులఁగన్ ఘటిల్లు విపయూవది కాత్మఁ గలంగి యంతఁగా
నా జనులన్ ననున్ వెతనణంతురు యంచు భయానఁ గుందితిన్ ॥ 92

గీ॥ ప్రమదకంటెను శశికాంతుఁ డమితరీతి
వానికంటెను తత్పతి ప్రియదముఁడియు
ధృతిని సిగ్గుయుతను కార్యదీక్ష నించు
వారలగుటఁ దంగోకషంబు భయముఁ బెంచె. 93

క॥ మనమున ననుకొననివి గెమ్మెం
డునకొండు తటస్థమై విన్నూత్నగతిం బై
కొనుచుండు నట్టివేళల
మనునోకో కళవళముఁ బడక మనుజుఁ డెవండున్? 94

గీ॥ గుండెనెట్టుకో దిటవుగఁ గూర్చికొనుచు
జరుఁగుదానిని సహియింపఁ శక్తిఁ గొనుచుఁ
దమము నిండు నాగదిని తత్తరుణమందు
జరుఁగుదానిని నైపుణి సరియుచుండ. 95

కం॥ ఇరుమేనులు నొకమేనగు
కరణిఁ బరస్పరము మిగుల ఘనమగు తమితో
నొరసిరి బిగి కౌఁగిటఁ దమ
చిరవాంఛలునాఁడుతీరు స్థితి తోఁచుటచేన్॥ 96

కం॥ జరుగుచునున్న నిజంబును
జరిగిన చిత్రింబులో నిజంబును సరిగాఁ
బరికింపమి వెలుతురు గదిఁ
బఱపితి వారిరువురుమఁ బ్రిభంజెడి వినఁగన్॥ 97

ఉ॥ నన్నట నుండితీరుమని నాతియునాజ్ఞ యొసంగఁజేయుటన్
నన్ను కవుంగలింపఁగను నమ్మకమూనె కెనంగు, నాతఁడున్
మన్నలినాక్షియే మనలు మద్గృహమందనియెంచియుంట నీ
తెన్నునఁ బూర్వకాంక్షితము తీరెనటంచుఁ దలంచియుండెడిన్॥

గీ॥ వారలిర్వురి ముఖముల వఱలుచున్న
ప్రబల సంఖ్యాకభావ పరంపరలును
నున్నవున్నటు దెల్పఁగా నొరునివశమె
యాది శేషునికే నశక్యంబనంగ! 99

మ॥ మహిలోదారులు జ్ఞానమూర్తులును నౌమాన్యుల్ మునుల్; వారిచే
విహితంబైన పథానవర్తులక తెల్విన్ స్వీయమార్గావళిన్
విహరింపన్ జనువారికి వ్యాధి నెప్రాప్తించున్ సదా దుర్వ్యథా
నిహతుల్, దేహహృషీకలోలురగుటన్ విజ్ఞాన లోపంబునన్.

మ॥ సమయస్ఫూర్తికిఁ దావలంబయిన యాచంద్రాస్య నేపక్ష్రిభా
వముఁ బ్రాఁప్పి కరస్థలేఖికనుఁ జూపన్ భర్త చేకొంచు నా
త్రియు మీఱన్ జదివెన్ రవంత వెలికే, ధైర్యంబుతోఁ దత్సమ
స్తము నాలించితిఁగాన మీకిపుడు తెల్పంజాలుదున్ సారమున్

గీ॥ మొదలు తుదలేని గర్వానఁ బోతరించి
కాలమంతయు వృథచేసి కట్టకడకు
నెంత ఖేదంబునొందిన నేమిఫలము?
తనరు, గతజలసేతుబంధనమె కాని? 102

ఉ॥ కోరక యే యదృష్టములు కూడినఁ జేకొనలేక యడ్డముల్
గూరిచికొంచు జీవనములన్ వెతపాలొనరించువారు చే
కూరని దుర్లభార్థములఁ గూర్చి ప్రయత్నమొనర్తురే? పయిన్
జారువ్యథాళినుండియును జారఁగనేర్తురె? సౌఖ్యమబ్బునే? 103

గీ॥ చేరికోరినమాత్రాన జిన్నసేయఁ
బోకు! నీలావు పెంలావుఁ బోల్చికొనుము!
యేల వింతువు స్వయముగా నన్నె వెతల!
సంక్యవాక్యమ్ము వినుము! లోనరసికొనుము!” 104

కం॥ ఈ వాక్యంబులయందలి
భావముకల వాక్యరాజి భాసిలు లేఖన్
జేవఁ జెలువెలుఁగుతోనని
నావీరుఁడు చదువఁగ్లైనది నేవింటిన్. 105

శా॥ ఆరీతిన్ గల లేఖఁగాంచగనె నన్నాలేమ తాఁజేరి వి
స్తారంబాత్మఁదలంచినట్లు పలుకన్ సందర్భమేకాని చో
నారాజాస్య తదీయ లేఖికను నాకందించి పోనెంచి దా
నారాటమ్మునవ్రాసి తెచ్చెనని నాకాత్మన్ దలంపేర్పడెన్. 106

వ॥ అటు లేఖంగల కర్మకర్తృరహితంబౌ వాక్యముల్ కాంచి య
చ్చటికాప్రైడలి భక్తిమీఱఁదనకే సాయంబుసేయంగ వ
చ్చుట యోజించెనో యేమొ దానివిడి యస్తోక ప్రభావంబుతోఁ
జటులోగ్రింబుగ నీలవేసెనతఁ డీషన్మాత్రకాలంబులోన్॥ 107.

ఆ॥వె॥ నేల యీనినగతిసిన్ గోయధూకలు
కాల్గుదిశలనుండి వన్ను జుట్టి
కఠినచిత్తులగుచుఁ గాలుసేతులుఁగట్టి
రింటికేమిజరిఁగె నెనరుంగ. 108

మ॥ అతి జాగ్రద్గతి గాపువెట్టిన మదీయంబౌ భటవ్రాత మే
గతినింబోయెనొ? యున్నజాడఁగన నొక్కండైన నచ్చోటఁ; జు
ద్ధతి జోరప్రకరంబు నొక్కపరి సౌధంబందునన్ జొచ్చె నే
మొ తెరిం జూచియుటంచు దోఁచెనటకే మ్యాత్రసాసికిఁ దోఁచుగన్

భ్రమదామాయయొ నాటకంబొ కలయో స్వాంతంబు స్వాంతంబులో
నమరన్ సేరదు, నాదు భార్యయును నాయల్లికదున్ బిడ్డయా
చు మహాశ్చర్యరతిఁ దేబఁడెన్ దుర్రిటిని, దుష్టుండొచు నాతండు క
ద్రిమణీరత్నము తోడవచ్చుచు నికారంబొప్ప గాసవ్వటన్.

ఉ॥ ఇంటనుఁ జోరరాజచయ సట్టి యవేళను వారినాపకా
కంటకుఁడల్లునన్వి వెటకారము సేయుచునుంట నెన్నడిన్
మంటనుఁ బానియున్, వెలికి మంజులభావను తోపనిట్టులే
నొంటరిమున్న నన్న నపుడోమిక మానునెయంచు నెంచుచున్.

శా॥ హాసంబొప్పగనిల్చి వానిగని నే 'నన్యాయరమిత్రుండ! నీ
వా సాహాయ్యముఁ జేయుటిట్టులు రిపువ్రాతంబు సంద్వన్న చే
రీసుం జెందియుఁ జెందనట్టుల పుడెం తేసిచ్చ కాల్పబల్కుచున్
'గాసిం జెందగ నేల సంధికిగడంగన్ రాదె' నానంత నేన్. 112

కం॥ చోరుల కేదయినను నిడి
వారల కొక తృప్తిఁ గూర్చి పంపించుటయే
తీరగు గతియఁటనని యతఁ
డారయుటను సెంచి యిట్టులంటి నతనితోన్. 113

క॥ అవ్వానివి మనములోపల
నివ్వటిలెడు భావములు నెఱుఁగఁగలేకన్
మొవ్వగు భావము నేర్పడ
నవ్వగునవ్వఁ బలుకునతని యతి ధృతిఁగనుమన్. 113

గీ॥ 'ఇంతకంటెను వలసినదేమి మేము
శాంతి కాంక్షులమన్న యశంబు వినవె
నీకుఁ దోఁచినయట్లు యత్నించి సంధి
చేయు మీరుపురి మర్యాద చెడనిరీతి' 114

క॥ అని సెలవిచ్చుచుండఁగ నా
వనితాయుఁ దత్కంతుమదినిఁ బరికించుచునో
తన యూహాకోలఁదియో ననుఁ
దన నైజపుఁ బ్రౌఢ భాషఁ దద్దయుఁ లీలన్. 115

మ॥ 'మొదటన్ గోరినరీతిఁ జేయక మదంబున్ జూపి నీవిట్లు దుః
ఖదమౌ బంధమునందుఁ బాల్పడిన నీకర్మంబునుం గాంచ శో
ట్రిదమౌ చింతయు జాలియుం బొడముచుండెన్ గాని యెట్టట్టి క
ష్టదశన్ మాఱని నీశిలాహృదయ మెంచన్ వింతయే యెవ్వడున్'

క॥ అని గంభీరముగా నా
వనరుహదళనేత్ర తనదు పతిశోకభావం
బును నాశోకభావంబునుఁ
దనరఁగ వచియించె నాదు దశఁ గనుఁడీ! 117

చం॥ విదుషిమొకాని యామె తెలివిన్ సమయంబునఁ బోలులీలలన్
మొదలఁగఁగల్గి నాథుని దమున్ గనఁజాలెనుగాని, బాపురే!
సదమలలీల నా తెలివిఁ జక్కఁగ వాదఁగ నేర్చుచో జగ
న్మదము నకాము వెంతయును మూలముకాదె సతీమతల్లిమౌ!

మ॥ ఒకరొకరి భావములు మఱి
యొకరికిఁ దెలియకయె మెల్ల రూపాఱఁబలుకన్
బ్రకటగతి నేనుమాత్రము
సకలము లోనెఱిఁగి వింతజాడలఁ గంటిన్. 119

గీ॥ అందుఁ దరువాతిచిత్రమీమందు నచట
సతులమైనట్టి యొక మైక మావహింప
సుప్తిసంబోలె వెనుకకు సోలిపోతి
వింతపడకును మద్భార్య నెఱుఁగమొకల॥ 120

కం॥ తరువాత నేనిఁ కెట్టి యి
తరువాతను బడితినో యెదన్ దెలియ నిఁకన్
పటువాతఁ గనఁగ నను విమ
వరు ఘాతాశనములట్టి ఛటసిచయుంటుల్. 131

మ॥ నెలలెన్నిగతియించె నేనటుల నానీచాతినీచాళి చే
తులలోఁ బందిగఁబోయి, నేనచట నే దుఃఖంబులంగంటినో
తెలుపన్ శక్యముగాదు, నేనెటు లారింబెంద మద్భాగ్యమే
సిలుగుంజెందెనొ చచ్చెనో బ్రతికెనో చెప్పంగ లేనింతయున్.

ఉ॥ అప్పటికే దశాబ్దముల ప్రాయముఁగల్గి స్వరూపశోభలన్
గొప్ప గుణంబులందును నమంచిత విద్యలయందు నీవు చే
యొప్పులకుప్పయున్ దలఁగనుండఁగఁ బాలదటంచు నెల్లరున్
జెప్పుచునుందు మాతనయ నిర్మల యేగతినొందెనో కదా! 123

ఉ॥ ఆశశికాంతు తమ్ముఁడు ప్రభాకరుఁ నామునకాపునిచ్చి తొం
తే శుభలీలఁ బెండ్లివెలయింపఁగ నెట్టు మానసంబులందు నా
వేశముఁ బొందియుండితిమి పేర్మిని గాని యదేదిలాభ మా
నాశకుఁడాప్తయుగ్మముఁగనంబడకుండఁగఁజేసె ద్రోహియై! 124

ఉ॥ చిన్నతనంబునందె విషమించుటయంచు యశంబుఁగాంచనా
యన్నలమున్న నాదుహిత యాశశికాంతుని భ్రాతకీయనై
యున్న వస్త్రావతంసము సదుర్ములఁ బెద్దలదిద్దఁజాలు నా
చిన్నది యెట్టిచిక్కులను జెందుచునున్నదొ వారిచేతులన్! 125

ఉ॥ వారలచారినుండి యొకోపారి బయల్పడి యెందుఁదాగినన్
వారలు శక్తితీరఁగలవారని నే మరణింపఁగోరితిన్
వారు వసించు కొన్నిటి నివాసములన్ దెలుపంగఁజేత్తు; మీ
వారలు మీరొకమ్మడిని వారలఁజంపి జగంబుఁ గావుఁడీ! 126

గీ॥ పలువురేటికి నాకిఁక బలకరమ్ము
నోసులను బాగుగాలాగి జాగు లేక
వేగమేఁపోంగి శిశుఁగావి సనలయు
జగతి మీకీర్తి నిల్వ శాశ్వతముగాఁగ. 127

గీ॥ సామదానములను నేను సర్వవిధుల
శత్రువుల నోడఁజూచియుఁ జాలనైతి
నింక నుపేక్షసేయుచో నల్లునెదు
నిశుగాను వారల లయింపుఁ డేగి'' యనిన 128

క॥ కొండఱు నెవలుదమని మఱి
కొందఱు క్షేమంబుగాదు కూడదటంచున్
గొందఱు మానులగుచు నిటు
కొందఱువదరోడగి రచటి కోవిదగణముల్ 129

క॥ ఈరీతిగ సందులఁగల
వారెల్లరుఁదోఁచురీతి భాషించెదు నా
తీరులగని రామయ్యను
ధీరత రక్షించినట్టి ధీనిధి యంతన్. 130

గీ॥ ఔను గాదని యొండును ననక యతఁడు
హాసమున నెల్లవిని త్రుటినందుఁ గల్గు
సకలము నెఱింగి యాతఁడు చతురుఁ డగుచు
తనయభిప్రాయమిటు విశదంబుఁ జేసె. 131

గీ॥ "సామదానభేదంబుల శత్రుతతులు
లొంగకుండినఁ గాదె కడంగవలయు
నాల్గవయుపాయమైన దండనమునకెందు!
దొంటి రెంటిని మీరు గన్గొంటిరింతె. 132

ఉ॥ భేదముఁ బెట్టి యెట్లయిన వీరలయందొకనిం బెకల్చి సం
ఖ్యాదికమర్మముల్ దెలిసి యప్పుడు వారి నడంచివైతు నా
వేదన లేక యుండ"ఁడని వేఁడియు దండము వేగిరింపఁగా
నాదెసవచ్చు చిక్కులను వ్యాఖ్యగఁ దీర్చి భయంబుఁ బాపుచున్

గీ॥ "ఇచటనెటనో వీరిమొకమీఁదు వసియించు
తెలుఁగనయ్యె నిజము నెఱుఁగవలయు
నెఱిఁగి వెలికిఁ బెలుకు తిరమగు తెరువును
నరయవలయు వరుల నడఁచవలయు" 134

కం॥ అని యిటు ధైర్యముఁ గొలుపుచు
వనిఁ జోరులమునెమ్ముచోట్ల వడి నెఱుఁగుచు వా
రినిఁ జేర్పఁ బ్రతిన వట్టను
వనమును బ్రాంతముల భయము బాయన్ జేయన్. 135

కం॥ తా నా భూములనే లెడి
ధీనిధి ప్రద్యోతనుఁడుఁగఁ దెలిపినయంతన్
మేను గగుర్పడ రాముయు
వాని వ్యథలు నాఁడె పాయుభంగిని పొంగెన్ 136

గీ॥ పరుల పోషింపనోపఁగాని పేదరపడంపు
పరిబల యుతోద్ధతుండగుఁ దప్పటుఁగనఁడు
విహితవిధివల్ల న్యాయ్యంబు విడఁడెపుడు
సకలరిపుహర్త ప్రఖ్యాతనామ్య భర్త 137

మ॥ ఘనుఁడౌ విశ్వేశునుఁ గార్యవేగమునుఁ జేఁ గర్తృత్వగర్వంబుచే
తను యత్నోద్ధతిచేత నుంతయిన స్వాంతంబందు నుద్వేగమున్
గనఁడాత్రింబును, లోభమున్, జడిమ, మాత్సర్యంబునన్ గనంబోఁడు శాం
తిని యుక్తంబగురీతి గర్మములఁ బ్రీతిన్ సల్పి మేలుంగనున్॥ 138


చం॥ అతి ధృతిశేఖరా! భరతరాజ్యవిలోచన! లోచనాంత ని
ర్జిత రిపువీర! ధీరజనచిత్త సరోజ విహార! సాధు తో
షిత నిజ దేహా! దేహరుచి భిన్నవినీల మహాభ్ర! యభ్రగ
స్తుత ఘననామ! నాకనుతి తోషిత ఘోరతరాఘ! రాఘవా! 139

— ♦ వనమయూరము ♦ —

శ్రీరఘుకులాంబునిధి శీతకరమూర్తీ!
ఘోరతర పూర్వసురకోటి సమవర్తీ!
ధీరజన వారనుతి దివ్యతరకీర్తీ!
సారతరబాణ హృతసర్వ విబుధార్తీ!

కం॥ విస్ఫులసౌర్యప్రీణిత
విస్తార జగత్ప్రకాండ; విశ్రుత ఘనవై
రిస్తోమ హాస్తవినిహిత
శస్త్రాంఘ్రివి రాజమాన సత్యవిధానా! 140

ఇది శ్రీకామాక్షీ కటాక్షలబ్ధ కవితాధురీణ కౌండిన్యగోత్ర పవిత్ర ముత్యవంశ పయఃపారావార రాకాసుధానిలయ కామేశ్వరాంబా సూర్యనారాయణార్య తనయ విబుధవిధేయ శ్రీ సుబ్బరాయ ప్రణీతంబైన "విగుణి" కావ్య మండలి చతుర్థప్రకరణము సమాప్తము.



శ్రీ

విధుషి

పంచమప్రకరణము.

కం॥ కమలాకర కమలావర
కమలాసన కమలమిత్ర కమలాధ్యక్షా
కమలాసుత వినుతచరణ
కమలా! కల్యాణరామ! ఘనతరనామా!

కం॥ "శ్రీమద్దక్షిణనాయక
తా మార్దవతుష్ట గోపతరుణీజాలా
కామప్రదఘనలీలా
శ్యామల తనుకాంతిజాల సత్యాలోలా. 2

శా॥ తన్నే కాంతుఁడు ప్రేమఁగాంచుట వెలిన్ దర్శింపఁ జేతన్ పాం
పన్న లోవెప్పగ వేచియుండిన సతీద్వంద్వంబునం దొక్కతెన్
గన్నెత్ హేలగమూసి యింకొకతె వక్త్రంబెత్తి ముద్దాడి యా
వన్నెన్ గన్నులమిన్నఁగన్న వరగోపాలున్ బ్రశంసించెదన్. 3

చం॥ సుమశర సంగరప్రకట శోభనలీల లెఱుంగు ప్రౌఢయా
రమణిని కవుంగిలింతఁగల రమ్యసుఖమ్ముఁ గవిత్వపున్మహా
త్వము రసికైకవేద్యమయి వర్తిలుచుండును గాన, యెట్లు సా
ధ్యమగును వట్టివెంగలుల కామపాసీయ సుఖంబు సుంతయున్!

శా॥ తగునె దుష్ప్రవృత్తి గనిన, ప్రవృత్తాయుఃన్, దత్ప్రవర్తంబేసి, త
ల్లిగ నాశింపుము సాసి వెన్క జనసంఘంబందుఁ బల్గాలు త్రి
విగ వర్తించిన ప్రవృత్తశంబును విపుల వేళాన్క యాగ్లేష మొం
దగ తేజ్ఞాతి సమంబు నిగ్రహముగన్ స్థాపించవా! గాంగేయుఁడా!

ఉ॥ శక్తి ప్రవిశాలి యద్భుతము సల్పెనుమైన నవీయమైన నా
యుక్తిసిస్తిన నే సమము నోపతిపాపు, కదంబవాంఛ వై
శక్తిని స్త్రీలనాముకటు ప్రాభవముల్ వచియింపుమనట్టి లా
సక్తిని స్త్రీలకెంతయుఁ బ్రియంగమై చేసెనది యట్టిలోకపటన్. 6

చం॥ అనయము సన్నమాట యనుమానతి నొలుంగనినాడు సింధు లెం
పవయము లో పసంగిపేఁ, దయాస్వ్యసినోందగలేదు నెట్టు వా
నిపాయుసిపాప్తి రాసమాసిల సాలింపగలేము, నెంత నే
నపామి ప్రియసన్నము మహాత్మరలీలల షల్పియున్, గటా! 7

మ॥ సకల ప్రాభవశోభితుండు సకలాశాదేశ విఖ్యాతుఁడా
ర్యాశిదంబన్తుతుఁడార్య మోదకరధర్మాత్ముండు సన్మార్గ బో
ధకుఁడాసత్యంబును సత్యవిక్రముఁడు సద్యస్సద్గుణోపేతుఁడా
నకలంకాత్ముఁడు నాసెల్లవిను మత స్వాంతంబుగన్!

కం॥ శ్రితజన మందారుఁడు, నా
తతవిద్యల నిగ్గుగోప్త్రి, ధర్మవిధిజ్ఞ
ప్రశిక్షకు ఞానాది, మహా
ధృతిమెరు మహీంధ్రిగుట్టి ధీరులుగలశే! 9

ఉ॥ ఆ సువిశాలసత్క్రియుగ మానునుఁజెక్కలు నావిలాస మా
హాసముఁ జీవకుఁడును నా నిశుమా కరవత్మయుగ్మ మా
భాసురరూప మా మృదులభాషణ వైదుషిఁగాంచి చిత్తమే
స్త్రీ సరిసల్పు? మానిని మదింబఱపొందఁగ నాదరంబొకో! 10

గీ॥ అమిత పృథులము గంభీరమతుల చతుర
మతి సుఖప్రదమును మనోహరమునైన
యతని యాకంఠనిస్స్వాను యాపరాత్ర
వేళ చెవిలోన మార్మ్రోగు నెప్పుడు నాకు? 11

మ॥ ఘనమై సూచికభేద్యమై కడు నిరుల్ గాఢంబుగా నున్న యిం
టను మాయంబడి కన్నుమూసిన నుజ్జ్యోత్స్నల్ చిమ్ముచున్ [illegible]సిమా
హానమాయూకము గాంచివేసినను బాయంబోక మహాస్వాంతం
బున లాస్యంబొనరించునట్లు విదుతున్ మార్గంబుగా నాసిరా! 12

కం॥ శత్రువులైనను బన్నలి
పాత్రుండని వాని పొగడువాఁడే నైనన్
మిత్రులు శత్రువులని యే
మాత్రము భేదంబుఁగొనఁడు మాన్యుఁడు నాఁడా! 13

శా॥ నా నాశ్రాభిధమునకున్ విలాసముగ నున్ ప్రజ్ఞావిశేషాంకా
భాషాప్రాభవ పుస్తుల ప్రతిభ సంపత్కంబె ఘోరప్పట్టచో
నేవారున్ నిలనేర్తురే మొదిరి యుత్కంఠపేసి? యద్బోధ సం
భావింపంబడఁజే సమానులను యుగ్రంబానటుల్ కూర్చుటల్?

గీ॥ అనుటకునుఁ దోఁప దనకుంటకైనఁ దోఁప
దతని స్వాంతంబు మరలింప నలవిగాదు
సకలవిధముల యత్నముల్ సలుపు కాంక
నెనము పెట్టి రావించెద నేఁడు వాని 15

గీ॥ 'వనితఁగనినంతనే తలవంతువేల?
మిమ్ము బోంట్లకుఁ దలవంపు మేలెచూడ!
మొలఁగవలదోకా తలయెత్తి నలువురకంటు
మాన్యులై యొప్ప మిముఁబోటి మనుజవరులు. 16

గీ॥ ఇటులాతం డపు డెంచిన
యట్టి సన్నన్నఁ బలికి యాతని నుదిసిన్
స్ఫుటముగాఁగ మార్చనిచో నా
కటువికి యిఁ కెందుఁ గలదొకోఁ బరికింపంగన్! 17

ఉ॥ పచ్చతురాస్యయుగ్మునఁ దాఁటి సీతని నిత్యతిఁ జూడఁగోరు నా
నో చమువుల్ కలిగి జమాన్పచమలను వలంచి పీటికింపయూన్
బోవదటంటు హేతువో చతుర్విధనాయకులందుఁ బాత్రి వి
వ్రచతురుఁ త్రిధా వ్యఁపగు దక్షిణనాయకుఁడే ఘనుండుగన్!" 18

మ॥ అని యూహించుచుఁ గూరుచుండె నట పుల్లాబ్జాక్షి ప్రాగ్రంథమూ
ర్తిని గుచ్ఛంబొనఁ జేయుఁగా నటనా శృంగారవక్త్రంబు నా
ఁ డిరీక్షించుచు మానసమ్మునఁ గెలంకింజేసి వ్యారుద్వారంబు దాం
టెను [illegible] దేహవ్యాప్తినై నోక్షానోకని విద్యారూప సంశోభితుఁడై. 19

సీ॥ సోగకుఱులజడతోడ, సోగకన్నులతోడ, చెండ్లనుఁబోలు పాలిండ్లతోడ
మొప్పయిప్పపటిలసన్మధపాసితోడ శ్రీకాళములఁ గెరుచెవులతోడ
దంతపుఁటద్దాల దిద్దు చెక్కులతోడఁ బింకంబుఁబోవు నోష్ఠంబుతోడ
కలువలవింతుఁ గన్నులఁ జూపులతోడ భవ్యరమ్యస్వరూపంబుతోడ

గీ॥ జతల సద్గుణయుత శోభ సతిశయిల్లి
యమలఘు సౌందర్య సర్వస్వమూఁడుచేఁ
పోఁత పోసి పాత్రముసేసి పోల్కిఁ దనరి
గొమ్మ యొప్పెను బంగారు బొమ్మ మీరి. 20

కం॥ పలువల సన్నిధానంబున
నులికొను నన్నదినము నుడి సన్న నయున్
వలిచన్న కొన్ని రుచుల
పలుదతనము పురుషధైర్య భంగపరమముల్. 21

శా॥ వచ్చెన్మచ్చిక హెచ్చనచ్చటికి సద్విద్యానికోద్యోగవా
సచ్చాతుర్య ధురీణ ధీప్రవరుఁడా సౌందర్యలీలాధి చం
చచ్ఛ్రీహర్షలిజిత ప్రసూనశరుఁడా కాపేళ విఖ్యాత భా
స్వచ్ఛారిత్రుఁడు ప్రభాకరుఁడు తద్భూపానునః వీథిగ. 22

—: కవిరాజవిరాజితము :—

అట పనుపెంచిన యాబుధాగ్రణి బోవిన యుగ్రాసనాసనముగా
బటుతరభక్తి జలిర్పఁగఁ జేయుచు వందనముం బొనరించుచు న
చ్చటనమరించిన యాసనమందుఁ బ్రశాంతుని పేరను గనుచున్
స్ఫుటతర భావములెన్నెయొ నెవ్వటి పోల్చిన నానిమిత్రులనిలన్

సీ॥ సారెసారెకుఁ గన్నులారఁ గాంచుచుఁ బోసి
నాడ మాటలురాక యడఁగుదాసి
కాంచి కాంచి తదీయ కమనీయరూపాని
లోఁగుచు గుటకలు మ్రింగుదాసి
వివిధ భావావళీ వీచులఁ దేలుచు
మౌనముద్రను పోఁకుదాసి
వాంఛితములు దీని ఫక్కిఁ దెల్పఁ బోలకఁ
గనుల నశ్రులు చిట్లఁ గడఁగుదాసి

గీ॥ తడవుగుండియు తచ్ఛోక దావవహ్ని
కింధనంబయియుండెనా నెంత యోసి
కమలియున్నట్టి కమలముఖ ముద్దుదాసిఁ
గాంచిదయమించి యాతఁడు కతము నెంచి. 24

తోదక॥ అనయంబు బుధప్రియుఁడాంగికములన్
ఘనధార్మిక చర్చల గ్రంథములన్
వినుచున్ గనుచున్ వినుపించెడు నీ
మనమేటికి వంతను మ్రగ్గునిటన్? 12

తోదక॥ పగుపుగ విచ్చిన పద్మముకంటెన్
హారువగు పూర్ణహిమాంశునికంటెన్
నిరత వికాసమునిండిన మోమా
కరణిఁ గరమ్మునుఁ గందెదు నేలా? 26

కం॥ ఎన్నెన్ని సభలలోపల
నెన్నెన్ని విషంపుఁబ్రశ్నలిడుచున్నను నీ
లన్నవుల నె ఖండింతువు!
యెన్నఁడు లేనట్టి వంత యెటువచ్చె నిటన్! 27

ఉ॥ సారెకుసారెకుంగనుల జారిన యశ్రుకణాళిపైటపైఁ
జీరగజారి ముత్తెములు తిన్నఁగదీర్చిన మాలవోలె పొ
ల్పారుచు నెంతొ వింతయగు నందము నీకొనగూర్చె నిట్టులీ
దారము లేని హారము నితంబిని నీకెటువచ్చెఁ జెప్పుమా!" 28

కం॥ అని మహిళామణిఁ బ్రశ్నించిన
నిట్టూర్పు తెచ్చుకొన్న చిఱునగవున నా
తనిఁగాంచుచు "తద్ధేతువు
వినుపించిన నార్తిఁ దీర్తువే" యన, నతఁడున్. 39

గీ॥ "అనువుఁగనికూడ మిత్రుని యార్తి వినుచు
హాస్యమును గూర్ప యత్నించునట్టివాని!
చెలిమి చెలిమియె విడఁదగు చెలిమికాని
నాకెతర్కమైన నీదు వంతను లయింతు" 30

కం॥ అనుచున్న యతని ధీరవ
చనముల నోగయింత తేటి చంద్రాస్యయు నె
మ్మనమును దిటవుగనోసరిచి
కొని తా వచియించె నతనిఁగూరిచి యిట్టుల్! 31

భూతిల॥ "నచ్చెలి! నీయుభయంపువాక్యములు సొంపొ నాడను ప్రాణ, మీ
ముచ్చనఁబూర్వము పల్కియుంచిన మద్గ్రియుండాన శోకపుం
జిచ్చునలోఁబడి యుంటఁగాఁగదరా! ఇంకెందుకు నాకు, నీ
విచ్చిన వాక్కుఁదలంచుచున్ సుఖమొందుచు నీ శేషముంటినన్

తోటక॥ ఆడినఁ దప్పని యాధ్యుఁడవై యెం
దోడని ధైర్యము నారిధి పొటన్
వీడక నిల్చితి నీవచనాళిన్
నేఁడిఁక నాడను నిట్టిగ యెల్లన్! 33

కం॥ ఇరువురి హృదయములందును
బరిమితిగనరాని భావకంపము లింగుల్
దొరలుట, నొక కొంతతడవు
వఱలిరి మాటాడఁగనుచు వారలిరువుర్॥ 34

గీ॥ వివిధభావాళి వీచుల బిట్టు గొంత
కాల మిరువురి మనములు నోలలాడ
వసతి దొరకొని దీనభావంబుతోఁడ
నతని ముఖమును జూచుచు నసిరె సింబల. 35

మ॥ "నిరతమ్మున్ భవదీయనిష్టుల గుణానీకంబు, ధైర్యంబు సుం
దర హాసంబున నేసనుస్వానైవన్ దగ్గంబుమన్ జేల్చుచూ
దిరఁ బ్రిస్తావనలందు నెల్లపుడు నుద్రేకంబుతో నెంచు న
ల్లరుఁ బల్కన్ విని బిట్టు మైమఱతు నుల్లంబుల్లసిల్లం గడన్. 36

శా॥ నీవే దైవమటంచు లోఁదలఁచుచున్ నిన్నేకదా గోరి నా
భావంబందు గణించుచున్ ద్వదనుకంపామాత్రమే యాఁతగా
జీవంబున్ వహియించియున్నదాన గాసిందోఁచి వార్ధింతు నెం
తే విస్పష్టముగా నిగూఢగతి నిన్నంతెంత ప్రార్థించినన్ 37

చ॥ తెగువను నీవు నాస్తికుల మదీయమనంబును విప్పి వాదు స
వ్యగ వినిపించి నా విపుల వాదము చేసయినన్ ద్వదీయ చి
త్తగత మహానుమానము నధఃకరణం బొనరించి నేఁటితో
జగతిని సౌఖ్యమొందుటను యంతము నొందుటొ తెల్పఁబూనితిన్.

గీ॥ దిష్టసుమ్ము, విశదమ్ము తెల్పిరంటి
నేఁడు సద్గురుస్వామి నన్ను సఖుండ!
నన్నుఁ జేకొన్న నీకు రాజన్న ఘనత
వినవలెనె తెల్పుమంటి నీకెన్నఁ గలుగు? 39

చ॥ భువి విషయంబులెన్న సుఖపుంజము లంచు గనంగఁ జాలియున్న పూ
ర్వసనుల సౌఖ్యమూలగనక, సకలేంద్రియ వ్యాపారసుఖాలగ్రం
థనిధిఁ జూచి వానికి వృథాశ్రమమంది కనంగలేక పు
త్రసుత వ్యథఁ జేయుచేటికిఁ గడున్ బ్రతిభాయుతులైన వారలున్?

గీ॥ మూర్ఖజనములనొక మార్గమున నిలిపి
శాంతిభంగము గాకుండ సలుపుకొనుచు
శ్రీయుతంబగు ధర్మసూత్రోక్తిఁ బండితులకు
బంధముల్లేని స్వసుఖాప్తి బట్టి, హితుఁడ!" 41

కం॥ ఏతద్వ్యతిరేకిని ఘన
చేతోభావములఁ దెలియఁ జేసిన యాభా
మాతిలకముఁ బ్రీతిఁ గని
యాతఁడు పలుకం దొడఁగె నతి మృదులముగన్. 42

శా॥ "ఆనందంబని చెప్పఁ దెల్వనగు నాయానందరూపంబు నా
జ్ఞానంబంద్రిది సుసాధనంబును బుధుండాత్మన్ విచారించుటన్
గానంబోఁడిపుడీరుబల్కిన వ్యపానందంబు నానందమం;
దేమన్ సద్వృత్తి దాని నింద్రియజయంబే పూర్వరంగున్ గడున్.

గీ॥ అట్టి యానందమే మీరు నంటఁగోరి,
సుఖముగాఁదోఁచు నింద్రియసుఖము విడిచి
స్వీయ ధర్మచ్యుతిని మీరు చెందకుండ
బోధఁజేసితి మీకు నాబుద్ధికొలఁది. 44

చ॥ పొడమితి, రగ్రజన్మమునఁ, బూజ్యఁడు దండ్రి, మహాత్ము భర్తగాఁ
బడసితి రెగ్గులగ్గఁగను పొందితియున్ సహకారిగా, ధర్మమున్
విడచుచు మీరె సేయఁదగవే యిటువంటి యకృత్యము! మప్పతిన్
విడి యిటు లిందునందునెడి బేలగ నీవ్యథనంత నేటికిన్? 45

చ॥ సకల జనస్తుతప్రతిభ చాలఁగగల్గి, యమేయపాండితీ
ప్రకటిత సర్వలోకుల మవార్యజయాఢ్యులమున్ సభాస్థలీ
మకుటములంచుఁ బేర్వడిన మాన్యులమౌ మనమిట్లు చేసినన్
వికవికనవ్వ నీచులును నిందనొనర్పరె? నిల్వనెత్తుమే? 46

చ॥ చదువులు నేర్చి చెల్లఁ బలుసార్లు సభాస్థలి వాగుచుంటకా?
సదమల శాస్త్రవాక్యముల దాటుచు స్వీయకువర్తనంబు చె
ట్టిదముగ దాఁచి మిన్నకఁ గడింది నటించుటకా! బుధుల్ సభా
సదులకుఁ జెల్పుమాదిరిని నల్పి తరింపఁగఁగాని సత్క్రియన్? 47

గీ॥ జ్ఞానలవదుర్విదగ్ధుల సృష్టియున్న, మ
రప్పు లేఁడన్న ధర్మసూత్రముల తరమె?
యిన్ని యెఱిఁగిన మనబోంట్లె యిట్లు సేయ
నియతిఁ దప్పక మార్గులు నిలువఁగలరె! 48

ఉ॥ అందున ధర్మసూత్రతతి యజ్ఞులకేయని పండితాళియున్
మందులు పండితాళికని మానుచు వాని విడంగరాదు సు!
మ్మందరి నేకరీతి గఁడు హాయిగ మానవతన్ నిలంగఁ జే
యందగు ధర్మసూత్రతతినా విడనాడుట మానవలెండిలన్! 49

గీ॥ వేదవేదాంగవిదులైన విబుధులైన
వనములను మునిముఖ్యులైన ఘనులునైన
నొకటఁ జిత్తచాంచల్యంబు నొందుచుంట
సంభవముకాని దెనుదెంట నద్దుకొనరె!" 50

మ॥ అని యేమే మొదవించు నాథునుని, యాస్యంబెత్తి యాలేమ "స్వ
పసినట్టిల్ల పనుల్ సతంబు పరమేశాధీనమే కాని మ
ర్త్యసికాయంబులు సేయనేర్తురె తమంతం దామ? తద్దైవమే
మన యీసంగముఁ గూర్పకుండినఁ దలంపన్ నేర్తుమే యివ్విధిన్

కం॥ "కర్మాసీతము గాకిటు
లర్మిలి మన కెట్లుగలుగు ననిరుద్ధంబై?
కర్మను దాఁటగ నేర్చున
నిర్మాణప్రజ్ఞగలుగు నీరజభవుఁడున్? 52

ఉ॥ ఇంద్రియపంక్తి యొట్టిదుటి యింద్రియ కార్యము లెల్ల నల్పఁదా
నిందు స్రీడుకాన నందున నొకింతయు నంటఁగరాదు మర్త్యుఁడం
చుం డ్రిజగమ్ము లేక ముగుచొప్పున బిట్టు నుపన్యసింతువే!
సౌందర్యముగాఁదమంబు పెలుచన్ మదిఁ గ్రమ్మెనెయిట్లు వల్కఁగన్

గీ॥ ఆత్మఁడౌ వరు నెప్పుడనాత్మకార్య
మంటదని నీవు తెలియుగ నందువె కట!
లేనిదైన మాయాకార్యలీలఁ గూర్చి
శంక లేటికి! తమ్ము నావంక వేగ"! 54

కం॥ అని పలుకుచుఁ గడుఁదనియగ
జను మైఁ దలి కొంత పారణము సేయుచు నా
ఘనుఁడటు కొంచెము మూరముఁ
గని నిలువంబడి వదించె కాంతామణితోన్॥ 55

క॥ "ప్రజ్ఞా వాక్యములను గనుఁ
బ్రాజ్ఞులవలెఁ బలుకుచుండి నను పాపపుఁబనులన్
జ్ఞులనగు మనజులు విను
యజ్ఞానముగాంచ మిగుల నష్టముపొందున్. 56

క॥ అద్వైతశాస్త్రగతి భా
వద్విషయ విమర్శలను సలిపెను మీరే
తద్వైఖరి మసలుటఁగన
మద్వర్త్మ పరీక్షసేయు మానిరి యోగుల్. 57

క॥ ద్వైతంబిటు చేసెన గద
భావముతో సలుపనేలఁ బాపపుఁబనులన్?
దేవు మది విశ్వసించిన
చో వృత్తిసఁగాక యిటుల సుజనుల కతఁడే? 58

శా॥ దేవుండిట్టులె కోర్చియుంచునని మీ దివ్యానమున్ జేయుచున్
భావంబిట్టులుగోర్పునా దుగతుఁడై సద్భావ ధ్యానంబునన్, యీ
ద్వైతంబిట్టులె మేలసేయఁనని సన్యాసంబునన్ సాంఖ్య స
ద్భావింపంబడ మేలొ, మీకుసరియౌ ద్వైతంబులున్ జెంచవే! 59

ఉ॥ ఆపగరాక ప్రేఁబడు వ్యధాదులపట్టున, మానవేచ్ఛ తాఁ
బాపముఁజేయఁ బొల్పడెనుపట్టున, సాధుసుప్రీతిచారికా
ధ్యాపనలందునన్ మానవప్రియత్నము లేదను వాగతే సుఖ
ప్రాపణవేళనందురె? యంతరభావన వారియున్నదే? 60

క॥ సర్వావస్థలయందును
సర్వంబును యోగమనుచు సతతంబును ధ్యాన్
పూర్వక భావన లేమిని
శర్వాత్మను కృతఫలాప్తిఁ జయ్యననొందున్. 61

ఉ॥ ఒక్కటిఁ దన్ను బ్రహ్మము మఱొక్కటిఁ గర్తగ నిచ్చ నెంచు నా
టక్కరికెన్ని టక్కులవియో, దంబున లోకములన్ సృజించి పెం
పెక్కు చరాచరాత్ములను లయింప సమర్థతగల్గు దైవ మా
మ్మక్కట! ఘోరములొందని మహాత్మునిగా నలవాని సేయఁగన్.

మ॥ చిరపుణ్యంబున జ్ఞానమొంది తుదిఁ దుష్టిక మోక్షమున్ బొందఁగా
నిరసింప జన్మము నొంది యందును సరుం జేరీతి దుష్కర్మమున్
బొరయునే; లోకహితార్థ కర్మగతులన్ బొల్పారుఁగా కెప్పుడున్!
వరుసన్ యోగులు యోగులన్ బిలియఁ బైనల్ శేషమెట్లుండెడున్!

కం॥ ఇది యాత్మ యిది యనాత్మయు
నిది నిత్యము సద్విమోక్ష మిది నిజమని యు
ద్బోధ సంగోపడు మానవులకుఁ
బోదలెడునె యకృత్యకరణబుద్ధులు మఱలన్! 64

ఉ॥ చేసినఁ గార్యగాజినటఁ జేరియొతీలును తత్ఫలంబు, సేఁ
జేసినఁ జేయకుండినను జేయనివాఁడ నటంట చెల్లునే!
చేసినఁ జేయుచట్టుఁడుగఁ జేసెడ శక్తిని యోగబుద్ధిచే
భాసిలఁగల్గు నిష్క్రియుల ఫక్కని బొందినఁగాక సైఁదలీ! 65

పంచ॥ అనాత్మయంచు, నద్దిసేయునట్టి కార్యమంచు, నా
త్మసంచు, కర్తమంచు, నంటనాడడంచు, నిట్టులీ
ఘనప్రపంచ లీలలెల్లఁ గాంచువాని కుంచవే
యనారతాత్మయోగుఁడైన నంటనుండు కర్మముల్॥

గీ॥ ధర్మమర్మంబుల, నకర్మమర్మములనుఁ
నర్మిలి నెఱింగి వర్ణాళి కర్మ మొందు?
నద్వితీయస్థితినిఁ గ్రాలు టబ్బఁగలదె
యలఘువశ్యాత్ములైన పుణ్యులకుఁ దక్క? 67

సీ॥ ఇంద్రియార్థములయం దింద్రియాళి చరింప
మేలటం చింద్రియలోలురగుచు
అంతరాత్మ ప్రబోధానువర్తులమంచుఁ
జిత్తప్రబోధలఁ జిక్కి చెడుచుఁ
గర్మంబుల ఫలంబు గలదు హానుదుమంచు
సత్కర్మములమాత్ర సలుపవిడుచు
కర్తృత్వమర్మంబు గమనింపనేరక
జడతనహంకృతిఁ జాలఁగొనుచు.

గీ॥ తన కతీతమౌ భావాళి తత్త్వములను
దోఁచినటులెల్ల నూహించి తుట్టతుదకుఁ
గడు నికృష్టులై యెందరు చెడుటలేదు
పండితులు పామరులుకూడ, పద్మగంధి! 68

ఉ॥ ఘోరముగాఁ బశుత్వమునఁ గూల్చెడి దీని నిజమ్ముగాంచమిన్
గేరుచు మూర్ఖపాళి యిది కేవల భౌతికమైన వట్టి శా
రీరక కార్యమంచు నొనరించిన జ్ఞానము సంఘమున్ జెడన్
నేరదటంచు నెంచి యతి నీచతమంచుఁ గలంచు సంఘమున్. 69

మ॥ మనుజుండింద్రియనిగ్రహంబుఁ దెలివిన్ మాసత్యమున్ యోగ్య వ
ర్తనమున్ లేక చెలంగుచోఁ బశువనన్ దజ్జంతువెంతేని యే
ద్పును జంత్వాళి తదర్హరీతిని చరించుంగాన మర్త్యుండుగా
జననంబంది తదన్యరీతిమను నీచప్రాణితోఁ బోల్పుటన్. 70

మ॥ వనమందొంటిగ ముక్కుమూసికొను నవ్వాతాంబు పర్ణాశనుల్
మునులౌ నైతము నిచ్చఁ ద్రిప్పి వెతలన్ ముంచన్ సమర్థంబు కా
వునవే కాదొకొ తద్భృషీకమున నెప్డున్నెమంబూన మే
లని విజ్ఞుల్ వచియించు రెంతయును నవ్యంబౌ హృషీకాళిలోన్"

కం॥ ఈలీలఁ బలుకు పలుకుల
నాలోల విశాలనేత్రి యాలించి కనున్
లీలా మోహనకర నే
త్రాల జలము జాలువారఁ గ్రమమున ననియెన్. 72

కం॥ "ఇన్ని యెఱిగిన నీవది యేమొ కాని
ప్రేమతత్వంబు గ్రహియింపవే!" యనంగ
"యిన్ని యెఱిగిన మీరది యేమొ కాని
ప్రేమమోహాభేద మెఱుంగరే" యనంగ. 73

మ॥ "ధనవిద్యాగుణకీర్తి భోగతతి సౌందర్యంబునన్ మిన్నవై
ఘనచాతుర్య కళావికాస రుచులన్ గన్గొన్న నిర్ద్వంద్వవై
వినుత ప్రాభవవై యనన్య నరసంప్రీతాత్మనౌ నాకడన్
మనమున్ నిగ్రహమిట్లు సేయనిఁక సంపాదింతువే యర్హులన్? 74

చ॥ అనితరసాధ్యవై యతివినింద్య చరిత్రవై! చిరం
తన ఘనపుణ్యసాధ్యను స్వతంత్రనుఁ ద్వత్సమలక్షణాఢ్యవై
మనియెడు నాకడన్ మనసు మార్చఁగఁ జూచెద వేల? దానినీ
వెనయుచు మీదుకట్టుటిఁక నెవ్వరకై వచియింపు, మిత్రమా? 75

మ॥ సహజంబైన త్వదీయ భూరికరుణాస్వాంతంబు నెట్లైన దు
స్సహమౌ మద్వ్యథ నీకుఁ జెల్పి కరిఁగింపంజాలనేయంచు జూ
సహియింపన్ గనియుంటి బొందినసువుల్, సన్మిత్ర! లేకున్న నే
వహియింపన్ గలనే ప్రతిక్షణయుగ పాలింపు భారంబిటుల్! 76

చ॥ అన నిఁక నేమి కద్దు! తనువంతయు నీదియ, నాకు నేనుగా
ననుట నొకింత చుల్కనగ నాత్మఁదలంచెదవింతె కాని నా
తనువుననున్న తాపము విధమ్మును గ్రన్గొన వాడు దాన నే
మని యిఁక నాఁడు దానను! ద్వదాజ్ఞకు బద్ధను మిత్రసత్తమా! 77

ఉ॥ తెంపరిగాఁ దలంపకు మదింగల భావముఁ దెల్పుచుంటి, నా
లింపుము, నా ప్రయత్నము ఫలింపగఁజేసి రయమ్ము నామనః
కంపముఁదీర్పకున్నఁ బ్రకాశితమై హృదయమ్ము నీయుర
శ్చంపకమాల నేవలఁచి చయ్యనవ్రీలక మానదిత్తఁ జేక. 78

కం॥ కడు నమ్మి నిన్ను నీకై
వాడఁదసమర్పించినట్టి యాతని నబలన్
గడుఁగడు ననన్యగతికన్
విడువన్ దమకించు నెడల విధినిను విడునే? 79

ఉ॥ ఎమ్మెయినైన నన్నిపుడు నీవు గ్రహింపక త్రోసిపుచ్చి చో
నమ్మి చరించు ప్రాణిని వినాశనముం బొనరించు మేటిదో
షమ్మును స్త్రీని హత్య నిటు సల్పిన దోషము నిన్ను జుట్టవే
పిమ్మట జాలినొంది దురపిల్లెద వేమి ఫలంబొ చెప్పుమా! 80

గీ॥ ఆర్తిఁదీర్తునటంచు నీవాదియందు
వాక్కు దానముజేసిన వార్తనైన
నెదను దలపోసి వేగనన్నేలవేల
యనృతమాడుట యుర్హమే యనఘ నీకు. 81

గీ॥ జ్ఞానుల, కముఖ్యము మనకశక్యమనియుఁ
బలుకవే యిట్టి దమము పూర్వమున!" ననిన
"జ్ఞానులకు ముఖ్యము మనకు శక్యమనియు
బలుకనే యిట్టి దమము పూర్వమున!" ననిన. 82

కం॥ చీకాకుఁ జింతఁజిదుముడి
నా కాంతామణి కడిందియుండె నతఁడు త
న్నాకరణి నొప్పకుంటను,
స్త్రీకేర్పడు గతికి మఱియుఁజింతించి యనెన్. 83

చ॥ "అతులితజారుఁడున్ ఖలుఁడు హంతయు మూర్ఖుఁడునైన భర్తయు
ద్ధతిని విడాకులిచ్చిన సదంగనయైనఁ బురాకృతంబునన్
బతినిఁదొఱంగి ప్రాప్పడెడి బాలికయైన మఱొక్కయోగ్య స
మ్మతిఁగొన రామికంటెను నమానుషశాసనమేది మేదినిన్. 84

మ॥ సవికారంబయి యధ్రువంబు సతతాసత్యంబునౌ లోకమం
దు వికారంపుఁబనుల్ పొనర్చినను నేదోషంబులే నట్లు క
ల్గు విశుద్ధంబగు నంతరాత్మగల నీకున్నారు? నోనెచ్చెలీ!
భువిపై వర్తనకంతరాత్మకు నెటుల్ పొల్పారెదున్ జోక్యముల్? 85

కం॥ అని పరిపరివిధములఁ దన
యనుతాప మెఱుఁగఁజేసి ప్రార్థించెడి యా
యనుపమ సౌందర్యఖనిని
గని కరమునఁ గనికరమున ఘనుడు వచించెన్. 86

ఆ॥ "భర్త జారుఁడంచుఁ బడఁతి జారిణియౌచు
నీచుఁడైన నామె నీచయగుచు
నొకరికన్న నిట్టులొకరు హైన్యమునొంద
శాంతియెట్టులెసఁగు సంఘమందు? 87

గీ॥ తర్కమును న్యాయ ధర్మశాస్త్రమ్ములెపుడు
నుత్తమపథంబు నెఱిఁగించుచుండుగాని
దయయుజాలియుఁ బక్షపాతంబుగానునె?
యెట్లు వశిఁబోలఁజాలు నైహికసుఖైషి? 88

మ॥ మది సంస్కారములేక యేపనిని సమ్యగ్గీలమైఁజేయలే
మది సంస్కారమునీయుకే విడదు చేయంబూను నవ్వాని, నె
మ్మదికిన్ లొంగక కర్మముల్సలుపు శుంభద్యోగినిన్ దక్క, యే
మది యట్లాడుట! సర్వశాస్త్రములమీఁకై మార్పనూహించియూ? 89

గీ॥ కలిగి కర్మంబుచేత, లేక కడు లేమిఁ
బాధనందెడు మూర్ఖునిభాతి మీఱ
భర్తయుండియు నిటు వృథావ్యథను మిగులఁ
బడుట గలుగునె! కర్మంబువలనఁ గాక? 90

మ॥ అవినీతిన్ జెడి శోక కష్టముని రోయంబోక మర్త్యాళి సం
ఘవినిర్దిష్ట నిబంధనావళులఁ జక్కన్ నిల్పుటల్ గాదె తా
రువిశేషాఢ్యులుగా మృగావళినిఁ బేర్కొంగాంచఁగాఁగన్గె! స్వే
చ్ఛవిహారంబును సల్పుచో నెటులు శ్రేష్ఠత్వంబు పొల్పారెడున్! 91

ఉ॥ అందమునందు సద్గుణములందు ధనాదులయందుఁ బుట్టియం
దుం దమ కంతొ నచ్చి పతిఁ దామె గొన్న సమస్సుఖంబులం
దుం దులతూఁగి యారిపుమ దుష్టపథంబుల దుఃఖజాలముల్
పొందుటఁ గాంచజాలి యొదవున్ గద యేరికిఁ గూడ సోదరీ! 92

ఉ॥ భర్తనుపీడియున్న నిటువంటి యకృత్యము లేమిగాదె స
తీర్తి యొకర్తె యాకుఁ గడు దీనికి నేమిఁక మీరు భర్తతో
వర్తిలియార్తిఁ డీఱ శుభవర్తనలై విలసిల్లు, డాతమన్
బూర్తిగ మిమ్ము నమ్మునని పూర్వము సేవిఁ యుంటి నెంతయున్. 93

చ॥ పలువురిలోన మిక్కిలి పరిభంగొను మాదు పరివర్తనంబు ని
చ్చలు మహనీయమై పరులు సాకెకనుంగొని వారివారి వ
ర్త్మల నవరించుకోఁ గలుగు మాదిరి భాసిల మేలు కాదె! యొం
దుల సభఁ బల్కువాడిటు విధుల్ విడునందున హైన్యమేకదా. 94

ఆ॥ మేడిపండుమాడ్కి మెఱయు జగత్సు
ఖంబనుచు వినుచు సభలననెను మనము
అట్టిదానికొఱకు హాస్యాస్పదమ్ముగా
నిట్లు చేయఁజూచుటేమి తెన్న! 95

ఉ॥ రాలును జెట్లులుఁ బసులు రమ్యఫలంబుల వాంఛ దీఱ నే
కాలము నిచ్చు రాజ్యము నఖండజయోన్నతి నేలు శక్రుఁడుఁ
బేలగ దైన్యమున్ గనుట విశ్రుతమౌ రిపువర్గమందు నీ
లీల నొకంటఁ జిక్కి ఋషిలీలఁ దలంగుటఁ గాదె, సోదరీ! 96

చం॥ అమలవియన్నదీజలములందు విదూపలవేదులందు ని
త్యము సురభూజమూలముల నచ్చరలేమలతో ననన్య సా
ధ్యమయిన నందనంబుల విహారము సల్పుచు దేవమానులా
విమలసుఖంబులన్వడి తపించుట దేనికొ, యెంచిచూడుమా! 97

గీ॥ అమలమై శాస్త్రసంస్కృతమైన నీదు
స్వాంతమిటు పాపమును జేయఁ బాలుపడుట
పరిణతమౌ చెయుములపు సంపర్కమున ని
కాన దానిసిగాంచి మేల్కనఁగ మేలు. 98

ఉ॥ ఎల్ల మనుష్యసంఘమున కేదొ యొకానొక దోషవేళ యం
దుల్లము సంచలించుటది యుండును గాని వివేకదృష్టిచే
మెల్లగ దాని నీశ్వరుని మీఁదికిఁ దేవలె, నిందుచేఁగదా
పల్లవపాణి కొంతరిని వాసము కూడదటండ్రు పండితుల్!" 99

కం॥ అని యిటులాప్పైఁదలి వ
ర్తనఁగనఁబడు నైచ్యమునకుఁ దద్దయు విద్యా
సుసిశిత నైపుణికిని విం
తను గొని తాఁగృపను గొనమి తప్పని యంటన్. 100

కం॥ "కృప మొదలగు గుణముల న
ష్టపాశములుగాగ వినమె శాస్త్రములందున్?
కృపబూని మిమ్ముఁ గొనమిని
విపరీతమటందు రేల వివరింపకయే! 101

కం॥ పూర్తిగ శక్యంబగు నెడ
నార్తిని నేఁదీర్తుననుచు నాడితిఁగానన్
వర్తిల్లదన్యతనోషము
వర్తనఘార్తంబు సేయునార్త వినమిచేన్" 102

కం॥ ఇంకను నేమేమిఁయు యా
పంకజదళ నేత్రఁగూర్చి భాషింపంగా
నుంకించెడి యాంతసిఁగని
సంకటపడి పలికెనిటులు చంద్రానసయున్. 103

కం॥ "శ్రోత్రాదీంద్రియములకే
మాత్రము లేకుండెడు నియమంబుల వేలా
చిత్రముగ దీసి"కని గడు
నాత్రముమై వాఁసిగూర్చి యడుగుచు మఱియున్. 104

చం॥ "ఇరువురికెట్టమైన నెటులేరికి దోషముకల్గు"నంచు బి
త్తరివచియింప నాఘనుఁడు "తత్త్రియ నిర్వాదయందు మాత్రమే
పటిలక సంఘమందుఁగడు బాధ్యలియున్ ఫలమున్ బొసంగులో
నరయుము దీసి సత్యము ననంతవిధమ్ములు"నంచుఁ బల్కుచున్.

చం॥ "అనిలజలంబులాకులను నాకలికిందిని కాన మ్రిగ్గు నా
ఘనతరచిత్తులౌ సినుపకచ్ఛడముల్గలవాసి శేఖరుల్
మునుకొని యిందుజారితపముల్ బహురీతులఁగోలుపోయినం
దున నె తదింద్రియమ్ముల కనూనముగా నియమంబులుండుటల్

మ॥ అమితాకర్షణ దక్షనిస్తుల సరోజాక్షీకటాక్షాఖ్యలో
హామయప్రోద్భల శృంఖలాపటల బద్ధాత్ముండనైయె లేశమా
త్రము వీడంగనలేక వాసియును ధీరస్వాంతుఁడుం గూడఁ జి
త్రముగాఁ గూలఁడె కామినీ భృకుటి భృత్యశ్రేష్ఠుఁడై హీనతన్"

కం॥ అని పరిపరివిధముల నిం
కను నింద్రియనిగ్రహాది ఘనసిద్ధయోగ్యుల్
గనుఁ డాసుఁ గూర్చి పలుకం
జనుచుండఁగ నాగలేక చాన వచించెన్. 108

చం॥ సులలితమైన యాసుదతి సోయగమున్ మృదుహాసవక్త్రమున్
గులుకు మిటారిగుత్తపుఁ జనుంగవయీవియుఁ దేనెపల్కులున్
గలికి కడానిమేను నొడిగంపుఁ బిఱుందులు వానిసుంతయున్
జలనమునొందఁ జేయమిని నారియు వింతనుబొంది యిట్లనున్.

ఉ॥ పుంపులకన్న వేగముగఁ బోవునదై మరిరాసియైన యీ
యౌవనమేమి శాశ్వతమటంచుఁ దలంచితివో! పరుల్ గనం
గావశమింత కాని ధనగౌరవరూపమతి ప్రభావకో
భావతినైన నన్నెటులవజ్ఞయొనర్చెదవో మనోహరా! 110

చం॥ లలనగ జన్మమందిన ఫలంబు నిజంబుగ నిన్నుఁబోలు ని
స్తులగుణరూప భాసురునితో జతఁగూటయు, నీవు పూరుషా
వళిఁగల సత్ఫలంబు సమవైభవరూప వయఃప్రభన్ ననున్
గలిసి సుఖాబ్ధిఁ దేలుటయుఁగాదె, తలంపుము! ప్రాణనాయకా!

చ॥ పురుషభవమ్ము నొంది పెడబుద్ధులలోఁబడి కామినీ నిరం
తర పరితాపదాయక మనంబులనుంటయుఁ, గోమలాంగులి
కఠరణిఁ బరాభవానలశిఖా పరితప్తులనౌట సృష్టికే
కరము విరుద్ధమంచు మదిఁగాంచవదేల రవంత, నెచ్చెలీ! 112

మ॥ ధృతిసాధ్యంబునతీంద్రియం బతుఁ ముక్ దివ్యానుభావ్యంబుఁబూ
ర్వతపస్యాధిఫలంబు కర్షిఁసురేంద్రంబున్ మహామోహానం
బతి సౌఖ్యంబునునైన ప్రౌఢ వనజాస్యాశ్లేష భాగ్యంబు నీ
మతికిన్ నూతనమౌట జంకెదవుసుమ్మా, కామినీ మన్మథా!

మ॥ అమరేంద్రుండన నేల నీవిపుల మాయాకన్యయా వెన్నుఁడుఁన్
విమలుండై మనసమ్ములన్ననెను నానిస్త్రీముఁడై శంభుఁడున్
భ్రమలన్ జెందుచుఁ గామినీ కుచపరీరంభంబులన్ బిట్టుమో
హములన్ జెందు కథావళిన్ వినవె, నీవాలోక! మిత్రోత్తమా!

మ॥ కులుకుంగుబ్బల రొమ్ముఁగుర్త్తుచుఁదమిన్ గ్రొమ్మించుమైఁదీవని
శ్చలరీతిన్ నిను బిగ్గఁజుట్టి యధరోష్ఠస్ఫీతపీయూష మొ
ల్ల లనద్రిప్పి జూటనిచ్చి సతిలీలన్ నీకు ముద్దిచ్చు సి
స్తులభాగ్యంబొక సారి యిచ్చిన నిపంజాడంగ నీశక్యమే! 115

చ॥ అడుగక వచ్చుసౌఖ్యముల నవ్వలఁద్రోయుచు జీవసంబు సి
వ్వడువున వంతముంచుట యభావ్యము సూ, జలజాతనేత్ర! చేఁ
బడ జతనంబుసల్పునను వంటి మహామహిమాభిరాను నే
పడయుదు వేని కాంచు సెంటువంటి సుఖోన్నతులందనేర్తువా!"

చ॥ అని స్మరముక్త బాణహతి నాతనిచెంతకుఁజేరి పొంగు చ
న్నొనలురమందుఁగుర్చిచ్చుకొన మోహనలీలఁ గవుంగలించుచున్
దనతమిదీరహస్తములఁ దద్దబిగించుచు వాని ముద్దిడన్
ఘనుఁడతి విస్మయంబుగనె కౌఁగిలిపిడి తలంగెదూరనై. 117

సీ॥ కస్తూరికాగరు ఘనసారకుసుమాది
గంధప్రితతి ఘుమఘుమలుగాని
అఖిలప్రపంచ మోహనకర మృదుయుక్తి
కలితవాక్కుల బెళబెళలుగాని
వనగతమానిరాడ్ స్వాంతకంపన చణ
కంకణంబుల గలగలలుగాని
బిగి చన్నుగవనొత్తి జిగిమించెడి పయంట
లలిసరిగల జిలజిలలుగాని

కలకలలుఁగాని సతి మిలమిలలుఁగాని
కలికి కులుకును బెళుకునుఁ దళుకుఁగాని
చలన మొందింపలేదు తత్స్వాంతమింత
ఇద్ధనిగ్రహంబున భీష్ముఁడేమొ యతఁడు.

మ॥ వనితల్ చెంతనులేనివేళ మహావైరాగ్య మేపారువా
రును చెంతన్గలవేళఁగూడ నటులే ధ్యానంబుగానిల్చువా
రును నుండన్ జననోపుఁగాక యెటు వయోరూపప్రభాయుక్తయౌ
వనితారత్నపుఁ గౌఁగిలింబడియు నిల్వన్ నేర్తురే యెవ్వరున్!

శా॥ ఏ ఘోరవ్యథలున్ మహాసుఖము లింతేనంటఁగారాని యా
శ్లాఘాపాత్ర పథంబునన్ మనెడు విజ్ఞానిన్ గలంగించునే
మోఘంబైన ప్రపంచదుఃఖసుఖముల్! పూర్ణంబుగానిట్టి స
ర్వాఘంబుల్ విడఁగానె భూరి మహానీయానంద మేపారునే.

కం॥ ఆనందము రుచిఁగనుఁగొన
కూనఁడు రాగాదివిరహితోన్నతపథ మా
యానందము రుచిఁగనుఁగొనఁ
డూనక రాగాది విరహితోన్నతపథమున్. 121

కం॥ కావునఁ బడుచున్ లేచుచు
నీవివిధవికారముల జయింపఁగవలెఁ దా
నీ విమలసౌఖ్యమందగ
నేవాఁడుదలంచు నామహీజనుఁడెల్లన్. 122

శా॥ ఆరీతిన్ గడు దూరగుండగుచు నయ్యబ్జాక్షి నీక్షించి యా
ధీరుండిట్లను "నిట్టి సాహసప్రవృత్తిన్ జేయువారంచు నే
లో రవ్వంతదలంచియున్న నిటులీ లోగింటికే తెంతునే?
యో రాజీవదళాక్షి! యిట్టికుగతుల్ యోగ్యంబె యోచింపుమా"

మ॥ ఇటులెన్నే కఠినోక్తులాడి యతఁడా యిక్కన్ నడిసెన్ పిడుగుఁబో
వుటయున్ వానికరమ్ము వట్టి యనఁబోవుగా లేమయే మో! హుటా
హుటి నాతండు విదల్చి వేయుటయు తద్వ్యాపారమహా మోహా మొ
కట్టట తో కాబ్ధిగనంత కోపశిఖగాఁగన్ మాటి నోక్కన్ముడిన్.

మ॥ మొగమెల్లన్ గడునెఱ్ఱనై కనుల నిప్పుల్ రాల మైఁగంపమొం
దఁగఁబల్కుల్ తడఁబాటునెందఁగమహా దర్పంబునన్ గ్రోధమూ
ర్తిగ నిల్వంబడి 'మత్కృధాజ్వలనశక్తిన్ జూడ నుంకింతువేన్
బెగడున్ జెందక నిల్వుమా'! యనుచు వానిన్ గోపదృష్టిన్ గనన్,

చ॥ "ఘనమని యేపథానమెలఁగంగ శ్రుతిస్మృతియుక్తి దృష్టులన్
గనుఁగొని నిర్ణయింతు మటుకాని లెడుచో నటులుంటచేతఁ బై
కొనెడు సుఖాసుఖమ్ములనుగూరిచి కుందుటకాని భీతిచే
మన పథముల్ దలంగుచు భ్రమంగొనఁగాని జడత్వమేసుఁడీ!

చం॥ ఇలవిషయంపు ధ్యానమున నేర్పడు గామము, కామతీవ్రతన్
గలుగును గ్రోధ; మందునఁ బ్రిగాఢపుఁదీవ్రత, యంతవిస్మృతిన్
జెలగెడి, నంతబుద్ధియె నశించు నిఁకన్ సకలంబు నాశమై
నిలిచెడినన్న సామెతను నిల్పిరి మీదగు వర్తనంబునన్" 127

చ॥ అని వచియించి యాతఁడు బయల్వనఁబోయెడువేళ నాసరో
జనయన బిట్టుదైన్యము విషాదమునున్ గ్రుధయున్ దలిర్ప, హా
యని కఠినంబుగా నఱచె నారవముల్ విని వీధివారు భృ
త్యనిచయముల్ గడిందివడి నచ్చటఁజేరి కలంగి చూడగన్!

చ॥ ఇరువురి పూర్వగౌరవములెల్ల రెటింగరె యాటచేత నె
వ్వరవున నెంచలేక కడు వింతనుబొందెడివారు కొందఱున్
బరపురవాసి యాతఁడు జవానఁ బలాయితుఁడౌనుఁబట్టుఁడం
చరమరలేక కొందఱని రాడిరి గొందఱు చిత్రికీతులన్. 129

మ॥ కడకాగుంపున గొందఱాతఁడను వాక్యంబేమియుఁ గర్ణమం
డిడ కావిప్రబలప్రయోగమున నెంతేఁ గ్రూరులై బందిచే
సెడు యత్నంబును జేయ నందొకఁడు వాసింగన్న ధీశాలి యె
క్కుడు కష్టంబున నాపి రచ్చకతనిం గొంపోయె నేర్పొప్పఁగన్

చం॥ భయపడ లేదు ఘోరమిది భావ్యముగాదన లేదు దోష ని
ర్ణయ మొనరింపు డిందులననంగను లేదు తలంక లేదు దు
ర్ణయగతిఁ బైకివచ్చెడు జనంబులు లెక్కకు నెక్కుడైన ని
శ్చయ మృదుహాసమున్ విడక చక్కననిల్చె సుధీరచిత్తుఁడై.

కం॥ పాపమ్మును గర్హింతురు
పాపులు పాపంబుఁ జేయఁ బాలుపడెడి యా
పాపమునకు జాలింబడు
నే పాపిని దూరఁబోవఁ డేపండితుఁడున్. 132

శా॥ వైదుష్యంబు కలంత నేమియగుఁ! దద్వైదుష్యమున్ నిర్మలం
బౌదారిన్ బొదలంగనీక యితరంబౌదారినిన్ వాడుచో
నా దేశంబున కట్టివారికినిఁ గీడౌ జుమ్ము విద్యుక్తశ
క్త్యాదుల్ నేర్వమిఁ జేతికత్తి వలనన్ బ్రాప్తించు కీడుంబలెన్.

మ॥ ఎపుడేరీతిగనేది ప్రాప్తమగుఁ దత్కృత్యంబు మేలంచునున్
విపరీతంబునటంచు నెంచకయె శావించున్ నరుండొక్కఁ, డె
ల్లపుడున్ సత్యపథంబునన్ నిలిచి లాభాలాభముల్ గాంచి మా
రుపులం జెందక యాశయంబు విడకారూఢుండొకం డయ్యెడిన్.

-: భూ తి ల క :-

భానుకులాబ్ధి సుధాకరా! సురవైరి నాయక భీకరా!
దీనజనావళి పోషణా! ఘనధీరసన్నుత భాషణా!
మానిమనఃప్రియకారకా! శ్రుతి మస్తకావనిచారకా
జానకిత సద్గుణ భాస్వరా! వరమైథిలీ హృదయేశ్వరా!

మత్త:- పారిజాతవిలోచనా! నిజభక్తపాపవిమోచనా!
గీరథీయుతరంజనా! హరదేవకార్ముకభంజనా!
వైరిభీకరభంజనా! వరభాస్కరాన్వయమండనా!
వీరసద్గుణభాస్వరా! పృథివీభవా! హృదయేశ్వరా! 136

తోదక:- నీరజసన్నిభ నిస్తులగాత్రా!
సూరిజనస్తుత శుద్ధచరిత్రా!
సారససంభవ సంస్తుతిపాత్రా!
వారిజబాంధవ వంశపవిత్రా! 137

ఇది శ్రీరామానుకంపాకటాక్ష లబ్ధకవితాధారేయ కౌండిన్యగోత్ర
పవిత్ర ముత్యవంశపయఃపారావారరాకాసుధాసిలయ కామే
శ్వరాంబా సూర్యనారాయణార్యతనయ విబుధ
విధేయ శ్రీ సుబ్బరాయప్రణీత "విదుషి"
కావ్యమందలి పంచమప్రకరణము
స మా ప్త ము.



శ్రీ

వి దు షి

ష ష్ఠ ప్ర క ర ణ ము.

క॥ శ్రీకర! నిర్వాణపద
శ్రీకర! సద్భక్తజన వశీకర! సమ్మో
దాకర! దీనదయాపర!
కాకుత్స్థాన్వయపయోధి ఘనశీతకరా! 1

క॥ "శ్రీమద్వాణీగిరిజా
శ్రీ మహిళారూపములు నశేషజగములే
క్షేమంకర రక్షించునో
యామహితమదీయకృతి ఫలాఢ్యగఁ జేయున్! 2

క॥ శ్రీమంతుండును సేవిత
ధీమంతుఁడు నీలమేఘ దివ్యఘనవపు
శ్రీమంతుఁడు ధృతి గిరిరా
ట్సామంతుఁడునగు రమేశుఁ జక్కఁ నుతింతున్. 3

గీ॥ అతులితాధర్మతిమిర మార్తాండుఁ డెవఁడు
ధర్మసంస్థాపనక్రియా దక్షుఁ డెవఁడు
సకలజంతు సంరక్షణ చణుఁ డెవండు
వాఁ డెప్రోచుత నను ధర్మపథమునందు! 4

గీ॥ వేదవేదాంగములనెల్ల విపులకీర్తిఁ
దెలియువాఁడని శశికాంతు చెలిమిసేయ
నడచినడిపించి స్వార్థంపుఁ జెడునపేతలఁ
ద్రిప్పియెటో శ్లోకముల సమర్థించునవ్వి. 5

ఉ॥ నాఁటికినాఁడు తత్సఖుఁడొనర్చెడు కార్యములన్ గనన్గనన్
బాటవమొప్ప నాతఁడు సమర్థనఁజేయుచునున్నఁగూడ నా
కేటికో యంతరాత్మకొక యింతయునచ్చక యుంట మాటికిన్
మాటికి వెనక్క లాగుమది మత్సఖునానతిఁజేయు పట్టులన్. 6

గీ॥ తెలియనిశశుండు పనులేవిసలుపునట్టి
చెట్టపనులను స్వార్థమ్మె దిట్టబిట్టు
లెస్సగాఁజేయుచుండెడు లీలఁగాంచఁ
దెలివిఫలమేమియని శంకకలుగునాకు. 7

ఉ॥ భూతహితార్థమై పలుకు బొంకును సత్యఫలంబొసంగుఁ ద
ద్భూతభయప్రదంబగు ప్రభూతపు సత్యముబొంకె యగు నె
న్నో తెరగుల్ వచించి కడునూఁనముగా జరియించుచుండు చెం
దాతఁడు ప్రోత్సహించుట మహాద్భుతరీతిగ నాకుఁదోచెడిన్"

కం॥ పీనంబగు వక్షంబు న
హీనంబగు నాకృతియును హేలాగతియున్
దీనపుఁజూపును నీశా
ధీన స్వాంతమునుగదుర ధీరుఁడొకఁడటన్. 9

మ॥ అటవీమధ్యమునందుఁబాడుపడు గేహంబందుఁగూర్చుండి తా
నిటు లేమే మొతలంచికొంచు క్షణమట్టేయాగి సర్వేశ్వరున్
స్ఫుటభక్తిన్ మతిధ్యానమున్ సలిపికొంచున్ గూరుచుండంగఁ ద
ద్భటుఁడొక్కండట కేగుదెంచెను జయధ్యానంబుఁగావించుచున్

ద్విపద॥ "జయజయమొకమీఁద జయబలుసోమ
జయసంగమస్నేహ, జయసీటుకాడ" 11

కం॥ అని పలుకుచు నాతనియెదు
టను సాష్టాంగంబుపడు భటప్రవరుని గ
న్గొని యిటుపలుకఁగఁదొడఁగెను
గనికరముదలిర్ప మిగుల గౌరవమొసఁగన్. 12

మ॥ "సినుసీజట్టు ప్రభుత్వమునకుఁ బరిబంధింపంగముల్ వింటి, నా
టనుగోలెన్ గనుపింప, వీవెటులు నీటన్ జేరుటబ్బెన్? సుఖం
బుననున్నారలె తక్కువారు? బలసంపూర్ణంబునన్ గ్రాలు మి
మ్మునుబంధించుటకెట్టులోపిరికొయన్మూర్ఖాత్ములాయూరిలోన్"

కం॥ అని ప్రశ్నించిననాతనిఁ
గని వినయము భయము గదురఁగా నిలుచుచు నా
తనిచరితము నీరీతిని
వినుపింపఁగఁదొడఁగెనతఁడు వింతఁగ వినఁగన్. 14

ఉ॥ "ఏమని తెల్పఁగాఁగల నహీనచరిత్ర! కడింది నాడు మీ
పేరిమను జూరఁగొఁగనిన ధీరుఁడు మోసముఁజేయకున్న న
మ్మేమనుజుండుఁ బట్టఁగలఁడే! యిపుడైనను వానిఁగూర్చి మీ
రేమియుఁ జేయకున్నయెడ నిందఱముల్ నశియించుటా, సుడీ!

ఉ॥ ఈదినమందు నాచెలును నెల్లరఁ బైటకుఁదీసి క్రమ్మరన్
లోఁదిగఁద్రోయునప్పుడు ననున్గడు విస్మృతిఁజేయ నూటిపై
నీదరిబారుటబ్బినది యెంతయుఁ బ్రొద్దిమమీరు, నింతకున్
మీదరిఁజేరి మీకునతిసిన్ బొనరించు నదృష్టముంటచేన్. 16

గీ॥ నేఁడు భృగువారమౌట నీ నిలయమందుఁ
దీరుపులఁదీర్పు పనిపైన మీరలిచట

యుండియుండునటంచు నోసుహాసఁ జేసి
వచ్చితిని బాటించుటకో ప్రభువరేణ్య!" 1

గీ॥ ఇటుల వచియించుచున్నట్టి భటునిఁ గాంచి
"వెట్టివై పారివచ్చెడు వేళయందు
వెనుక నెవ్వరైనను నిన్ను వెంబడించి
రేమొ కనుగొంటివే"? యని హెచ్చరించి. 18

శా॥ "నా స్వాంతంబున కెక్కువాఁడనిసదా నవ్యాగమునన్ జేష్టలన్
సేవ్యంబుగఁ గుండ భీతికరుఁగా నే గాంచితిన్ గాని యా
భాస్వత్ప్రజ్ఞుఁడొనర్చు స్వార్థరహిత ప్రఖ్యాతకార్యాళి యెం
తే స్వాంతంబుఁ గరంచుఁ దోఁచదిక నా కేమాత్రసిం జేయఁగన్.

చ॥ ఖలుగతి జేరి మున్న శశికాంతుఁడు రాముయభార్యఁ జేరి బి
ట్టలుక బలాత్కరించుటకు యత్నము సేయుచునున్న వేళ స
య్యలఘుఁడువచ్చి వ్రాలి తనకయ్యెడుదానినిఁగూడ నెంచకే
బలమున వానినాపి బహుభంగుల నాతనిదూటి సందునన్.

శా॥ తత్కోపంబున వారినిద్దరిని బంధంబందుఁ బెట్టించినాఁ
డుత్కంఠన్ గొని నేఁడు చిత్రవధఁ జేయున్ హేళికన్నట్టులోఁ
దత్కార్యంబునుమాన్చి యెట్లో శశికాంతఘ్రోధుఁ దోఁతెమ్ము నే
నుత్కంఠన్ గొనియుంటిముఖ్యముగనేవో పల్కనంచాడుమా!

ఉ॥ అన్నిటికన్న నెన్నఁదగు నన్నిట రామయకూతురైన యా
యన్నులమిన్నరూపమున నద్భుతవిద్యల భక్తినాత్మవి
ద్యన్నిరవద్యవర్తనమునందును జిన్నవయస్సునందె యే
తన్నళినాక్షి జీవితమితం డెటుసేయునొ యంచుఁ గుందుదున్.

మ॥ వారువొప్పన్ శశికాంతుఁడాగతి నరణ్యావాసులౌవారు జా
తరలన్ ముగ్గి వనంబువీడుతటిఁ దద్దార్యుశోద్యోగ త

త్వరతన్ మున్గుట వానికార్యమున కెవ్వాడైన భంగంబుగా
ర్తురొ యేమో యనుశంకనంచు నెక దుర్గా దోచున్ మదీయాత్మలోన్.

క॥ ఈయుంగరమును గైకొని
యాయనకున్ జూపు నెడల నతిసులభముగా
నీయెడఁ బ్రిసన్నుఁడగ్యుడు
నీయెడకును రాగనోపు, నేగుము వేగన్. 24

గీ॥ ఏగుటకుమున్ను వెనువెంట నెవ్వరేని
వచ్చి పొంచిరియేమొ నల్వంకలఁ గను!
వడిగఁ జనకున్నఁ బనులెల్లఁ జెడునుసుమ్మ!
బదులువార్తకు వేచియుండెదను, రమ్ము! 25

శా॥ తన్మాన్యున్ శశికాంతుఁడిప్పటికి హత్యంజేసియుండం డటం
చున్ మత్స్వాంతమునందుఁదోచెడిని, మించున్ జాలమున్ జేసినన్
నన్మాత్రంబిఁకఁ జేరరాకుమ చటన్ హత్యన్ గనుంగొన్న నే
తన్ముద్రన్ దెగనమ్మి పొమ్మికను నీదారిన్ స్వగేహానికిన్," 26

శా॥ ఈరీతిన్ వచియించి యుంగరముఁ దానీయంగఁ గైకొంచు భ
క్త్యారూఢిన్ నతిఁజేసి తద్భటుఁడు వో, నారంగమన్నిఁడు తా
నారాటంబును మానకింక నటనే యాసీనుఁడై యోజనా
వారంబందుఁగడింది చిక్కనచలస్వాంతుండు గాకుంటచేన్.

ఉ॥ 'శత్రువివోలె మాపనులు సాగమికెంతయుఁ జూచుచున్న, నా
చిత్రవిచిత్రసృష్టి కరుఁజీరికినిం గొననట్టి మమ్మెటే
నాత్రిమునన్ గలంచు ననువారయుచున్ననుగూడ మన్మతిన్
జిత్రము! వెన్కలాగు నతనిన్ వధసేయఁదలంప నెద్దియో!

ఉ॥ నిస్తుల ధైర్యమున్ బలమనేక భటావళియున్న నాకిటుల్
పస్తుత కాతరత్వమును, బల్కగ రెండవవాడులేని యా

సుస్తుతవాగ్విలాసునికిఁ జొక్కపు ధైర్యముఁ గార్యరాజిలో
విస్తృతపాటవున్ దెలుపఁ బృథ్విని ధార్మికశక్తి శక్తిగన్.

మ॥ చలమున్నన్ బలమున్ గులంబు జనమున్ సామ్రాజ్యమున్ గల్గినన్
మెలగన్ జాలఁ డధర్మగుం డమలశాంతిన్ సుంతయున్ ధాత్రిలో
ద్బలమున్నన్ గనకున్న ధర్మపరుఁ డుద్యచ్ఛాంతి నిల్పున్ దమం
తల భూతమ్ములు సాయమై నిలువఁ జిత్రింబే మొ, ధాత్రీస్థలిన్!

చం। ఇటులనుకొంటయే తెలివిహీనతయందురు కార్యశూరతన్
ఘటికులమంచు నెంచుకొను గర్వులు; కాని జగచ్చరిత్రముల్
స్ఫుటగతి నెన్నొసార్లు తెలుపుంగద దీనినిబిట్టు; లోకుల
ప్పటికపుడేదొ లాభరతిఁ బాసి చరింతురుగాని యీస్థితిన్. 31

మ। అధికారంబు బలాఢ్యతాభటులు నుద్యచ్ఛక్తియున్ గల్గు నేన్
శిథిలంగుండటు చూచుచుందుముగదా! నిత్యంబు నాజోదుభూ
రిధృతిన్ శత్రులబిట్టెదిర్చి కడుఁ బేర్మిన్ ధర్మమున్నిల్ప న
వ్విధమెల్లన్, బలమేది ధర్మబలముం భేదింపఁగాఁ జాలెడిన్!

చ। జనమును దార్ఢ్యమున్ సకలసంపదలుం బ్రభుశక్తియుం బొసం
గిన జగజెట్టినేను బరికింపఁగలేని సుశాంతి బాపురే!
కను నతఁడట్లు శాత్రవనికాయములన్ భటవృత్తి ద్రుంచియు
న్నను; ధరధర్మమార్గగమనమ్ము ననేకద శాంతిసౌఖ్యముల్. 33

మ॥ ధనమున్నన్ జనమున్ బలంబుఁ జలమింతల్కల్గినంగూడ మే
ము నిగూఢస్థితిఁగాన మొగ్గుటయుఁ దత్పూజ్యుండొకండయ్యు ధై
ర్యనిరూఢిన్ పురిలోన నాశయమునన్ బ్రిజ్ఞన్ నిలంగల్గుటన్
గనఁదోచుంగద ధర్మదార్ఢ్యమొకడున్ దార్ఢ్యంబటం చెంతయున్

మ॥ ఘనమౌ ధర్మపథమ్మునన్ మనెడి యొక్కొక్క దారిద్ర్యమ
ర్త్యుని యానందమునున్ బలంబువాసమున్ దోచంగ నౌనే మహా

శను రాజ్యంబులు మిగ్రింగి తత్ప్రజల స్వేచ్ఛల్ కొల్లగొన్నట్టి హ
ర్మ్యసివాసుండగు చక్రవర్తికిని నారా! సత్యమూహించినన్.

ఉ॥ అంతటి విద్దియంగల మహామహుఁడౌ శశికాంతుఁడున్ సుదు
ర్దాంతపరాక్రమక్రమత రాజులు నేనును మత్ప్రజాళి ర
వ్వంతయు వానినాపుటకునైన మనంబునఁగూడ వానిఁ గా
సంతయురోయనైనఁ దరమానోకో! ధర్మబలం బదెట్టిదో! 36

మ॥ సతతాధర్మపథావలంబియగు భూజానీందుఁడేమైన సం
తతధర్మాచరణాన్వితుండగు దరిద్రప్రాణిచెంతం ద్రపో
ద్ధతిఁ గొంకొందునుగాని, యెవ్విధిని దైర్యోన్నత్య హాస్యాళిచే
నతులుండై తలయెత్తి వర్తిలును సర్వాశాపరిపూర్ణప్రభన్?

కం॥ నరుఁడై జన్మమునొందుట
కరయఁగ ఫలమెపుడుఁ దా సదాశయమందున్
వరలుచు నితరులసటులే
వరలించుటగాని దుష్టపద్ధతిమనుటే? 38

ఉ॥ తమమిమీఅన్ బ్రిభుశాసనాదులను బంధంబొందకే స్వీయ ధ
ర్మమునన్ వర్తిలువారు పూజ్యులటుసూత్రాలన్ భయమ్మొందిధ
ర్మమునన్ నిల్చెడివారుమధ్యములు,సూత్రాలున్న దౌష్ట్యమ్మునం
ద మనన్ వారె పశుల్,కుభావములసూత్రాల్త్రిప్పువారెవ్వరో"

కం॥ శర్మప్రద మార్గంబుల
ధర్మాధర్మంపు మర్మతతులన్ దనదౌ
కర్మము ఫలితంబును నిటు
లర్మిలి పతఁడెంచుచుండు నంతట వింతన్. 40

శా॥ లగ్నంబైనసుదాఁట దాతనిని బిల్వంబోయి యూలెంక, యు
ద్విగ్న స్వాంత నిమగ్ననాయకుని యాధీర్ఘంపు టాలోచనన్

భగ్నంబుశ్ బొనరించినచ్చొ స్మరరూప స్ఫూర్జితుండుక్ బ్రతా
పాగ్నిక్షాలిత శత్రుధైర్యుఁడగు మర్త్యశ్రేష్ఠుఁడాచోటికిన్. 41

చం॥ జడియఁడు, చీరికింగొనఁడ, సాధ్యమనందు పలాయనంబు సే
యఁడు, వెనుఁదీయఁడా, భటుల నాతనిసింగని కోయతోఁడు, స
వ్వడిఁగని చెంగటంగల కృపాణము నగ్గొరనుండిలాఁగెఁ దా
నుడుగని యట్టినిస్తుల మహోగ్రపరాక్రమ విక్రమంబునన్. 42

ఉ॥ వచ్చిన ధీరుపైఁబడఁ జివాలున లేవఁగఁబోవ నాతనిన్
జెచ్చెరఁగట్టిరాతని యనిందితవీరవిహారసద్బలుల్
దచ్చతురుక్ గళానిధి ననంతబలుక్ గనుగొంచు కోయరే
డచ్చెరువంది యేమియును నంటకుఁ దోఁపకనిల్చె నిల్చినన్

కం॥ అయనఘుండా కోయల
నాయకునచ్చటఁ దచాసనమున నె యుండెన్
జేయుచుఁ, బలుకఁగ మొదలిడె
నాయత మృదుభాషణముల నాతనితోడన్. 44

శా॥ “నేనేసూ చెఱసాలనుండి భటునిక్ వీడంగ వీలిచ్చి యి
క్కానన్ వానిని వెంబడించి యిటఁ బ్రక్క న్నిల్చి యుండాఁక నీ
వీనాఁడాతనితో వచించిన విధంబెల్లన్ వినంగంటి, నీ
యానన్ మాకయి కాంచెఁజుమ్మితఁడు, మేమచ్చోట లేమత్తఱిన్

మ॥ నయలీలన్ భవదీయ భృత్యు వెనువెంటన్ బోయియచ్చోట బల్
రయ మొప్పన్ శశికాంతు వాని పరివారంబున్ ధృతింబట్ట ని
ర్ణయముక్ జేసి బలాఢ్యులన్ బనిచితిన్ వైళంబయాతండు నీ
నియమంబట్టులవచ్చి నిల్చు నిచటన్, నిర్ద్వంద్వ ధీరోత్తమా!

ఉ॥ వీరుఁడు ధీరుఁడంచిపుడు వేమఱునీవు నుతించినట్టి గం
భీరుఁడెవండుగా మది భ్రమించుచునుంటివా కాని యాతఁడీ

ధారుణి మోదసేసి తన ముదంబుగ నెంచి జనంబులందు సం
చారము సల్పుచుండిన ప్రసన్నుఁడు సత్యము రాజవహాళిసూ. 47

కం॥ నోద్యమ్ముగ నృపవరులన్
విద్యాధికునాగ భూరి వితరణఖనిగా
నుద్య ద్విక్రమవరుగాఁ
బ్రద్యోతన భూపుఁడలరు వార్తను వినవే! 48

శా॥ భవ్యప్రాభవుఁడా నృపాలవరుఁడీ ప్రాంతమ్ములన్ శేగు దు
ష్టవ్యాపారము లెల్లవించు నెటులేన్ సవ్యంబుగా వానినిన్
దివ్యప్రజ్ఞనణంప నొంటి మెయిఁ ద్వద్భృత్యాళియందున్ మనిన్
సవ్యంబయ్యును లీలమై నెఱిగెఁగానక దత్తప్రహాస్యాదులన్. 49

మ॥ ఘనుఁడారామయమిమ్ముఁదప్పికొనియున్ గాంతారమున్ దాఁటుత్రో
వ నెఱుంగంగన కెందుడాఁగినను మీవాతన్ బడక దప్పదం
చు నురిన్ జావఁగనున్నవేళ నతఁడేసూ వాని రక్షించెమీ
వనచారుల్ ధృతినిల్పినన్ ద్రుటిని గెల్వంజాలి యొక్కమ్మడిన్!

ఉ॥ ఇంకను నెన్నొకేతులుగ నీతఁడు రక్షణఁజేసియుండె మీ
మంకుతనంబునన్ నలిగి ప్రమగ్గెడు నెందఱినేని, మీరతే
శంకను బొందకుండ వనచారులలోన సమానలీల నా
టంకము లేక యన్నిటను డంబున సంచరియించి లీలగన్. 51

ఉ॥ నాలుగునాళ్ళనుండియు వనస్థనృపాలుని క్షేమముంగనన్
జాలమి నెట్టులే నతని జాడను మీదురహస్యముల్ కనన్
పీలని యీభటుంవిడిచి వెన్కనువచ్చితి మేమిటుల్ చమూ
జాలము వెన్కరా ముదలఁజక్కగనిచ్చుచు సాయవహాటకున్ 52

మ॥ చలమందున్ బలమందు సూక్ష్మమతి నాసర్వంసహాధీశుతోఁ
దులయై యొప్పును ధీరశర్మ, నృపుఁడిందున్ జేరి నిర్ణీత సం

జ్వలకీలన్ మగుడంగరాయి నేనా ముగ్గగన్ బోలునం చెంచి జా
పలదీయున్ భటుఁడి యిట్లు వెనుకాడన్ వచ్చె నివ్వోటికిన్. 53

కం॥ ఈవిప్రుసుఁపంపు భటునిన్
నే నెన్నొ హడిసితింపా పీడలు బలులున్
నీవిప్పుడు నే నాగల
తో ధైర్యము తేలు సృష్టినిఁగ శశికాంతునున్. 54

చం॥ వనచర నేతవయ్యు నినునంటి పరోక్షాభస్త్రులున్ సుమ
ద్యను సమున్వలం చెడి మహాస్త్రులనుంట యరిందియున్న కీ
ర్తిని గడియించినాఁడెసని తేఁగు పదింపదిఁ బల్కువింటిఁ, ద్వ
ద్ఘనచరితకున్ ముదంబు, పెత తత్పలమైత్రినిఁగూర్చి కల్గెడిన్. 55

శా॥ ధూర్తుండా శశికాంతువాతఁబడి నీదౌర్భాగ్య సేమంబులన్
నిశ్చింతోల్పడి ఘన్నరక్తనల మున్నింపంగ మూగంగ నే
కర్తవ్యంబు నెఱుంగ కార్తిఁగను నీ కష్టంబునున్ గూర్చి యా
మూర్తాంధ్రప్రతిమాన తేజుఁడెసుమా! మాం కెప్పుడుం దెల్పెడున్.

శా॥ విద్యావంతులు స్వార్థమున్ విడిచి సంవేద్యార్థమున్నారుఁ దా
రాద్యంతంబు నెఱింగి సత్తెలుచు హృద్యస్ఫూర్తి బోధింపరో
చోద్యంబొప్పఁగ నీజగంబు నశియించున్ నాఁడె ప్రోద్యద్ఘనా
విద్యాధ్వాంత సమావృతంబగుచు విద్వేషాలవాలంబునై. 57

ఉ॥ నీదగు వాలకంబుఁగన నేర్పున నెట్టిలో మున్ముందే వేఁ
బోఁదగు యత్నమున్ జలువు పోలికతో చెడఁగాని యట్టి య
త్నాదులు సాగిరా వృథగు మయ్యదిగాక, విభుండు నీపయిన్
సాదరదృష్టినుండె భవదాస్తికతాదులఁగాంచి యెంతయున్" 58

వ॥ అని గంభీరముగా వచింపఁగ నరణ్యస్వామి వీక్షించి "యా
యునరున్ మీకును జోక్యమేమి" యని ధైర్యంబొప్పఁ బ్రశ్నింపఁగా

నను "దధ్యాభ్రుని సైన్యనాయకునిలోనన్ బొల్చు నొక్కఁడుగాఁ
గను నన్నెల్లరు ధీరశర్మయను నాఖ్యన్ బిల్తు" రంచంటయున్.

ఉ॥ ఒంటరినోచు సత్యమతినుండి సయట్టి ననున్ హతాత్ముగాఁ
దుంటరి వోలెఁ గట్టుటది దొడ్డతనంబొ సమానతన్ నిలన్
బంటుతనాన వీలిడి జవంబును జూపుట మేలొ దెల్ప మీ
నంటి వివేకవంతులకసభ్యమొ"? యంచల కోయతేఁడనన్. 60

కం॥ "హంతలహర్తల భీకర
జంతుల బంధించుపట్ల చక్కఁగ నెదురై
ఎంతయు పోరగవలె నొకా
మంతనమునఁ గొనుటగాని మాటిడిరైనన్." 61

కం॥ అని యేమేమియొ యిటులా
తని వాదము ఖండనంబు తప్పకయగు రీ
తిని పలికి ధీరశర్మయు
ఘన శేముషి మెరయ వానిఁ గాచుచునుండన్. 62

ఉ॥ ఇంతటిలోన నచ్చటికి కహీనబలుండగు నొక్కనాయకుం
డింతుల గొందఱిన్ నరుల నిర్వదిమందిని దోడితెచ్చెఁ గా
లాంతకభృత్యులట్టి పదునార్వురు బంధితులైన కోయసా
మంతుల తోడ దోర్బలసమన్వితులైన భటాళివెంటరాన్. 63

ఉ॥ అందు ననతండు రామయసదాత్మజ నట్టులె యింకఁగొంచెపా
త్రందని యుంగఁజేయు చరితల్ గలవారిని గాంచి సంతసం
బొందెనుగాని రాజటు మహోగ్రగతిన్ బెనుదాడిఁ దమ్మటన్
బంది నొనర్చులీలకు ఘనమ్మగు వింతభ్రమించె నెంతయున్॥ 64

మ॥ జనుపున్ దొందరలేక యీ గతిని భాస్వద్గోష్ఠి వారిద్వురున్
గడు నుత్సాహము దేరఁ గౌరవములున్ గాంగ

డేసువేళన్ శశికాంతిఁ దద్భటుల నొక్క-మూరుమునందిన్ గడున్
బెడరెక్కల్ విఱుగంగఁ గట్టి యుటకున్ ప్రుండు దోస్త్రిచ్చుచున్.65

కం॥ జయజయరావమొంతొ పెలుచన్ జెలగేఁగి సభంబు ముట్టనా
సయసుతి థామినోక్తి యనంత మదంబునఁ గోయరాణి నా
గయుచుఁ గరమ్మునన్ గనికరమ్మున వాసికనమ్ము దట్టి ద
గ్గ యసహావాసదోషమిది నమ్మనుటంచు నచించి పిమ్మటన్. 66

చ॥ అటగల ధీరశర్మ సతి హార్దము హ్రసుతిఁ గాంచి నేగ మ
చ్చటఁ గలవారి నెల్లర వెసన్ బురికిన్ గొసి పోవఁ బంచి తా
నట నటవీరవాస్యవిదుఁ డోటను గుప్త ధనప్రజాదులన్
జటులతఁ గాంచి యన్యరిపు సైన్యముఁ దాకఁ జనెన్ భటాళితోన్

మ॥ మొదటన్ జాతరసున్న కోయలను సంపూర్ణంబుగాఁ జుట్టిము
ట్టి దవాగ్నిచ్చట నాగనొప్పు దశమూడన్ జోపఁగాబంచి తాఁ
గదలెన్ గోయలగుప్త గేహములనంకన్ స్వల్ప సైన్యాఢ్యుఁడై
బెదరుం జెంది కరాళవన్య మృగముల్ వీరాగ్రగణ్యుల్ పాఱఁగన్

శా॥ ఆకాలంబున నావసంబులను దత్ప్రాంతంబులను గల్గు చీ
కాకున్ భీతిని నార్తిశక్తి సమితోగ్రక్రౌర్యమున్ దారుణం
బౌ కృత్యంబుల యుద్ధతీవ్రతల నుద్యత్ భీకరారావముల్
వాకో శక్యమొకో యనేకములు జిహ్వాల్ గల్గు శేషాహికిన్.

చం॥ కలుఁగులనీడి భీతిమెయిఁ గానన భూముల సైనఁ బ్రాకు పెన్
జిలువలు, ఘోరరావములఁ జిందరవందరఁ జెందుచున్న వా
పులుగులు బాణఘాతముల పోడిమి నీడిన ప్రాణి రాజియా
రెలుగులు నొంచుఁ గానన మహీనభయంబునఁ గంపమందెడున్॥

సీ॥ ఎచ్చోటఁ గాంచిన జిచ్చులపిడుగులఁ బురిడించు వీరుల మొరటుఁదనము
ఏతావులనుగన్న భీతమృగాళి సంచలనరావాదుల కలకలంబు

పత్త్రిసలోఁగన్న శత్రుమారణసాధనాన్వితధీరులయలబలంబు
యేక్రేవఁగన్న నిర్వక్రవిక్రమక్రమతమీఱెడురణప్రథితరవము

తే॥ నగుచు వసమొల్ల భీభత్సమై రొంకరింతు
క్షేమముపొందు తావులేక యే క్రేవఁగనిన
నల్లకల్లోలమై ప్రాణులడలఁదొడఁగ
నుసుగవి జనానఁ బోరుబిట్టడరునెడను. 71

శా॥ ధైర్యంబొప్పఁగ ధీరశర్మఁగని యంతన్ రంగమన్నీఁడు 'త
త్కార్యార్థంబటు లట్టహాసమున భూకాంతుండె పోనేల? యే
చర్యన్లేకయె సేను మీకొసఁగు సంజ్ఞాలేఖచే వారలే
మర్యాదన్ వశమై కడింది మిము సమ్మానింపరే" యంటయున్.

మ॥ ఘనుఁడా కోయలనాయకుండొసఁగు సంజ్ఞాలేఖ నాతండు కై
కొని యన్నింటసమర్థుఁడైన యొకప్రాజ్ఞుంగాంచి యొప్పైన దా
నిని ధాత్రీశునకీయ నాజ్ఞయిడుటన్ వేఁబోయి యాతండు స
ద్వినయంబున్ ధృతిమీఱ నిచ్చె సమరోర్విన్ ఘోరవన్యస్థలిన్

శా॥ ఆలేఖన్ గనినంతనే యచటి కోయల్ పోరుటల్మాని బం
దీలన్ జేనివశంబునన్ విడిచి యుద్వేగంబుమై జేనితో
హేలన్బోయిరి పట్టణమ్మునకు ధాత్రీశాజ్ఞ, మన్నించి నే
త్రాలిలన్ గన్గొని మాటలాడుటకు నుత్కంఠల్ విజృంభింపఁగన్

మ॥ అటు ఠీవిన్ వనచారులంగొని పురంబందున్ ప్రవేశించి బా
సటగానిల్చు భటాళి వారి నుచితస్థానంబులన్ జేర్చియుం
చుటకున్ బంచి హితైషిభాషణమహౌత్సుక్యంబునన్ బోయె నం
తట నాహర్మ్యముఁజేర విక్రమమహీదారుండు వేగంబునన్. 75

శా॥ ఆరీతిన్ దన పుత్త్రికన్ గనుటచే హర్షించు రామయ్యయున్
ధీరగ్రామణులైన యా సుమతియున్ ధీరాఖ్యుడున్ బ్రాంచితో

దాఁగుల్ పిసాల్పునైన పెక్కురగు సౌధద్వారదేశస్థలా
స్ఫారానంద నికేతనముల్ గలుగు ప్రాసాదంబునుం జేయుచున్. 76

మ॥ ఘన హర్షంబునఁ గన్ బహుస్వరము యోగక్షేమముల్ ప్రశ్నచే
సిన యాపిమ్మట సావకాశముగ గోష్ఠిన్ వారు కూర్చున్నవే
ళను ధాత్రీపతి ప్రీతుఁడై సుమతి తేలన్ గాంచి 'నీ చిన్నయ
న్నను గన్గొనదియేల యెందులనుగన్నన్ బాపురే' యాటయున్

మ॥ అనుగున్ సోదరుమాట విన్నతఱి నయ్యబ్జాక్షి నిర్విణ్ణయై
యును నేమాటయుఁ దోఁచ కొక్కపరి శోకాంభోధి నిర్మగ్నయై
'ఘన చారిత్రకుఁడా ప్రభాకర సమాఖ్యుం డగ్రజుం డెట్టోనదుల్
గనఁగా నెచ్చట నుండెనో' యని విషణ్ణస్వాంతయై యుండినన్. 78

శా॥ ఆమాటల్ వినినంతనే యపుడె యయ్యంభోజపత్రేక్షణన్
బ్రేమన్ గన్గొని గీరసర్మ తొలిరాత్రిన్ దాను విన్నట్టి వి
ద్యామాన్యుండు ప్రభాకరుండితఁడుగా నైయుండునేమో యనం
గా మిత్రుల్ వినఁగోరఁ దచ్చరిత వక్కాణించె నీరీతిగన్. 79

ఉ॥ "సేవిని యుండినట్టి యనినింద్యచరిత్రు ప్రభాకరాఖ్యు నేం
తే వినుతించుచుండెద రహీనగతిన్ జనులెల్ల వాని స
ద్భావవివేకశీల ధృతి వాగ్విభవప్రతిభాప్రభావ శో
భావళికిన్ సురమ్యతకు నాగమశీర్ష సదర్థబోధకున్.' 80

కం॥ లక్షణములెల్లఁ దెలిసిన
యాక్షణమే యామె కాతఁడగ్రజుఁడుగఁ దా
వీక్షించి శీఘ్రముగ నా
దక్షుని చరితంబు వినఁగఁ దద్దయుఁ గోరన్. 81

కం॥ ఎల్లరు నాకర్ణింపఁగ
నల్లలిత వచోధురీణుఁ డంతయు వినిచెన్

వెల్లముగ విసివదాసిని
యుల్లము తల్లడిలఁ జేయు నుసుచరితంబున్. 82

మ॥ "వసితల్ మిన్నగఁ బల్కుచుం బురమణాంబన్ గూర్చియాలింప రే
ఘునుఁ డా శ్రీపతిశాస్త్రికిద్దనయ, వాక్యప్రౌఢి సంఘమ్ములం
దు నయంబొప్పఁగఁ గార్యదక్షినిగఁ గీర్తుల్ గాంచె, నా లేమకీ
తనికిన్ నేడభియోగమొండు కడుఁ జిత్రింబొప్పఁగా వర్తిలున్.

శా॥ ఆమెన్ బిట్టు బలాత్కరించి యతఁ డత్యంతావమానంబు నెం
తే మూర్ఖుంబలె సల్పినాఁ డనుచు నయ్యేణాక్షియున్ దాను త
ద్భామారత్నము సోదరీమణిగ స్వాంతంబందు భావింతు నం
చామాన్యుండును నాదు రందుగల సత్యంబేరు గానందగున్

శా॥ ఇంతియొకాక యామహాతుఁడింతిని నంతముఁ జేయ భ్రాంతిఁ గన్
బంతముఁ బూనిసంచును ఘనమ్మగు సాక్ష్యములామె జూపుఁ ద
చ్చింతధ్రువంబు కానతఁడు చేతలిఖించిన లేఖ లెన్నొ; యా
వంత కొంతంతలేని చరితాస్వతులేయటు దోచుచుంటచేన్

ఉ॥ ఇరువురు పండితాగ్రిణులు సిద్ధవచఃపరిపూర్ణులాఘ్యులున్
స్ఫురదురునీతికోవిదులు సూనృతవాక్కులు నాగమాంత భా
స్వర సువిశేషబోధకులు భవ్యులునై యశమందియుంట నె
క్కరణిని బల్కఁ దోచమిని గాలము ద్రోయును న్యాయమూర్తియున్

చ॥ మతమున నున్న లోటుల క్రమంబుగ దీరిచి వేగ నున్నత
స్థితికి మరల్ప నాథువిడఁ దీవ్రముగాఁ గృషిసల్పు నామెయున్
సతము మతప్రచారమును సల్ప స్వవిద్యలవాఁడు నాతఁడున్
జతురత మీరఁ జిక్కువడు సంకటరీతిని గాంచి యెల్లరున్. 87

కం॥ త స్పాతసిదస ద్యైనను
సప్పడటిదటంచు నైన నాడగ నోరుల్

విప్పఁగరామిని నెల్లగు
నప్పట్టి నబిట్టు వింతనందిరి మిగులన్. 88

చ॥ ప్రియరమణాయటంచు మురిపెంబున నాతఁడు వ్రాసినట్టియె
న్నియొ కరలేఖికల్ సుదతి నిస్తులసాక్ష్యముఁజూపఁజూచి ని
శ్చియ మృదుహాసుడై నతని సాత్వికభావముఁగాంచి యెట్టి ని
ర్ణయమునరాక **న్యాయ**పతి సల్గుడుఁజెందుట విందునేనట౯.

కం॥ నడచు పరిస్థితులంగన
పడతి యిడెడు సాక్ష్యబలమువలన నతనికి౯
గడు తీవ్రశిక్షపడునని
యెడనెడ నుడువంగ విందునెంతయు నచట౯. 90

శా॥ ఆనీలాలకఁజూపుచున్న ఘనమానాయాయీసాక్ష్యాళి నా
సౌనంచు౯, దనపైన మోపబడు దోషారోపణంబొప్పకెం
తే నైజామల మందహాసమునఁదా నీతీర్పు నీక్షించు న
మ్మానినిన్గాంచి వచింపనోడునతఁడెమ్మాడ్కి౯, ఘనుండౌటచేన్

శా॥ శుష్కాంతర్గ వివాదముంజొలక సంశుద్ధాత్ముఁడై యెంతయుం
నిష్కాపట్యము శాంతముం బొలుక మానిశ్లాఘ్యహాసంబుతో
నిష్కంపంబుననిల్చి దైవమెటు వానింజేయఁ దోపించునో
"నిష్కామంబున నట్లుసేయుఁ"డను వాణిన్గాంచి చిత్రంబునన్

మ॥ వర తేజోనిధియౌచు దైవము పయిన్ భారంబుగానిల్పు ధీ
రు, రువారంబుగ నవ్వి వాని ఖలుగా రూపించు సాక్ష్యాళిఁ జె
చ్చరఁజూపించు సుగాత్రినింగనురు నీ చిత్రాభియోగాంబుధిన్
దరియింన్నేరఁడు సత్యమిద్దియనుచున్ న్యాయాధిపుండింతయున్

చం॥ మనసిడు త్రిప్పులంబడక మానితలీలల నంతరాత్మబో
ధనుఁ గనఁజాలు సద్గుణ విచారిత పాపచయుండు సుంతయున్
ఘనమని తానుచేకొని యొనర్చునె శోధనసేయకెంత త
ప్పనిసరియైన, తప్పయిన భంగిని దోఁచెడు నట్టికార్యమున్ !" 94

కం॥ అని యిటులాతఁడు వలుకుటఁ
గని నిర్మల నిర్మలపరిగాఢవచన రా
జిని నట నెల్లరు మెచ్చగ
ననె నాతనితోఁడ నిట్టులతి మృదులముగన్ ! 95

చం॥ "ఒకపరి నన్ను న్యాయపతియొద్దకుఁ దోడ్కొనిపోదు రేని నే
నొక పదుపాయముం దెలిపి యున్నది యున్నటు లామహాత్ముఁ డ
త్యకలుషలీలఁ గాంచఁగల యట్టులొనర్చెద నింతెగాక, ధా
ర్మికమతియేని దేవుడును మేలునె నాకిడితీఱు నిత్తఱిన్!" 96

మ॥ ఇటు భాషించెడి కన్యకామణి నతం డెంతేని శ్లాఘించి 'యే
రటు వేసియభియోగమందుఁ గడు సాహాయ్యంబుఁగా నిల్చినన్
బటు మర్యాదనొనర్తు నంచతడు నీమంజాటియే యుంటఁ బో
వుట యె మంచి"దటంచు నామెఁగొని వేఁబోవంగ నుంకించినన్॥

మ॥ అత్యుత్సాహసియున్ వివేకవతియున్ న్యాయైక శీలాఢ్యయున్
సత్యాన్వేషిణియున్ సునీతియు సమస్తశ్లాఘ్య విద్యాపరిభా వా
త్యంత ప్రణుతపరిభావయునునౌ నానిర్మలంగూర్చియున్
బ్రత్యేకంబుగ నెన్నొ సాగ్ల వినుటన్ వాటింపపడొక్కండటన్. 98

కం॥ ఆ క్రమమంతయుఁ గని ని
ర్వక్రపరాక్రమయుతుండు ప్రద్యోతనుఁడున్
సక్రమమునజనె శోడుఁగ
విక్రములగు తనదు సఖులు వెంటన్ రాగన్. 99

ఉ॥ మిక్కిలి పెద్దలై వెలయు మేటి జనంబుల కైన నెప్పుడే
నక్కజమొప్పఁ బిన్నలు సహాయులుగామనుచుండు టొప్పఁ, జే
రెక్కు నమూల్యమౌ పసిఁడియేని యొకింతుక టంక ముండకే
యెక్కరణిన్ స్వరూపము వహించెడు నాభరణాళి యాటకున్!

కం॥ వైద్యుష్యము యుక్తగతిన్
బైదలి వెలయించు నడల బ్రహ్మాదులనేఁ
దాదిద్దఁజాలుననఁ నా
మాదిరి నిర్మలమెలంగ మహిఁజిత్రమొకో! 101

మ॥ దీనపోషణ! ధీరభాషణ! దివ్యసద్గుణభూషణా!
మానిపాలన! భక్తలాలన! మాఢ్య మర్దనఖేలనా!
దానభాసుర! దండితాసుర! తర్పితాఖిల భూసురా!
మానితామర మంజువాగ్భర మత్త దానవసంహరా! 102

ఉ॥ శ్రీరఘురామ! యోగిజనచిత్త సరోరుహధామ! సద్యశః
పూరితసర్వసీమ! పరిపూర్ణకలాజితసోమ! క్రవ్య భు
గ్వైర! విరామ! భక్తజనకాండ వికాసదనామ! నిస్తులో
దారగుణాభిరామ సముదంచితకీర్తి లలామ! రాఘవా! 103

కం॥ రామా! దైత్యేంద్రకులవి
రామా! యోగీంద్రచిత్త రంజక విలస
న్నామా! పవిత్ర విబుధ
క్షేమా! పట్టాభిరామ! సీతారామా. 104

ఇది శ్రీరామానుకంపాకటాక్ష లబ్ధకవితాధారేయ కౌండిన్యగోత్ర
పవిత్రముత్యవంశ పయఃపారావారరాకాసుధానిలయ కామే
శ్వరాంబా సూర్యనారాయణార్యతనయ విబుధవిధేయ
శ్రీ సుబ్బరాయప్రణీతంబైన విదుషీ కావ్యమం
దలి పష్ఠప్రకరణము సమాప్తము.



శ్రీ

విధవ

సప్తమప్రకరణము.

కం॥ శ్రీమర్దిత ఘనకామా!
కామారి ప్రముఖవినుత ఘనతరనామా!
నామాకర్షితలోకా
రామా! రామాభిరామ! రవికులసోమా! 1

శా॥ "ఏరామామణి పుట్టినింటఁ దనప్రాణేశుండజస్రంబుఁ బ్రే
మారూఢిన్ నివసింపఁజేసి తన భార్యాత్వంబుఁ జాటన్ జమ
త్కారంబొప్పఁగ వక్షమెక్కియు సతీత్వంబందుఁ బేరెక్కెనా
క్షీరాంబోధితనూజ నిత్యవిజయశ్రీలిచ్చి నన్ బ్రోచుతన్! 2

ఉ॥ లచ్చికిఁ జెక్కులందుఁ జనులన్ మకరుల్ వలె ధాతమోములం
దిచ్చు ఫలమ్ములొక్కపరి నే లిఖియింపఁగడున్ సమర్థతన్
హెచ్చి ప్రవాళకుట్మల సమేద్ధతరాంగుళులన్ సరోజవున్
మచ్చునఁగ్రాలు నాలుగగు మాధవుచేతులు నన్నుఁబ్రోచుతన్!

ఉ॥ ఎన్ని ప్రసిద్ధసాక్ష్యముల నేఁగనఁజేయుచునున్నఁగూడఁ దాఁ
జెన్నుఁదొరంగి సుంతయును జెప్పెదుదాని స్థిరంబుసేయలే
కున్న బ్రిభాకరాఖ్యునకె యూరక కాలముసిచ్చుచుండు నే
మన్నను న్యాయమూర్తి, తుదకాతఁడు దీని నెటుల్లుగించునో! 4

కం॥ సన్నుతి యహరంగంబున
మున్న పరిస్థితులఁగన్న యూరిజనములో
తెన్నున నాతనికిఁకఁ ద
ప్పున్నే రదు శిక్షయంచుఁ బలుకరె యెందున్!

చం॥ అతులితమైత్రిఁ గోప "రమణా" యని నెయ్యముఁ దియ్య మొప్ప యా
చతురుఁడు చేతివ్రాతను పసందుగ వ్రాసిన లేఖ లెన్నొ చూ
పితి, నవి వాని చేతివని వెంశియు నాతఁడు నొప్ప, నేలనో
ధృతి సెడి కాలయాపనము నీగతి సేయును దీర్పుఁ జెప్పగన్! 6

కం॥ తప్పొనరించినవారికిఁ
దప్పదు గాకట్టి శిక్ష తప్పింతయు నే
నొప్పని నన్నేటకియిటు
నొప్పించుట బందిఁ గూల్చి నూతనరీతిన్. 7

శా॥ విస్పష్టంబుగ నా ప్రభాకరుని దుర్వృత్తింగనన్ జాలి, నా
పై స్పర్థన్ గొనియో, మరెందుననొ, సన్బంధించె నీరీతిగాఁ
దాస్పష్టంబుగ దీర్పు చెప్పననుకన్ దప్పంగ రాదంచు, బు
ద్ధిస్పందంబిది గాక న్యాయమని చింతింపంగ నౌనే? కటా! 8

శా॥ చదువగఁ బుస్తకంబులును శాంతిని బొందగ మంచిశయ్యయున్
మెదలగ రెండుమూడరలు నేలగు నాసనముల్ కడున్ సుఖ
ప్రదమయియున్న నిందలి నివాసము దొక్కదినాన, నాదు నె
మ్మది విసిగించె నాతఁడిటు ప్రమగ్గనొ యున్నదినంబు లాచెరన్!" 9

కం॥ అని పరిపరివిధముల తన
మనమునఁ దలపోసికొనుచు మానిని తనకొం
డున నేమి తోచకుండుట
ననయముఁ దిరుగంగఁదొడగె నటునిటు నచటన్॥ 10

శా॥ శుకీలిన్ రమణాంబ యోజనల నెన్నంజేయుచున్ దాఁదదా
గారంబందు విలంబముల్ జదివెదన్ గ్రైసేయుఁ గూర్చుండు సం
చారంబున్ బొసరించెదుల్ పసుగునన్ శయ్యంబడుల్ దోఁచమిన్
దోసల్ భోరసనొంటిపై నెపుడు నెందుం దానటుల్ నిల్వమిన్.

చం॥ ఒక క్షణమాత్రమేని నొరులుండక నొంటరిగా నివాస మా
మెకుఁ గడుఁ గ్రొత్తయౌటను నిమేషముఁ తాళఁగలేక యింటిజా
లకములయొద్దనిల్చి బయలంజనువారలఁగాంచు చెట్లొ కొం
డొక సమయంబుఁ బుచ్చుటకు నూహనొనర్చి తదీయవాంఛమై.

శా॥ ఆద్యంతంబుగ నన్నిపుస్తకము లాప్యాయంబుమైఁజూచి, పైఁ
జోద్యంబొప్ప నలంకరించికొని, యచ్చోఁగాశిలు పర్యంకమం
దుద్యల్లీలఁ బరుండి, లేచి, యట నత్యుత్కంఠ నందందు నే
తద్యోషామణి కూరుచుండు, నెటు శాంతంబొందఁగా నేరమిన్.

గీ॥ బల్లపై బల్ల నమరించి ప్రక్కఁజేర్చి
కూరుచుండంగఁ దగు లీల కూరిచికొని
పుల్లమొల్లఁగ నటుబోయి యుల్లమలర
తుహినకరవక్త్రి కూర్చుండి తొంగిచూచి॥ 14

ఉ॥ అవ్వలిప్రక్కఁ దాఁ దలఁచినట్టుల వీథినిగాక, యిప్డు తాఁ
నెవ్వని లొంగఁదీయుటకు నింతప్రయత్నమునన్ మునింగి, యి
న్నెవ్వగ నివ్వటిల్లఁగ ననేకవిధంబులఁ జింతఁజేసె, నా
జవ్వనునిన్ ప్రభాకరునిఁ, జాన, కనుంగొని, వింతనందుచున్.

ఉ॥ అచ్చునగుద్ది కూర్చినటు నచ్చటఁదాను వసించుగేహపున్
మచ్చున గ్రంథముల్ గదులమాన్యతరంబగు నాసనాదులన్
ముచ్చట హెచ్చగాంచి, యొకమూలను నర్ధనిమీలితాక్షుఁడై
యుచ్చట ధ్యానమగ్నుఁడగు నాతనిఁగాంచి, మనంబులోపలన్!

ఉ॥ 'ముట్టడు గ్రంథ మొక్కటియు, మూర్ఖునఁ జేతనుబండ, మొక్కటన్
నెట్టఁడు తత్ప్రదేశముల, మెలఁగు నాసనపంక్తిఁ జేరఁడీ
దిట్టరుఁ దోఁచుచుట్టులొక్కా తెరువ శాంతిగఁ గూరుచుండె హా!
పట్టి పిశాచివోలెఁ గనుపట్టెడి, నంచుఁ దలంచి పిమ్మటన్. 17

శా॥ ఎన్నోమారులు వానిఁ బిల్చియు నతండింతేని భాషింపకుం
ట న్నారీమణి వాని ధ్యానమెటులైనన్ మార్ప ధ్యానంబులె
న్నెన్నోఁ జేసియు, లాభముంగనక నందేయున్న పాత్రంబులన్!
భిన్నంబుల్ బొనరించి తచ్ఛకలముల్ వేయంగ నవ్వానిపైన్.

గీ॥ అట్లువేసిన శకలములందుఁ గొన్ని
యతనిపైఁబడ వెనుఁజూచి యాతఁడచట
నామెఁగనుగొని, యెటువచ్చెరా, యటంచు
వింతనందుచు నిలఁబడ వెలఁదిపలికె. 19

శా॥ "నిష్కంబైనను గూడి దానిదగు దానిన్ నమ్మి యీరీతిగా
శుష్కంబౌ నిగమాంతమార్గమున సంక్షోభించి నీకున్న యా
యుష్కాలంబును బాడొనర్చెదవు నీ యుద్దేశమేమో గదా!
నైష్కర్మ్యంబతి దుర్లభంబనుచు నెన్నన్ లేవె యీపాటికిన్.

ఉ॥ శ్రీనగరంబులోనఁ బతిఁజేరి వసించెడి కాలమందు నీ
కా నియమాన్వితుండు రమణాఖ్యునికింగల మైత్రి నెల్ల నేఁ
గానఁగనౌట, నాతనికిఁగా లిఖియించిన నీదు లేఖలన్
నేనవి నాకు వ్రాసినటు నేర్పునఁ జూపితిఁ జూడు నాపసన్॥ 21

శా॥ ఉత్సాహంబును గర్వమున్ వెలయ నేనోపల్కి యిట్లైతి వే
తత్సర్వంబును మాని యిప్పుడయినన్ దారింబడం జూచుచోఁ
మత్సామర్థ్యముఁ జూచి కొమ్ము దృటిలో మార్పుల్ ప్రసంగించి సం
పత్సౌఖ్యంబులఁ దేల్తు నిన్ను వినుమా! భాగ్యంబు కోల్పోకుమా!

శా॥ ఆ న్యాయమూర్తిపునాజ్ఞనే వ్యథను గే పందఁగ నౌనన్న యా
దైన్యంబున్ గనఁబోక, నేఁబలుకువార్త న్నిల్పుచో నావచో
విన్యాసంబునుజూపి న్యాయపతి చెల్విన్ మాంచి నిన్వీడున
చ్ఛిన్నోద్యాయముఁబన్నఁగాఁగలను, సౌఖ్యంబెంచికొమ్మావడిన్!

ఉ॥ దస్యునిరీతి నీచెలి వెతంబడ నేటికి? నాదువంక నీ
యాస్యము నెత్తి ప్రేమఁగనుమంతియ! నిన్ సుఖవార్ధిఁ దేల్చెదన్
హాస్యముగాదు, వేగ మదినారసికొమ్మిక సుంతయైన యా
లస్యము జేయుదేని, మిగులన్ వగలంబడు దేమి చెల్పుదున్. 24

ఉ॥ ఇంకను నన్నలక్ష్యగతి నేగని నేను వచించు దానిలో
శంక వహింతువేని విను, సర్వవిధంబుల నీవె యింక నే
వంక సుఖాంకురంబయిన ప్రాప్తముగాని మహోగ్రదుర్వ్యథా
పంకిలసంయుతుండవగువాఁడవు, నేనిఁక నేమి సేయుదున్! 25

కం॥ నాస్వాంతము నీపైఁగడు
భాస్వద్గతి ప్రాలి రామిఁబలికితి నూ నే
నీస్వాధీనగ నిటుల, య
శస్వంతుఁడవౌదు నావచనములు వినుచోన్" 26

శా॥ తద్రీతిన్ వచియించు నారమణి నాదత్తుండు వీక్షించి తా
నుద్రేకంబున నేమియున్ బలుక కాయోషామణిన్ దాటి వే
భద్రింబౌ గదిలోనఁజేరి తలుపున్ బంధించుకొన్నంత నే
తద్రాజాస్య కృధాగ్ని యింతయన సాధ్యంబౌనె యవ్వేధకేన్!

ఉ॥ అల్పులుకూడ నాడ వెఱ్ఱిఁ గనుపట్టు నన ర్థభాషలన్
గల్పనఁజేసి యాతని నఖండగతిన్ రమణాంబ దూఱుచో
నిల్పుచుఁ జేఁడు, రామయయు, నిర్మలధీరుఁడు, న్యాయమూర్తి యున్
బొల్పుమెయిం బయల్పడి రనూననిగూఢ కవాటముక్తులై. 28

ఉ॥ పరిచితపాప్ప సుంతయును నెంచఁగలేమిని తప్పులేని యా
ధీరుని కుగ్రశిక్షను విధింపఁగఁ జూచుచునున్న తన్ను గం
భీరతదిద్ది సత్యమును విస్ఫురణంబొనరించినట్టి యా
సారవిచార నిర్మలను సన్నుతిఁజేసెను న్యాయమూర్తియున్. 29

కం॥ తక్కుఁగల నెల్లవారలు
నక్కన్యక కుదురుఁ దెలివి నందముఁ గని పెం
పెక్కు ముదంబునఁ గ్రాలుచుఁ
బెక్కువిధంబులను నామె వినుతించి రటన్. 30

కం॥ ఇరుగుపొరుగరల మఱుగున
నిరువురి వరలంగఁజేసి యిటుచాటున నా
యర వారి నిల్పుమను భా
స్వరయుక్తికి మెచ్చి రామె వారలు మిగులన్. 31

కం॥ మిన్నెల్లవిరిగి యొక్కపరి
వెన్నునఁబడినట్లు రమణి వెఱ్ఱిమొగముతో
మిన్న కటఁ గొయ్యబొమ్మ గ
తి న్నిలఁబడెఁ దక్కువారు తెలికఁ గనఁగన్. 32

కం॥ ఇరుగుపొరుగిండ్లలో నొక
పురమున వసియించియుంట మొదటఁ గడుఁ బర
స్పరకుశలములడిగిన తదు
పరి రామయఁగనుచు ననెఁ బ్రభాకరుఁడిట్టుల్. 33

ఉ॥ "కండ్లకుఁ గట్టినట్టిగతిఁ గన్పడు నేడునుగూడఁ, బ్రీతిమై
నేండ్లకుమున్ను బాల్యమున నెల్లరమాడినతీర్లుమీాదు వా
కిండ్లను, నాడు మీాతనయ కేవలమున్ బసికందెయాట నా
యిండ్లకుమధ్యభూమిఁజరియించుచునుండెడి దెల్లవేళలన్" 34

చ॥ అటు ముదమొప్ప నెల్లరును నచ్చట ముచ్చటలాడికొన్న పి
మ్మట నృపమౌళి యెల్లరను మైత్రిదలిర్పఁగ హెచ్చరించి, నా
డటఁ గడఁబ్రొద్దుపోవుటను నాకథ నాటికిఁ గట్టిపెట్టి యా
దట సభఁజూచికొందమని తజ్జనులంగొని యేగ వారలున్. 35

గీ॥ జరుగు విషయమ్ము లేగడు స్వప్నమందు
వచ్చి నిద్రను కడుఁగడు భంగపఱుపఁ
నెటులో మిగులు రాత్రినిబుచ్చి యెల్లవారు
నాఁడు రాజసభకు ప్రయాణంబులగుడు. 36

ఉ॥ ఏమని తెల్పఁగాఁగల మహీనమహామహిమాభిరామమై
యేమహనీయుఁ జిత్తముల నిట్టె భ్రమింపఁగఁ జేయఁజాలు శో
భామయమై యనేక ఘనపండితమండితమై సమస్తమ
ర్త్యామిత మోదదాయకము నైన సభాస్థల వైభవాదులన్! 37

కం॥ విస్తృతవైభవమందును
నిస్తుల రమ్యతనుఁ గలిమి నెగడెను మిగులన్
సుస్తుతమగు రాజసభ ప్ర
శస్తగతిన్ మీఱి యింద్రసభను మయసభన్. 38

కం॥ నేత్రానందకర మ్మగు
చిత్రవిచిత్రముల నెగడు చిత్రతతియు స
చ్ఛాత్రులుఁ బాత్రులునైన ప
విత్ర బుధపరితతి సభను వెలయించుఁగమున్. ౩౯

గీ॥ మింటివలె పూజ్యసద్వార మేదురమయి
భారతముపోలె యర్జునప్రభలమీఱి
శక్రసభరీతి విబుధాళిసంయుతమయి
సర్వసల్లక్షణాఢ్యమై సభ చెలంగె॥ 40

ఉ॥ శ్రీవిభవాప్తపింఛ మెఱుఁ గేలఁబవళ్ళ నానర్ఘఁజాలి నా
నావిధ వర్ణజాలములనల్వయి కాచనుయుంపుఁజిత్రదీ
పావళి, యెందునందును మహాత్తగలీలల వ్రేలి మున్నవుం
తీవిసి శకున్ని పద్మమును డింపుననోసర్చు సభాస్థలంబునన్ 41

సీ॥ తతకీప్తలక్ష ధగద్ధగితమ్ములై బిట్టుకొమరొందు రత్నకుడ్యములతోడ
తేగాలియు వెలుంగులీలమైవిహరింప, నలిఁగ్రాలు వాతాయనములతోఁడ
మానసోల్లాసధామమ్ములై యందందుఁదనరారు నిలువుటద్దములతోడ
చిత్రచిత్రమ్ములై చెలఁగు కంబళ్ళచే మానితంబగు కుట్టిమంబుతోడ

గీ॥ సరవినందంబు వ్రేలు పంజరములందు
లలిఁదలిర్పగ స్వాగతోక్తులనుబలుకు
చారుశుకశారికాముఖ శకునసమితి
ద్వారమునఁగ్రాలు నాసభాభవనమందు. 42

సీ॥ శుక్రచాణక్యాది సూరివర్యులమీఱు సత్యనీతిపరులౌ సచివవరులు
నరిభయంకరులయ్యు నధిపునీతికి వినమ్రఁ జాల్చిబొల్చు సామంతనృపులు
మనుగౌతమాది ధర్మప్రవీణులమీఱు నతులితధర్మశాస్త్రాభిరతులు
ప్రథిత షడ్దర్శనీపారీణతను బేర్చి విబుధదేశికఁ గేరు విబుధవరులు

గీ॥ ప్రకట భుజదండకాండ దుర్దాంతవీర్య
విజిత షణ్ముఖరాములౌ వీరవరులు
రాజదర్శనాకాంక్షి పౌరజనతతులు,
ప్రబల ధీమంతులగు రాయబారిగములు.

గీ॥ అఖిలశాస్త్రాధిభిరతులు న్యాయాధిపులును
హితపురోహిత ప్రియసఖిబృందములును
అఖిల జనరంజన చణగాయక జనములు
భవ్యధీశోభితులు చమూకతులు గురులు. 43

మ॥ పదమాధుర్యము భావగౌరవము సత్ప్రస్తావమానోల్లస
న్మృదుచారిత్రము నొప్పసంగ రచితామేయోత్తమగ్రంథనీ
రదవృద్ధామితధీకలాపులు లసద్రాజన్య సంస్తుత్య స
త్పద సంశోభితులైన సత్కవులు భూపాలేక్షణాకాంక్షులై. 44

మ॥ చివురాకుంగమిసందునం బ్రసవముల్ సెన్నారు లేగొమ్మలు
ద్దవిలింద్రావుల సెల్లతావులకు నత్యంతంబునుం జిల్కుచున్
ధవళప్రాకట కాంతిపుంజములకున్ ధామమ్ములై యొప్పు కు
డ్యవితానమ్ములనందునందెసగి నేత్రానందముం జేయగన్. 45

గీ॥ నాల్గువైపుల సందంపు స్థానమైన
బల్లలందు సమర్పంగబడిన కాచ
మాయతరుల గిన్నియలలోన మలయుచున్న
యగరువత్తుల ధూపమందంద నొలయ. 46

మ॥ వరవైతాళికు లోలిమైఁ బొగడ జీవచ్చిత్రముల్ నాగఁబల్
వరుసంబొల్చెడు సాలభంజికలు పైఁ బన్నీరముం జల్ల జూ
పరచిత్తాబ్ధులు పొంగఁ దూర్యనినదవ్రాతంబు జృంభింప నా
ధరణీంద్రుండరుదెంచెఁ గొల్వునకు శ్వేతచ్ఛత్రముల్ భాసిలన్ 47

మ॥ ధరణీదేవుల మంగళోక్తులు జయధ్వానంబు లేపార భా
స్వర సింహాసనమెక్కి విక్రమమహీపాలేంద్రుఁడంతన్ సభాం
తర సత్పండిత గాయకవ్రజము లానందంబు పెంపొందఁ ద
చ్చరితంబు న్వరలీలలం బొగడ నుత్సాహంబు దీపింపగన్. 48.

గీ॥ అచట వరలియున్నట్టి యాయాయుఘనుల
భవ్యమగులీల నాతఁడు పలుకరించి
యుచితమగు నాసనములఁ గూర్చుండఁబనిచి
ముఖ్యమైనట్టి కార్యాళిఁ బొందుపరచి. 49

కం॥ ఆప్రద్యోతన నరపతి
క్షిప్రంబుగఁ గనుచు ముఖ్యకృత్యములను దా
నాప్రాంతమువిడి పిదప వ
నప్రాంతములందుఁబడిన నలుగుఱఁ దెలిపెన్. 50

చ॥ అలరెడు వేడ్క నయ్యధిపుఁ డందరకున్ వివరించి చెప్పి న
వ్వల నలధీరశర్మను బ్రభాకరరామయనున్ గుణోన్నతిన్
వెలయు తదన్యమాన్యులను నిర్మలనున్ సుమతింగుఱించి ని
స్తులమగు వారివర్తనల శోభిలు శ్రీమతమంపు సంగతుల్. 51

ఉ॥ ఆనయమార్గ కోవిదుఁడు నంతట స్వీయభటవ్రజంబు స
మ్మానితలీలలన్ దనసమక్షముఁ జేరగఁ దెచ్చి రంగమ
స్నని గవాటమందె గని నిస్తుల గౌరవ మొప్ప నాసనా
సీనునొనర్పఁబంచి యిటు జెప్పఁదొడంగెను దత్ప్రశస్తిసిన్. 52

చ॥ అనుటటు కోయరాజయిన నందమునన్ రతిరాజు నాజినిన్
ఘనమృగరాజు వైభవమునన్ సురరాజు సుధర్మమార్గమం
దిన కులరాజు, ధైర్యగుణమందు మహీంధరరాజు తత్ప్రశ
స్తినిఁగని లొంగిపోయితిని దేనికి లొంగని నేను, బాపురే! 53

ఉ॥ రాజయి దుష్ప్రవర్తనలఁ బ్రాలఁడు రాజయి మచ్చనొందఁడున్
రాజయి సర్వదా నరశిరమ్మున స్వారిమొనర్పఁ డింతయున్
రాజయి పాపమూనఁడవురా? యొక పూర్వభవోగ్రదుష్కృత
వ్యాజముచేత దుష్టగురుపాలయి శాంతికినై కలంగెడున్. 54

గీ॥ మాన్పగారాని యట్టి దుర్మార్గకృత్య
మిద్దియైననుఁ జరుగుట నెఱిగనేని
అతఁడు పడియెడు వ్యథకింక హద్దులేదు
బొంకుటను నడి నొందును మొదలెలేదు? 55

చ॥ అని వచియించులోనని భటావళి యాశశికాంతు నాస్థల
మ్మునకుఁ బ్రవేశపెట్టుటయుఁ బూర్ణకృపన్ ధరణీశుఁ డాక్క యా
పనయిన వానిఁ జేర్చుటకు సంజ్ఞనొనర్పఁగ నాతఁ డట్లొన
ర్చి నయముమీఱ నిట్టుల వచింపఁదొడంగె సభాముఖమ్మునన్.

ఉ॥ "స్పష్టము నాదుసోదరులు చక్కని పొందిక నెందుఁ బొందిరో
కష్టముమీఱ నందె కడఁగాంచితి నైనను నేఁ ధనార్జనా
విష్టమనాన శ్రేష్ఠతనువీడుచు కష్టములొంది యీగతిన్
భ్రష్టుఁడనైతి పద్విధిఁ గరమ్మునునమ్మి మనంగ లేమి చేన్. 57

శా॥ మద్యత్నమ్మున కొన్ని భాగ్యములు సంపాదించి యాపైన నే
సద్యోగంబున నో పరేశు కరుణన్ సాధింప నౌనంచు నే
సద్యోలాభము లెంచి కోయనొర దుష్టంబైన మార్గమ్మునం
దుద్యుక్తుండగునట్లు జేసితిసి నాయీ హాళికిన్ తోడుగాన్. 58

గీ॥ ఆగతానాగత స్థితులాత్మ నెఱుఁగు
మునులు విధియించు పథమునఁ బోక, మదికి
నెటులఁ తోఁచునో యటుపోవునిట్టి నేను
నిట్లు భ్రష్టతనొందు టదేమి వింత! 59

ఉ॥ మత్కథకున్ విచారమున మ్రగ్గి క్రమంబున వ్యాధినొందుచున్
మత్కమలాక్షి యందువలనన్ మృతినొందెనటంచు మిత్తుఁడా
సత్కులమండితుండొక డసాధ్యుఁడు మీచెఱఁ జొచ్చి తెల్పె నే
తత్కథ నెల్ల నాకు; నిఁకఁ దథ్యము పృథ్విని నేమి కావలెన్. 60

ఉ॥ పూర్వకృతాఘజాలములు పోవఁగఁ గాననమందుఁ జేరి నా
గర్వము వీడి శర్వుని నఖర్వనయంబున సర్వవేళలం
దుర్వి భజించుకొంచు మననుంచిన కాలము నెల్లఁ బుచ్చఁగాఁ
బర్విడు చుండె మానసము వారిత లీలల నుత్సుకంబునన్. 61

చ॥ అహంకరిన [illegible] యనుగుజ్జులెం
దముగనో యట్టి మహాత్మ్యకథనంబు విలంబనమొపి సత్వలో
కము నిలఁజేయఁగాఁగద, జగంబున విద్దియు, యట్టివిద్యనే
ర్చి మఱొకరీతినున్ననరుఁ జిత్రవధిఁ బోనరింపదోషమే! 62

చ॥ స్ఫురితతరప్రవర్తనల బోధనలన్ శిసువారి మాన్పకే
మెరుగని మూర్ఖుఁ జేయరితమెప్పుడు నొప్పునో దానివిద్యలన్
వరలెడి జ్ఞానిచేయునెడ నల్వగు విద్దియలెల్ల లోకమున్
మొఱఁగుటకే? యొకింగియఘముఁ బోనరింప [illegible] మాన్ప [illegible]!

చం॥ మనసున కెందతీతమగు మాన్యపదంబున నిల్వలేక తా
ననయము నాత్మబోధమున నన్నిట నిల్వఁగ నేర్తునంచు నా
మనసిడు త్రిప్పులంబడుచు మాంద్యమునొంగఁగ నిమ్మెఱఁదా
టనె గతిలేని మూర్ఖుఁడగుటల్ తనకున్వికి హాసిదంబె కా! 64

మ॥ ఉరిశిక్షుంబడ నేయ కొంకఁ పరి సన్మార్గ! యెల్లారు చె
చ్చెరనన్గొని వారి వర్తనములన్ శ్రేష్ఠంబుగా దిద్దికోన్
మరి యేజన్మమునన్ మనమ్మెటుమనని నన్నిడ్వకుండంగనన్
దఱిగింపందగు నాటికంగుళముఁగాఁ దన్మార్గమాధ్యంబునన్" 65

చ॥ ఒకటను సుంత యోటమియెయున్ననుఁ బోరున నెల్లవారుఁ గొం
కక పనిఁ జేయుచో జయమఖండముఁగాఁ దమవారిదైన య
ట్లొకటను ధర్మశీలమున కోటుకన్పడినం జయంబు త
ప్పక గొను ధర్మపక్షము, పరిభంజెడి వీడఁగరాదు ధర్ముముల్"

ఉ॥ దిబ్బరొ దుబ్బొ యడ్డమయి తీవ్రతనాపిన వార్ధియుబ్బు తా
నిబ్బడి వేగమబ్బ నెదురేగుచు నన్యతలాల నంతటన్
గొబ్బున ముంచునట్లొకటఁ గొంచెమునాపిన ధర్మవాహిని
న్నిబ్బరమొప్ప నుబ్బియది నిండి ప్రభంగనిటీరు నెల్లడన్! 67

సీ॥ చిన్ని కుంకుమబొట్టు చెన్నునమునుఁబుట్టి
ధరనెల్ల వెలయించు తరణి కరణి
నెఱసుగా మెఱయుచు నారసి యుజ్జ్వలమౌచు
వనమెల్ల దిగ్భ్రమింగు వహ్నిభంగి
ఛిన్నాభ్రములఁ దూఁచి చెలఁగి యభ్రముమ్రింగి
యనసిమించెడి ప్రావృషభ్రమట్లు
చిఱుధారఁ గజసించి గురుధాటిని వహించి
సానుపంతముఁ జీల్చు ఝురితెరఁగున

గీ॥ చిన్నదయ్యును ధార్మికచేష్ట మహిత
మోదకారిణియగుచది బొల్చుఁగ్రమత
నిదె జగచ్చరిత్రము జాటె నెన్నొసార్లు
భ్రమవిడరుగాని తమిస్వార్థపరులు మఱియు.

శా॥ ఈమాత్రింబున నేమి మాసునని సుంతే వీడ కేధర్మముల్
బామల్ పైకొన నెంతమాత్రమని దుర్వ్యాపార మెచ్చింప కెం
తే మేలంచు వివేకహానినిచయంబే మార్గముం దెల్పెనో
యామార్గంబున నెల్లరున్నిలువ, నేలా! పొల్చు నే వంతముల్!

ఉ॥ అమ్మితినాదునెమ్మనము నమ్మితిలేని జగద్విలాసికిన్
నమ్మితి సమ్ముతమ్ముగ ఘనమ్మితిహాసము వానిదంచుఁ దా
నిమ్ముల నిమ్ముదప్పవిడి యిమ్మది నెమ్మదినందఁ జేసి మో
దమ్మున నారఘోద్వహుఁ బదమ్ములఁ దమ్ముల నెమ్మి నిల్పుతన్"

కం॥ అని ఘనపశ్చాత్తాపము
తనముఖమున బయలుపడఁగఁ దద్రీతి నతం
డనుచుండ ద్వారపాలకుఁ
డనువను నొకలేఖఁ దెచ్చియిచ్చెన్ వడిగన్. 70

కం॥ ఆకమ్మఁ గన్నులంగని
ప్రాకటమతియైన సచివవల్లభుఁడంతన్
జేకొని లోనఁ జదివికొని
సాకల్యముగాఁగ వెలికిఁ జదువఁగఁదొడఁగెన్! 71

గీ॥ అర్హమగుకీర్తి తొలుత వ్రాయంగబడిన
రాజసంబోధనాదుల నోజఁజదివి
యందులోనున్న యువ్విషయాళి నిట్లు
చదువదొడఁగెను ముఖ్యంపు సంగతులను. 72

మ॥ "వనితల్ స్త్రీత్వమునొంది దానినిలుపన్ వాంఛించుచో వారలెం
దును నిల్వన్ వలెఁ బూరుషప్రతతికిన్ దూరంబుగా, నిట్లు గా
దని యన్యోన్య మహానుకారితల బాహాబాహిగాఁ బోవుచో
వనితల్ స్త్రీత్వముఁగోలుపోవుదురు పుంస్త్వంబుం గనన్నేరరున్

మ॥ పురుషుల్ స్త్రీని నొకంట నొంటరి మొయిన్ బొల్పారగా నిల్పి నీ
తిరహిన్ వర్తిలు టెంతచంచలతయై దివ్యంబుగానంట యు
ర్వర నాజ్యాగ్నులొకంటఁ జేర్చి స్రవియింపన్ రాదటంచంటయై
వరలున్ బ్రహ్మకుశక్యమే ప్రకృతి భావస్ఫూర్తి వారింపగన్!

మ॥ ఇల స్వర్గంబుఁగఁ జేయఁగోఁదలచుచో నింతుల్ సతీత్వంబునం
దెలివిం బూరుషులెల్లరుం బురుషతన్ దీపించి నేమాన ని
శ్చలమౌరీతి సదాకులోచిత సదాచారాదులం బూర్ణ ని
స్తులమార్గంబునఁ గ్రాలఁగావలయుఁ జేతోమోదమేపారఁగన్.

మ॥ మనదేశంబిల నెట్టి హేతువులచే మాన్యత్వమున్ బొందుచుం
డెనొ దేశాళి దదీయ భూరిసుగుణానీకంబు సద్ధర్మ వ
ర్తనశాంతిన్ పతిభక్తిదాంతి ఋజుమార్గస్ఫూర్తియున్ సత్యమెం
దును గోల్పోక సుగాత్రియున్నకద సంతోషంబు దీపించెడున్!

శా॥ స్త్రీలెందున్ విహితప్రకారముగఁ బాతివ్రత్యమార్గమ్మునన్
మేలింపారఁగఁ బూరుషావళియు నెమ్మిన్ సత్యధర్మాదులన్
లీలానిల్పి స్వధర్మపద్ధతుల నేలీలం దుర్యుక్తిన్ బొందకే
గ్రాలంగాఁగద నిల్చు నా పరమధర్మంబీ ధరిత్రీస్థలిన్!. 77

అష్టవిధకందము:— కృతిరంజితులై జితులై
జతులును స్మితులై శతములు చతురుల్ జతయై
సతమున్ వ్రతియై సతియా
సతివన్ బ్రతిగానుహితవగు నతులస్థితియా. 78

స॥ మతిఁదీవ్రంబగువాంఛ నీపరమధర్మంబైన యాత్మజ్ఞతా
ప్రతినైబిట్టు సధర్మ తిని స్వధర్మంబున్ గడున్వీడి మ
త్పతినిన్ వీడుటఁగాదె నేనిటులు వంతం గుర్రింగి వేసారు టే
సతి విద్యావతి సయ్యు సర్వజనమాన్య ప్రజ్ఞనై యుండియున్. 79

శా॥ విద్యాప్రాభవమింత కల్గుటను దెల్విన్ నల్వురన్ మేల్గతిన్
హృద్యంబొప్పగ గౌరవంబుగనె నెంతేవర్తిలన్ గల్గియున్
బోద్యంబొప్ప హృషీకలోలతమెయిన్ గూలంబడంగన్న నా
యాద్యంతంబగు నీచరిత్రమిల లక్ష్యంబౌతఁ గాంతాళికిన్! 80

శా॥ పాతివ్రత్యము జాతిగౌరవము విద్వత్ప్రౌఢిమ న్గాంచుచున్
బూతంబౌ చరితంబునొందమిఁ బుత్రుంబోడుల్ ప్రపంచంబున
ఖ్యాతిన్ భావి శిశుప్రభావమును సర్వస్వంబు నిర్వీర్యమై
ఖ్యాతిన్గోల్పడఁజేసి దాము నధమంబౌ దుర్గతిన్గూలరే! 81

కం॥ సంఘము విధించువిధి ను
ల్లంఘించుచు మతికిఁదోఁచులాగున మనునా
జంఘాలురవలనఁ గనును
సంఘము జగడములు గలతజడిచుయు జగతిన్. 82

కం॥ అని యొకింగిఁ గొనుచు వనితలు
ముని చోదిత ధర్మమార్గముల నడచుచుఁ దా
మ్మును దేశము సంఘమ్మును
ఘనలీలల నెల్లఁ జేయుఁ గావుత మిగులన్! 83

మ॥ పతినిన్ బిడ్డల దిగ్గజాలఁ గల విద్వత్శ్లాఘి మన్నించి యా
దృతి దేహంబును గేహమున్ విమలకీర్తి నిల్పు మార్గాళి నే
ర్చి, తమిన్ సర్వసమర్థలై వెలయు సద్ధీరాత్మలన్ గాంచి పెం
చి, తదాగారము మోదవారినిధి చేసి కాంత తేల్చన్ వలెన్. 84

కం॥ వనితా ధర్మములను విడి
వనిత మెలఁగినను బురుషవైఖరితో బ
ట్టనవసరపుఁబనిఁ జొరుటను
వనిత ప్రపంచమున శాంతిభంగమొ తెచ్చున్. 85

మ॥ పరిమాణంబు వికారమున్ గుణమునన్ బంధంబు లేనట్టి భా
స్వరదివ్యత్పరమాత్మ ధర్మమునకై జ్ఞానుల్ తరిన్ వీడరే
పరిమాణాన్వితమున్ వికారయుతమున్ బద్ధంబునై ధామ దూ
సరితాగ్నిం బలెనొప్పు నీసగుణమౌ స్వాధర్మ్య మార్గంబిలన్! 86

మ॥ పరధర్మానన నొకప్పుడున్ దవులకెబ్బంగిన్ స్వధర్మంబునన్
చిరమేపారగ నిల్చి యెట్టితరి దీనిన్ మర్త్యుడెట్టెట్టి మా
దిరి నీడన్ బరమార్థధర్మము కడుందీపించి హర్షోన్నతుల్
వరలున్ దానిఁగనంగ నోపుదురె యెవ్వారైన జ్ఞానుల్ వినా! 87

మ॥ మలినాంగంబులతో జనాల మెలఁగన్ మాన్యుండు సిగ్గొందు న
ట్లలస్వాంతంబున దుర్గుణాఖ్య మలినం బావిష్టమై యున్న ర
చ్చలకున్ బోవ జనాళి సిగ్గుపడుచో సంఘంబు వర్ధిల్లు, దు
ష్టులకున్ దావలమైన సంఘ మెపుడున్ శూన్యంబుగా కుండునే.

శా॥ శిష్టాంగంబులఁ జక్కనుంపఁగ భిషక్ఛ్రేష్ఠుండు దుష్టాంగమున్
దుష్టింఖండనముం బొనర్చునటు మద్దుష్టత్వమన్యప్రజన్
గష్టాబ్ధిన్మునిగింపకుండ నను వేగన్ ద్రెళ్ళఁగాఁజేయుమో
శిష్టస్తుత్యమహాత్త్మమార్యగుణరాశీ! భూపచూడామణీ! 89

ఉ॥ యుక్తమయుక్తమంచు మది నూహనొనర్పక తోఁచురీతి నా
సక్తిని దొల్లి వర్తిలిన జాడలకున్ బరితప్తనౌచు నే
భక్తిని రక్తిముక్తిగొనుదవన్ భవహర్త పదంబులన్ మదిన్
శక్తికొలందిహత్తి సరసంబుగ బ్రాణము వీడగోరితిన్. 90

ఉ॥ ఇప్పటికైన నానుపయి నెక్కువ మక్కువ జూపుచుండి న
న్నెప్పుగ నమ్మియుండిన సదుత్తమభర్త పదాలవ్రాలి నే
నప్పరమాత్త్మముం గలుపమందఁగఁ జేయఁగఁగోర నిత్యమే
నప్పరమాత్మఁగొల్చెద ననంతముదంబున వారిఁ బ్రోవఁగన్ .91

ఉ॥ ఇంతకునిల్చి యంతటి యహీనుఁబ్రభాకరుపట్లఁ జాలనం
బింతఁగ నొందియుండుటనె యీగతి శీలము నిల్పఁగల్గి య
త్యంత మనఃప్రసాదమును నారయనేర్చితి, నెట్టులైన జ
న్మాంతర పుణ్యలబ్ధ విబుధాశ్రయముద్ధతి గూర్పకుండునే! 92

ఉ॥ నేర్చితి నేను విద్యఁ గడు నేర్పున జర్చలొనర్చియుంటిఁ జే
కూర్చిన విద్యలన్ సభలఁగోముగ నెంతొ మహాయశంబునైఁ
బేర్చితి, నేమిలాభమొదవెః! కుతిదోషముమాన్పి మేల్గతిన్
మార్చఁగలేక మ్రాన్పడుచు క్రిందగఁజేసితి మానిత్వమున్.93

చం॥ చెలిమిని జేసియైనఁ గడుఁ జెట్టతనంబుననైన భక్తినిన్
నలలితుఁ జేరఁగాంచు నెడ నల్వగు మేలెయొసంగునన్నటుల్
మలినగుణంపు హేతువున మాన్యునిఁ జేరినఁ గూడ నాకు ని
ర్మలగతియే యొసంగి యిటు మానసమెంతయు మేలెగాంచెడిన్!

మ॥ అమిత్రాహంకృతిన్ మాదించి యొటుసేయంగూడ నాయిష్టమం
బు మహోగ్రవ్రతి నేనొనర్చు కడు ధీశౌర్యంపు కార్యాళి దై
వము చక్కంగ ననర్చెఁ జెం, నొక్కపరమున్ సాధింతు, భూనాథ! ప్రా
ణము నీకిచ్చెటకుముందు, దానిఁ గొనన్ బాటింపఁ బ్రార్థించెదన్

శా॥ స్వాతంత్ర్యానుభవంబు సంగనెదియూ నైదుష్యమొల్లారు నే
రీతిన్ వాడిమి నీవు యూనమది సుస్వాంతంబె సాక్ష్యంబుగా
నేతద్విగ్రహమౌనుగాఁ బలుకుచు మది దోషుల్ సభన్ మ్రొక్కి సం
ప్రీతిన్ పెదగోత్తినీన్ దనువు నమ్మిన్ వాంఛదీర్పంగదే"! 96

మ॥ అని యోమేనిమెయి శ్రీయుంగగల ముఖ్యాంశంబులన్ గొన్నిటిం
ఘనుఁ డామంత్రిసభాంతు సైకెఁ జనువంగా వించు సందేహవా
నుకన్ లేకన్ రమణాంబ నాశిపదిగా దేవంబు మాకొంచెన్ దా
నునుగో దోచ్చిరి తాన్సభాస్థలిని సమ్యగ్దృష్టి సంపన్నమున్. 97

కం॥ "నిశ్చయముగ తీర్పగను నా
పశ్చాత్తాపముసకంటె పలయునె మరి ప్రా
యశ్చిత్తమనుచు విసమె వి
పశ్చిల్లోకంబు లెందుఁ బలుకరు పలుకుల౯". 98

శా॥ ముఖ్యంబౌ పనులెల్లఁ దీర్చి పిదపన్ భూరిప్రియంబున్ దయా
సఖ్యంబుల్ వరలంగనర్హులకు నాజ్ఞాపించి యవ్వోచ్చటికా
ప్రఖ్యాతార్యగుణున్ బ్రభాకరునిఁ బిల్వంబంచి రప్పించె నా
విఖ్యాతక్షితిపాలకోత్తముఁడు సంప్రీతిన్సభామండలి౯. 99

శా॥ భీష్మప్రక్రియఁ దన్ను కానసమున౯ వేమారు రక్షించి యా
యుష్మంతున్ బోసరించి యన్నిటను నెంతోసాయమైయున్న యా
గ్రీష్మాదిత్య సమానధీరగుణమూర్తి౯ ప్రోల్లసత్కీర్తి రో
చిష్మంతున్ ఘను ధీరశర్మనునుతించె౯ జేడు ప్రేమంబున౯. 100

మత్తకోకిల:- ఆ ప్రభాకరు గీరశర్మను నా ప్రజావరుఁడెంతయే
నా ప్రజాతతి మెచ్చఁగా సచివాధికారములిచ్చుచున్
శ్రీపరీతిని వారలిర్వురికిన్ ముదమ్మొనఁగూర్చె స
ద్వీపులెల్లను దీవసల్ గడు విస్మృతంబుగ సీయఁగన్.

గీ॥ రంగమున్నిసి నప్పుడా రాజచంద్రుఁ
డొక చమోనాయకుఁడుఁగాఁగనుండునట్టు
లాజ్ఞ నొనరించె నెల్లరు హర్షమంది
ప్రభునరు విశాలమతి నెంతో ప్రస్తుతింప! 102

మ॥ అతి హర్షప్రదమైన యట్టి సమయంబై యుంట నాభూపుఁడా
చతురాస్యన్ రమణిఁ గూర్చి "ఘనపశ్చాత్తప్తయేయాట న
మ్మతిగానన్ క్షమియించితిన్ విడుపుడమ్మా నాక్షి" నంచప్పు డా
నతిసిచ్చెన్ వినువారలెల్లరును నానందింప నెంతేనియున్. 103

చ॥ ఇదివరకే తదీయపతి కెంతయు నచ్చఁగఁబల్కియుంట న
య్యుదనుస నాయసంబిలువనంపి విభుండు తదీయ కర్ణమం
దెదియెదో మెల్లనం బలికి యింతి కొడంబడునట్లు సేసె హా
ర్దదమయినట్టి తత్కృతికి రంజిలి యెల్లరు మేలుమేలనన్. 104

చం॥ కడు వినయంబు భక్తియు నఖండముగా వెలయంగ నప్పతిన్
బసతి యనేకరీతులుగ భవ్యసుఖంబులఁ దేల్చుచుండె దా
నెడనెడ స్త్రీసమాజముల నెంతయు స్వీయవచఃప్రశస్తి నె
క్కుడు గణసీయబోధల నకుంఠితలీలల నిచ్చఁ దేల్చుచున్. 105

ఉ॥ ఆశశికాంతుఁ గొన్నిసము లాధరణీపతి కన్నుసన్నలం
దే శుభలీలవర్తిలుచు నిచ్చటనచ్చటఁ బ్రాభీమిడాఁగా
సీశమహాత్త్వతత్త్వము సమిద్ధవివేకముఁ జాటుచున్ జగ
త్క్లేశము వాపఁజూడుమని లీలగ నాసతినిచ్చోఁ జెచ్చెరన్. 106

చం॥ జనులెల్ల నిత్యానందముల్ గనుచు సర్వజనంబులు సంతసంబు ని
ష్ప్రయుచుండ నొందను ... చరించు కోయత్రేఁడు ని
ష్ప్రతికులకంబు ... సభాస్థలిఁ జేచి వచించె నిట్లు తత్
స్ఫురిత వివేక కౌశల విస్ఫురాల కెల్లరు నుల్లసిల్లఁగన్. 107

ఉ॥ "సైనిక కోటులం గలుగ బాలసియట్టి రిపూత్కరమ్ములన్
... విశాలభావమును నెమ్మియు గల్గఁజేయు, భూపురీ!
యీగెయనస్త్రశస్త్రలను నెంతయు ధార్మిక నీతి బాలనం
బే నొనరింపఁగాంచుచు మనస్సమవృష్టిని శ్రేష్ఠగోష్ఠియున్.

మ॥ ఈప్రహోత్రిలతన భూపశేఖరు మహీభృద్ధుర్యమును గార్య వా
దప్రావీణ్యమునున్న గాంగల గుణవ్రాతంబు లెల్లన్ వివే
క పరీక్షన్ వసనుంద నొంటి ... దుష్టప్రభుత్వంబునం
దా ప్రోత్సాహము జేయ్వఁగాఁ గనుము సేనాశ్వర్యము పొందెలిన్.

కం॥ ఈకథ యెంతయు వింతగ
నీకరణిన్ మూరఁగన్న హేతువు మన యీ
ప్పెర్కొంతు ధార్మిక బలం
బేకాక మఱొండు గలదె యెంత వెదకినన్! 110

ఉ॥ దిక్కులు సర్వభూతములు దేవుఁడు గాలము సర్వనీతులన్
మిక్కిలి సాయమూఁగద యమేయగతిన్ విధిరీతి నెప్పుడున్
జక్కఁగ సిల్చి యెట్టి తరుణంబున దైన్యము హైన్యమంద కే
యిక్కను వర్తిలంగను సహీనఘనుండయినట్టి జ్ఞానికిన్. 111

కం॥ ఇఁక నొక సంగతిఁ గూర్చి
ప్రకటంబొనరింప మీకు వాంఛింతు మహా
త్సుకమతి, నేయీరామయ
యకలంక తనూజఁ గూర్చి, యది యర్థమిటన్. 112

మ॥ "అటవిం గాచిన వెన్నెలంబలె మదీయంబైన యీ యూహావ్యసం
బెటు ఘోరాటవిమాసిపోవఁగ నజుం డేర్పాటుగావించెనో
పటు సన్మార్గుల చేతులందసువులన్ బాయంగనైయుంటినో
యెటులో నున్నదొ జీవితంబికను నాకీ నిస్సహాయస్థితిన్!' 113

మ॥ అని యానిర్మల యీడుజోడునగు కన్యారాజిలో మైత్రిమై
ననుచున్ మిక్కిలి యీపరిభాకరుని దివ్యప్రజ్ఞలం గూర్చియున్
మనుఁ దన్నాతనికీయ బాధుతలి సంపూర్ణంబుగా నెంచి యుం
టనుఁ బల్కఁగా విసియుంటి నెంతయునుఁ, దన్మార్గంబు నే నెంచుడీ!"

కం॥ అని యాతఁడు ప్రమదంబున
ఘనలీలలఁ బ్రిజలలో నఖండానంద
ధ్వను లెన్నో మిన్ను ముట్టఁగ
నని మరియును బలికె నిట్టులవ్వారలతోన్. 115

మ॥ "ముఖ్యంబైన మరొక్కసంగతిని నేఁ బోలున్ వచింపగన్ గడుం
సఖ్యంబొప్పగ రాత్రి నిన్నటిక ముని మత్స్వప్నంబునం దోచి త్రాఁ
బ్రఖ్యాతంబగు కొన్ని సద్విషయముల్ వాక్రుచ్చె, నా దృష్టికి
యాఖ్యానంబున కవ్వితుల్యమగు, మీ రవ్వాని నూహింపుడీ!

సీ॥ వెసమనస్సును బుద్ధియు నదహంకారంబు
సహజస్మృలొచు సంజననమంది
చంచల స్వాభావికాంచిత ఘనచిత్త
సహితమై మనసు స్వేచ్ఛను మెలఁగి
ఇంద్రియశక్తి సమిద్ధసాహాయ్యాన
మనసు విచ్చలవిడి మసలఁజొచ్చె
బుద్ధి నిర్గుణసేవఁ బూర్ణనిమగ్నమై
సువిచారగహనంబుఁ బొచ్చియుచట

భాతికానంద రతిఁ బొరిఁబఱఁగనున్న
భవ్య సద్వివేకమునుఁ గాపాడఁగలిగి
తాను సేవించు నిర్గుణతత్వమెలమి
పూర్ణనిస్తుల బ్రహ్మఁ గాఁబొందలనలరె. 117

క॥ ఇక నానదహంకారము
సకలంక తితీక్షతోడ నందఁగనుఁ బూ
నిక సద్గుణములఁ బొందుచు
సకలంబగు దుర్గుణములఁ జయ్యనవిడుచున్. 118

క॥ చనుచుండఁ గ్రియాశక్తియుఁ
దన సామర్థ్యంబుఁ జూపి తడఁబడఁ జేయన్
ఘనయత్నములెన్నియొ కను
నోలదించెనుగాని లొంగకుండెను సుంతేన్. 119

గీ॥ సతతమజ్ఞాన మంత్రమైనాగ సర్వ
మైన యాక్రియాశక్తి తన్నట్లు బిట్టు
సడలఁజేయగ నుంతయు సడలకుండ
నిలువఁగలిగెను నిజశక్తి వెలయమిగుల. 120

చం॥ మహిత వివేకరక్షిత సముంచిత నిష్క్రియతావివృద్ధమై
మహిమను నాయకర్త్ర నిజమంజులవాంఛను దన్నుఁగోరి య
త్యహిత మహోగ్రబంధమును నవ్వలద్రోయుచు లీలనై శుభా
వహమగు తద్విముక్తి నిడి భాసిలఁజేసెను దీప్తి నెల్లరన్. 121

గీ॥ పూర్ణనిస్తుల బ్రహ్మచే ముఖ్యసమయ
ములనుఁ దద్వివేకము రక్షఁ బొందుచుండె
చంచలత్వముబాసి నైజంబుమాని
దగ్ధపటలక్రియ మనంబుదండ నిలువ. 122

శా॥ తత్సందర్భమునం దమేయమతి నేతద్వేదశీర్షార్థ లో
ధోత్సాహంబు మెయిన్ వచించుచు విమర్శోత్కంఠమైఁ గొన్ని టిన్
జిత్సంవిత్సుకమార్గముల్ దెలిపి రోచిష్మంతు డెందోచ నెన్
దత్సర్వస్వము నేను గుర్తెరుగులోనన్, వీని నూహింపుడీ!" 123

మ॥ ఇటులా కోయిలతేఁడు పల్కుటయు వారెల్లారు నవ్వాని ప్ర
స్ఫుట వేదాంతమనీషకున్ విపుల సంశుద్ధాంతరంగాసి క
చ్ఛటి వాఙ్మాధురిక ప్రమేయఘన సౌజన్య స్వభావాని క
ప్పటి యాజేసి యనుగ్రహమ్మునకు నబ్రిమ్మంది రెంతేనియున్.

మ॥ దినమొక్కేఁడుగఁ గాలముంగడువ నార్తిన్ బుత్త్రినీక్షింప బి
ట్టు నిరీక్షించెడి నీరశర్మ తలిదండ్రుల్ నాఁడు సర్వము సహేం
ద్రియాహ్వానమునందివచ్చి తమ పుత్త్రిన్ దన్మహోన్నత్యమం
దిన తుల్యుండుగ నుంటఁగాంచి కనిరెంతే మోదమొప్పట్టునన్.

సుగంధి:- ధర్మమార్గవర్తన ప్రధానతన్ మెలంగు నా
నిర్మలా ప్రభాకరాఖ్య నిర్వికారయుగ్మమున్
భర్మశస్త్ర్యలంకృతుల్ బొనర్చుచు, వివాహమున్
శర్మ మొందఁగా నొనర్చి శాంతినంది రెల్లరున్ 1:6

కం॥ ఆ మంగళవేళను త
త్సీమన్ గల ప్రజలయందుఁ జెలఁగు నమితమా
నామోదము మేఱను గని
యేమాన్యుఁడుఁ బలుకఁగలఁడె యింతంతనుచున్! 127

శా॥ క్రోధేర్ష్యాదులు దైన్య హైన్యములునుం గ్రూరత్వదుర్మేధ లే
యాధివ్యాధులు సాధుబాధలును వేధానీకముల్ దుష్టమా
గాధల్ లేక ప్రశాంతిమోద ఘనసౌఖ్యంబుల్ సదా గ్రాలఁగా
నీధాత్రిన్ నరపాఁడేలఁ గని నెంతే ధర్మమార్గంబునన్. 128

శా॥ రాజ్యంబందలి మర్త్యులెల్లను స్వవర్గంబై కడున్ గ్రాలఁగా
రాజ్యంబందలి సర్వవిత్తము నిజార్థంబై వెలుంగొందఁ సం
పూజ్యుండీ నరపాలుఁ డాఢ్యుఁడయి సమ్మోదాఢ్యుఁగాఁ జేసి తా
నీ జ్యామండలి నేఁ దివమ్ముగను హర్షంబున్ బాలనన్ జేసెడిన్.

శా॥ బ్రహ్మేంద్రాది సమస్త దేవతలు శుంభత్ప్రీతి దీవింపఁగా
బ్రాహ్మీహృద్దత్త వరప్రసాద విలసత్ప్రజ్ఞాధురీణాత్ములా
బ్రహ్మణ్యుల్ ఘనమంత్రులై వెలయ భూపాలుఁడు పాలించె నీ
బ్రహ్మాండాంశంబునఁ గీర్తి నింప విబుధవ్రాతంబు మేల్మేలనన్. 130

కం॥ అతులిత సత్కీర్తిలతా
వితతి క్రామిత సమస్త విశ్వారామా!
చతురానన ముఖ విబుధ
స్తుతనామా! సుగుణధామ! సుందరరామా! 131

—క వి కం ఠ భూ ష ణం:—

వరవేద శీర్షగత భాసుర తత్త్వవిధాన దివ్యసారా
సురనాయకార్తిహర సుందరచాపక శాపటుత్వధీరా
గిరిరాట్సుతాపతి సుగీత మహాచరితోల్లసద్గభీరా
ధరణీసుతాహృదయ తాపవినాశక దివ్యభావహీరా! 132

— : మం గ ళ మ హా శ్రీ వృ త్త ము : —

శ్రీరఘుకులాంబునిధిశీతకర సద్విమలచిత్త ఘనమోదకరనామా
సూరిజనహృత్కమలశుద్ధికర సద్విమలశోభన విభాకిరణధామా
వీరవిమలీకరణ విశ్రుత లసచ్చరణ విశ్వనుత ఘోరరగణభీమా
పారసలసద్వదన సౌమ్యగుణసదన చారుమహిజామదనరామా!

ఇతి శ్రీరామానుకంపాకటాక్షలబ్ధ కవితాధౌరేయ కౌండిన్యగోత్ర
పవిత్ర ముత్యవంశపయఃపారావారరాకాసుధానిలయకామే
శ్వరాంబా సూర్యనారాయణార్య తనయ విబుధవిధేయ
శ్రీ సుబ్బారాయ ప్రణీతంబైన విదుషికావ్య
మందలి సప్తమ ప్రకరణము సర్వస్వము
సంపూర్ణము.

తప్పొప్పుల పట్టిక.



పంక్తి	తప్పు	ఒప్పు.
10	క మనుష్యుగను	గ మనుష్యుండు
2	నాదిగోగ కాయం బని యుక్	గోగనిహాస కాయమ ని యునక్
19	క్రికష్కాన	గ్రికష్కాన
22	గతల	గరితల
16	యోజించు	యాచించు
24	క్షణముట్లే	క్షణముండెక్
23	తెంటిక్	గోయిస్
16	యఘుగద	యాగక
21	కలగి	తలగి
18	పిలయిన దేవో	స్త్రీలైసహాయులు
19	నరుడెంనక్	నరుడేదో
11	మెరుగనటుకప్పడు	మెరుంగనివగ
3	గోలుట	గూలుట
13	భంగినీవు పొ్రి	భంగిబ్రో
11	జెల్లుచుంటనో	జేల్లుచుంటనో
8	తోపకి	నోపిక
3	మాటి	మారి
3	నేసర్వ	నీసర్వ
20	గనుచుక్	గనినన్
14	చోదనైక	బోధనైక
13	సంపూర్వా	సంపూర్ణావార
16	భహీభవావిభు	మహీపవిభు
14	నగజిత	నగణిత
20	యిత్థ	యిద్ధ
18	నైననూరకోన	నూరకుండుటకు
1	శ్రేష్ఠప్రక్రియ నిష్ఠగోష్ఠి	సృష్టిశ్రేష్ఠత నిష్ఠ గోష్ఠి
4	శ్రేష్ఠాచార్యా	శిష్టాచార్యా
4	యిరువురున్	య్యిర్వ్వరుక్
12	నెచ్చుతిక్	నెచ్చ్యతి

పుట	పంక్తి	తప్పు	ఒప్పు.
49	20	మునిహృదంబుజ	మునితంహృదంబుజ
49	24	ధీమోదామూ	ధీమోదామా.
52	14	శీతాపతి	సీతాపతి
58	7	దునుమాడి	దునుమాడె
59	24	గమన!	గమన.
63	2	విదమిత్థంబని	విదమిద్ధమ్మని
64	6	నిర్ధ	నిద్ధ
65	3	కప్పటగ	కప్పట్టు
67	8	జేతోచిత్రముగబడిర	జేతోచిత్రముగ బడిర
67	12	నణంతురు	నణంతురో
69	3	ఫలమ్ము	ఫలము
69	6	జీవనములన్	జీవనమునుక్
70	19	డెంతే	డెంతే
71	24	న్మదమున	న్మదవధి
82	18	నైనక్	నయినన్
83	22	ఆనందప్రదను	ఆనందప్రద
85	11	కర్మము	కర్మము
86	18	మనోపనిషత్	మహోపనిషత్
87	22	వర్ణాళి	వర్గాళి
88	19	జింత్వాళి	జంత్వాళి
88	23	స్నేమంబూన	స్నేమముంబూన
88	24	పచియించు	పచియించు
89	23	గన్గోన	గన్గోన
89	13	యతిమి	విమలనైయతి
90	14	వాక్యదానము	వాక్ప్రదానము
94	2	దీరువ	దీరున
95	11,12	కోభావతి	శోభావతి
100	2	కార్ముక	కార్ముక
103	9	సంపూర్ణంబున గాల్పు	సంపూర్తిక్ విరాజిలు

పుట	పంక్తి	తప్పు	ఒప్పు
103	16	[illegible]	[illegible]
104	24	[illegible]	[illegible]
106	6	[illegible]	[illegible]
109	9	[illegible]	[illegible]
110	1	ముస్సగక్షా	[illegible]
110	8	సుంటయుకిందియన్న	[illegible]
109	24	[illegible]	[illegible]
111	19	[illegible] నతెంతు	[illegible]నతెంతు
112	14	పీఠాగ్రిగణుల్	పీఠాగ్రగణుల్
112	15	పొ్రింతంబులను	[illegible]
115	12	[illegible]	[illegible]
116	19	[illegible]	[illegible]
116	21	గనురు	గనాదు
116	22	దరియుం	దరియుక్షా
117	17	అత్యుత్సాహాని	అత్యుత్సాహిని
118	5	వైస్యుష్యము	వైనుష్యము
118	19	పదత	[illegible]
120	7	నేలనా	నేలాక్షా
121	4	[illegible]	[illegible]
123	12	పంకిలసంయుతుంగ చేవగు	పంకసంయుతుండై వనరు
123	24	బడిరనూన	బడిరినూత్న
124	21	గన్పతు	గాంతుము
125	14	నిస్తుబ	నిస్తుల
126	21	[illegible]	[illegible]
126	24	సమూహితులు	సమూపతులు
130	8	[illegible]	[illegible]
130	11	[illegible]	[illegible]
130	19	[illegible]	[illegible]
131	18	[illegible]	[illegible]
131	8	[illegible]	[illegible]
131	5	[illegible]	[illegible]
131	20	[illegible]	[illegible]
133	3	[illegible]	[illegible]
134	11	[illegible]	[illegible]
134	21	[illegible]	[illegible]
136	5	[illegible]	[illegible]
137	3	[illegible]	[illegible]
137	6	[illegible]	[illegible]
139	13	[illegible]	[illegible]
140	24	[illegible]	[illegible]
141	1	[illegible]	[illegible]
141	11	[illegible]	[illegible]
141	24	[illegible]	[illegible]
141	3	[illegible]	[illegible]
141	5	[illegible]	[illegible]
141	12	[illegible]	[illegible]

పుట	పంక్తి	తప్పు	ఒప్పు
51	7,8	శ్రీమంతుడు ధృతిజితహిమవంతుడనై పరగు రామభక్తి	శ్రీమంతుడు ధృతిగిరిరాట్ సామంతుడ[illegible] రాముఁ జాల భజింతుక్షా